

జానపదం.. యువత పథం

గ్రామీణ యువతలోని ప్రతిభను వెలికితీసేందుకు వికారాబాద్ అంబేడ్కర్ భవనంలో జిల్లా స్థాయి యువజనోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువతీ, యువకులు పాల్గొని వివిధ అంశాల్లో తమ ప్రదర్శనలు ఇచ్చి అలరించారు.

– న్యూస్‌టుడే, వికారాబాద్ టౌన్

ఈనాడు వికారాబాద్

గురువారం 4 జనవరి 2018 | 16 పేజీలు

సైబర్ నేరాలపై యువాస్త్రం

- త్వరలో ప్రత్యేక ఠాణా ఏర్పాటు
- కొత్త ఎస్ఐల నియామకం
- ఇక హైదరాబాద్ వెళ్లాల్సిన బాధ తప్పినట్లే

న్యూస్‌టుడే, వికారాబాద్

వికారాబాద్ జిల్లాలో చరవాణీలు వాడుతున్న వారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది. వాటి వల్ల ప్రజల రోజువారీ పనులు కొంతమేరకు సులభంగా పూర్తవుతున్నా... సైబర్ మోసాల బారిన పడే వారి సంఖ్య కూడా పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా ఏడాది క్రితం పెద్దనోట్ల రద్దు తర్వాత ఆన్‌లైన్‌లో చెల్లింపులు పెరిగిన అనంతరం ఈ తరహా మోసాలు అధికమయ్యాయి. మోసగాళ్లు మొబైల్‌వాడకం దారుల ఖాతా నంబర్లను సేకరిస్తున్నారు. తాము బ్యాంకుల నుంచి ఫోన్ చేస్తున్నామంటూ కార్డులు, పిన్ నంబర్ల కోసం ఆరా తీస్తున్నారు. కొందరు అమాయకులు వెంటనే నంబర్లు చెప్పేస్తూ మోసాల బారిన పడుతున్నారు. ఇలాంటి వాటిపై తరచూ ఫిర్యాదులు సైతం అందుతున్నాయి. మూడు నెలల క్రితం బొంరాస్‌పేటకు చెందిన ఒక మహిళ ఏకంగా రూ.40 వేలు మోసపోవడం గమనార్హం. అలాగే ముఖపుస్తకం(ఫేస్‌బుక్) ద్వారా పరిచయమైన ఒక వ్యక్తి వికారాబాద్ యువకుని దగ్గర చాకచక్యంగా రూ.15 వేలు డబ్బు కాజేశాడు. కొందరు యువకులు అభ్యంతకర సందేశాలను, చిత్రాలను అమ్మాయిల చరవాణిలకు పంపడం లాంటివి జరుగుతున్నాయి. ఏమైనా సంఘటనలు

మిగతా 7 లో...



- వికారాబాద్ ఇందిరాబాయి కాలనీలో ఉంటున్న డిగ్రీ విద్యార్థి షోయబ్‌కు స్థానిక ఎస్‌బీఐలో ఖాతా ఉంది. ఆరు నెలల క్రితం ఒక వ్యక్తి ఫోన్ చేసి బ్యాంకు ఉద్యోగిగా పరిచయం చేసుకున్నాడు. డెబిట్ కార్డుపై ఉన్న పన్నెండంకెల సంఖ్యను చెబితే కార్డును రెన్యువల్ చేయిస్తామంటూ నమ్మబలికాడు. విద్యార్థి ఆయా వివరాలను వెల్లడించారు. కొద్ది నిమిషాల వ్యవధిలోనే ఖాతాలో ఉన్న రూ.8 వేలు డ్రా చేసినట్లు చరవాణికి సంక్షిప్త సందేశం వచ్చింది. బాధితుడు వెంటనే స్థానిక ఠాణాలో ఫిర్యాదు చేయగా, బీహార్‌లో గుర్తు తెలియని వ్యక్తి డబ్బులు డ్రా చేసుకున్నట్లు గుర్తించారు.
- ఇదే పట్టణంలోని ఆలంపల్లికి చెందిన వెంకటేష్ ఒక ప్రైవేటు సంస్థలో ఉద్యోగి. ఆయనకు మూడు నెలల క్రితం ఒక వ్యక్తి తాను బ్యాంకు ఉద్యోగినని ఫోన్ చేసి, ఆధార్ సంఖ్యతో సహా వ్యక్తిగత వివరాలు చెప్పడంతో నమ్మారు. డెబిట్ కార్డును అప్‌డేట్ చేస్తామని, పిన్ సంఖ్య కావాలంటూ కోరగా ఆయన చెప్పేశారు. వెంటనే ఖాతాలో ఉన్న రూ.26 వేలు డ్రా అయినట్లు సందేశాలు వచ్చాయి. ఠాణాలో ఫిర్యాదు చేయగా, ముంబయిలోని మూడు మాల్స్‌లో వస్తువులు కొనుగోలుకు డబ్బులు చెల్లించినట్లుగా గుర్తించారు. హైదరాబాద్ వెళ్లి సైబర్ ఠాణాలో ఫిర్యాదు చేసుకోవాలని సూచించారు. ఆయన అక్కడ ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం ఆ కేసు దర్యాప్తులో ఉంది.

మొత్తం 15 రకాల కేసులు

ప్రస్తుతం రాష్ట్రంలో సైబర్ నేరాలను 15 విభాగాలుగా విభజించారు. వీటిలో సమాచార తస్కరణ, మెయిళ్ల హ్యాకింగ్, ట్రోజన్ అటాక్, వైర్, వార్మ్ అటాక్, అశ్లీల చిత్రాలు, ఫోర్జరీ, సైబర్ ఉగ్రవాదం, బ్యాంకులకు చెందిన ఆన్‌లైన్ నేరాలు తదితరాలు వాటిలో ఉన్నాయి.



ప్రజల అప్రమత్తత ముఖ్యం: అన్నపూర్ణ, జిల్లా పోలీసు అధికారిణి

వికారాబాద్ జిల్లా ప్రజలకు సైబర్ నేరాల నుంచి రక్షణ కల్పించడానికి సైబర్ క్రైం ఠాణా ఏర్పాటుకు సన్నాహాలు ప్రారంభించాం. మరో నెల రోజుల్లో పనులు పూర్తవుతాయి. జిల్లాలో ఆన్‌లైన్ మోసాల బారిన పడి నష్టపోతున్న వారి సంఖ్య పెరుగుతోంది. ప్రజలు ఎవరికివారు అప్రమత్తంగా ఉంటే వీటిని నివారించవచ్చు. బ్యాంకుల నుంచి ఫోన్ చేస్తున్నామంటే... అస్సలు నమ్మొద్దు. ఏ బ్యాంకు వారు కూడా అసలు ఫోన్ చేయరు. ఒకవేళ చేసినా ఖాతా వివరాలు అడగరు. చరవాణిలకు లాటరీ తగిలిందని వచ్చే సంక్షిప్త సందేశాలకు ఏమాత్రం స్పందించవద్దు.

ముస్లింల సంక్షేమానికి పెద్దపీట




మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీ, వేదికపై మంత్రి మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ నరేందర్‌రెడ్డి, వక్ఫ్‌బోర్డు అధ్యక్షుడు సలీం తదితరులు

కొడంగల్, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తోందని ఉప ముఖ్యమంత్రి మహమూద్ అలీ తెలిపారు. బుధవారం కొడంగల్‌లోని ఓ వేడుక వేదికలో ఇమామ్, మౌజర్లకు చెక్కుల పంపిణీ కార్యక్రమానికి మంత్రి మహేందర్‌రెడ్డితో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం అవతరించి, తెరాస ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత ముస్లింలను అన్ని విధాలా ఆదుకుంటోందని గుర్తుచేశారు. నలభై సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో నాటి నాయకులు రాజకీయాల్లో అధికారాన్ని చేజిక్కించుకోవడానికే మైనార్టీలను పావుల్లా వాడుకున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మైనార్టీల అభివృద్ధికి విశేషంగా పాటు పడుతున్నారని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా అభివృద్ధి పనులు చేస్తూ అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి సంవత్సరం రంజాన్ సందర్భంగా నాలుగు లక్షల మందికి దుస్తుల పంపిణీ, రెండు వందల మసీదుల్లో ఇఫ్తార్ విందులను ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. షాదీముబాకర్ పథకం ద్వారా పేద ముస్లిం యువతుల పెళ్లికి ఆర్థిక సాయం అందిస్తున్నారన్నారు. మైనార్టీల విద్యాభివృద్ధికి ప్రత్యేక గురుకులాలను ఏర్పాటు చేసి, విజయవంతంగా నడిపిస్తున్నారని గుర్తుచేశారు. అనంతరం కొడంగల్ నియోజకవర్గంలోని 103 మంది ఇమామ్‌లు, మౌజర్లకు మంజూరైన చెక్కులను ఒక్కొక్కరికి రూ.12 వేల చొప్పున అందజేశారు. కొడంగల్ మక్కా మసీదు వద్ద రూ.25 లక్షలతో కాంప్లెక్స్ నిర్మాణానికి మంత్రితో కలిసి శిలాఫలకం వేశారు. దేశంలోనే మొదటిసారిగా వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్తును సరఫరాను చేస్తున్నారని

మిగతా 7 లో...

పదిలో ఉత్తమ ఫలితాలే లక్ష్యం

- 90 శాతానికిపైగా పాఠ్యాంశాలు పూర్తి
- ప్రతి ఉపాధ్యాయుడు పది మంది విద్యార్థుల దత్తత
- ముఖాముఖిలో డీఈఓ రేణుకాదేవి



ఈనాడు డిజిటల్, వికారాబాద్:

పదో తరగతిలో ఉత్తీర్ణతా శాతం పెంచేందుకు విద్యాధికారులు కార్యాచరణ చేపడుతున్నారు. గత ఏడాది ఉత్తీర్ణతపై ఎటువంటి అంశాలు ప్రభావం చూపించాయి. వాటిని అధిగమించేందుకు తీసుకోవాల్సిన చర్యలు, ప్రత్యామ్నాయాలపైనా వారు అధ్యయనం చేసి, తగిన ప్రణాళిక చేపడుతున్నారు. ఇప్పటి వరకు పాఠ్యాంశాలు 90 శాతం పైగా పూర్తయ్యాయి. మరో పది రోజుల్లో మొత్తం పూర్తి చేయాలని సంకల్పించారు. సెలవులు పూర్తి కాగానే పునరుచ్ఛరణ తరగతులు ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా పదోతరగతి పరీక్షల సన్నద్ధతపై డీఈఓ రేణుకాదేవితో 'ఈనాడు' ముఖాముఖి.



రేణుకాదేవి, డీఈఓ

ముఖాముఖి

ఈనాడు: ఈ ఏడాది పదోతరగతి పరీక్షలకు ఎంతమంది విద్యార్థుల హాజరు కానున్నారు? ఎన్ని కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు? వివరిస్తారా?

డీఈఓ: జిల్లాలో మొత్తం 160 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. ఈ ఏడాది మార్చిలో నిర్వహించే పదో తరగతి ప్రధాన పరీక్షలకు రెగ్యులర్ విద్యార్థులు మొత్తం 12,950 మంది హాజరు కానున్నారు. ఇందులో ప్రైవేటు పాఠశాలలకు చెందిన వారు 2,510 మంది ఉన్నారు. వీరికి తోడు గతంలో పరీక్షలు రాసి ఉత్తీర్ణులు కాని వారు 1,664 మంది విద్యార్థులు (కంపార్ట్‌మెంట్) హాజరుకానున్నారు. మొత్తం 14,896 మంది విద్యార్థులు ఈ ఏడాది పదోతరగతి పరీక్షలకు హాజరయ్యే అవకాశాలు ఉన్నాయి. వీరికి అనుగుణంగా 70 పరీక్ష కేంద్రాలను సిద్ధం చేస్తున్నాం. ఇక్కడ అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు సిద్ధం చేశాం. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా, ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం.

ఈనాడు: పరీక్షల సమయం దగ్గర పడుతోంది. పాఠ్యాంశాలు

మిగతా 7 లో...

'పాడి'.. నష్టాల ఒరవడి!

☛ తగ్గిన ఉత్పత్తి ☛ పెరుగుతున్న ఖర్చులు

న్యూస్‌టుడే, నవాబుపేట గ్రామీణం:

పాడితో అభ్యున్నతిని సాధించవచ్చని ఆశించిన రైతుల ఆశలు ఆవిరి అవుతున్నాయి. రోజు రోజుకు దిగుబడి తగ్గడంతో ఆందోళనకు గురవుతున్నారు. దాణా, మందులు, గ్రాసం ధరలు విపరీతంగా పెరిగిపోవడం, పాలకు ధర పెరగకపోవడంతో నష్టం వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మందులు, దాణా రాయితీపై అందించాలని కోరుతున్నారు.

జిల్లాలో ఈ మధ్యకాలంలో అంటే పదేళ్ల కాలంలో పాడి పరిశ్రమ బాగా అభివృద్ధి సాధించింది. సాగులో నష్టాలను చవిచూస్తున్న రైతులు పాడివైపు ఆసక్తి చూపారు. మంచి లాభాలను చవిచూడటాన్ని గమనించిన మరింత మంది ఇటువైపు దృష్టి సారించారు. దీంతో పాడి పరిశ్రమ పురోగతి వైపు పయనించింది. అయితే ఈ మధ్యన నష్టాల బాట పట్టింది. రైతులు ఆశించిన స్థాయిలో లాభాలు రావడం లేదు. ఇలాగే కొన్ని రోజులు కొనసాగితే ఈ రంగాన్ని వదులుకోవాల్సి వస్తుందని రైతులు చెబుతున్నారు.

పెరుగుతున్న ఖర్చు

జిల్లాలో మొత్తం 2,00,977 పశువులున్నాయి. అందులో ఆవులు, గేదెలు కలిపి 81,767 ఉన్నాయి. ఇందులో సగం మాత్రమే పాలను ఇస్తున్నాయి. రోజుకు జిల్లాలో లక్ష లీటర్ల వరకు పాల ఉత్పత్తి జరుగుతోంది. అందులో రైతులు తమ వినియోగానికి ఉంచుకుని మిగతా వాటిని వివిధ రకాల డెయిరీలకు విక్రయిస్తున్నారు. కొందరు రైతులు హోటళ్లకు విక్రయిస్తున్నారు. అయితే ఈ మధ్యన నష్టాలు చవిచూడాల్సి వస్తోందని, ఉత్పత్తి తగ్గుతోందని చెబుతున్నారు. 25 లీటర్ల పాలు ఇచ్చే ఆవులు ప్రస్తుతం 20 లీటర్లకు వచ్చాయంటున్నారు. రోజుకు వంద లీటర్లు విక్రయించే రైతు 80 లీటర్లు మాత్రమే విక్రయిస్తున్నారు.



పాడి పశువులు



పాలను సేకరిస్తూ..

★ పాల ఉత్పత్తి బాగా తగ్గింది. అయితే పశువుల పోషణకు అయ్యే ఖర్చు ఏమాత్రం తగ్గలేదని మరింత పెరిగిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దాణా, మందుల ఖర్చు గత నెలకు ఈ నెలకు పోల్చితే ఒక్క రైతు అదనంగా వెయ్యి రూపాయలు ఎక్కువ వెచ్చిస్తున్నారు. ప్రస్తుతం వస్తున్న దిగుబడికి, వచ్చే ఆదాయం, పెడుతున్న ఖర్చు సరిపడటం లేదంటున్నారు. గతంలో రాయితీ ద్వారా దాణా, మందులు, క్యాల్షియంను విజయ, మదర్ డెయిరీలు సరఫరా చేసేవి. ప్రస్తుతం ఇవ్వడంలేదు. దీంతో రైతులు వాటిని మార్కెట్‌లో కొంటున్నారు.

★ ప్రతి మండలంలో పశువుల ఆసుపత్రులున్నాయి. మందుల సరఫరా మామూలుగానే ఉంది. అయితే మూడు నెలలుగా గొల్లకురుమలకు గొర్రెల పంపిణీ చేశారు. ఇతర ప్రాంతాల నుంచి గొర్రెలను కొనుగోలు చేశారు. వాటికి వ్యాధులు వ్యాపించాయి. అయితే ఆసుపత్రులకు పంపిణీ చేసిన మందులు వాటికి సరిపడటం లేదు. ఇక వ్యాధులకు గురయిన పశువులను సిబ్బంది పట్టించుకోవడంలేదు. దీంతో అవసరమైన మందులను మార్కెట్‌లో కొనుగోలు చేస్తున్నారు.

చలికాలంలో జాగ్రత్తలు తీసుకోవాలి

–పశువైద్యాధికారి డాక్టర్ కార్తీక్

చలికాలంలో పాడి పశువుల విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి. ముఖ్యంగా ఆవులను జాగ్రత్తగా చూడాలి. చలికి వ్యాధులు వ్యాపించడమే కాకుండా, పాల ఉత్పత్తి బాగా తగ్గిపోతుంది. చలి తీవ్రత పెరిగితే మరింత ఉత్పత్తి తగ్గుతుంది. పశువులను చలినుంచి కాపాడటానికి పాకల చుట్టూ ఏదైనా కట్టాలి. ఎండు గడ్డిని ఎక్కువగా ఇవ్వాలి. ఈ కాలంలో వచ్చే వ్యాధుల గురించి, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి డాక్టర్‌ను కలిసి తెలుసుకోవాలి. గొర్రెల పంపిణీతో మందుల కొరత కొంత ఉంది. ఈ విషయమై ఉన్నతాధికారులకు నివేదికలు పంపించాం. రైతులకు ఇబ్బందులు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నాం.

వరంగల్‌లో 7న పద్మశాలి వధూవరుల పరిచయ వేదిక

పద్మశాలి కమ్యూనిటీలో సంబంధాలను అన్వేషించే వారి సౌకర్యార్థం ఈనాడుపెళ్లిపందిరి.నెట్ వరంగల్‌లో జనవరి 7న పరిచయ వేదికను నిర్వహిస్తోంది.

వేదిక: హోటల్ వైష్ణవి గ్రాండ్, ఫాతిమా కాంప్లెక్స్, ఫాతిమానగర్, ఖాజీపేట, వరంగల్.

ప్రత్యేకతలివీ...: ★ వధువు/వరుడు, వారి ఇష్టాఇష్టాల పరిచయం.

★ వధువు/వరుడు వివరాలతో కూడిన సి.డి. ఇస్తారు.

★ ఈనాడుపెళ్లిపందిరి.నెట్ వెబ్‌సైట్ ద్వారా మీకు నచ్చిన 10 'కాంటాక్ట్ నంబర్లు' 30 రోజుల కాల వ్యవధిలో పూర్తి ఉచితంగా చూసుకునే అవకాశం.

★ ఈనాడుపెళ్లిపందిరి.నెట్ ద్వారా వివాహం జరిగిన వారు 3 నెలల లోపు తెలియచేస్తే రూ.2,500 విలువ గల గిఫ్ట్ కూపన్ ఇస్తారు.

★ పరిచయ వేదికకు వచ్చే వధువు/వరుడుతో కలిపి ముగ్గురు వ్యక్తులకు భోజన వసతి.

★ రిజిస్ట్రేషన్ల సంఖ్య పరిమితం. రుసుము రూ.2,100.

★ పరిచయ వేదికకు రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి నేడే ఆఖరి రోజు.

మరిన్ని వివరాలకు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: 80085 50137, 80085 29393, **సోమాజిగూడ:** 040-49051234, **చిక్కడపల్లి:** 91211 78841, **తార్నాక:** 80084 26161, 040-27017789, **దిల్‌సుఖ్‌నగర్:** 90002 57146, **అమీర్‌పేట:** 80085 50137, కూకట్‌పల్లి: 80085 78158.

రిజిస్ట్రేషన్ కోసం వచ్చే వధువు/వరుడు ID Proof (Aadhar / Passport / Driving Licence / Voter ID) & Photo వెంట తీసుకురాగలరు లేదా మా WhatsApp Number : 8008550212కు పంపగలరు. ★ రిజిస్ట్రేషన్లను ఆన్‌లైన్‌లోనూ చేసుకోవచ్చు. www.eenadupellipandiri.net

ఆకట్టుకున్న సంప్రదాయ నృత్యాలు



గిరిజన మహిళల వేషధారణలో విద్యార్థినులు

కుల్కచర్ల గ్రామీణ, న్యూస్‌టుడే: వికారాబాద్‌లోని అంబేడ్కర్ భవన్‌లో జరిగిన జిల్లా స్థాయి యువజనోత్సవ కార్యక్రమంలో బండవెల్కిచర్ల బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థినులు ప్రతిభను చాటారు. పాఠశాల ప్రిన్సిపల్ వరలక్ష్మి మాట్లాడుతూ...యువజన ఉత్సవ కార్యక్రమంలో తమ పాఠశాల విద్యార్థినులు పాల్గొనే అవకాశం లభించిందన్నారు. ఇందులో తమ పాఠశాలకు చెందిన విద్యార్థినులు గిరిజన నృత్యాలతో అందరినీ అలరించడం జరిగిందన్నారు. గతంలో కూడా విద్యార్థినులు నృత్యాలను ప్రదర్శించి జిల్లా స్థాయిలో బహుమతులు సాధించారని ఆమె చెప్పారు. విద్యార్థినులు అన్ని రంగాలలో రాణించడం సంతోషంగా ఉందన్నారు. క్రీడలలో కూడా ప్రతిభను చాటుతున్నారని వారికి ప్రత్యేక శిక్షణలు ఇస్తున్నామని వివరించారు. విద్యార్థుల ఆసక్తిని గమనించి వారికి కావాల్సిన రంగాలపై శిక్షణలు అందిస్తున్నారన్నారు. విద్యార్థినులు అన్ని రంగాలలో రాణించడానికి తమ వంతు కృషి చేస్తామని ఆమె సూచించారు.

15 వరకు రేషన్ పంపిణీ

ఉదయం 7 గంటల నుంచి దుకాణాలు తెరిచి ఉంచాలి

వికారాబాద్ టౌన్, న్యూస్‌టుడే: ఆహార కార్డు లబ్ధిదారులకు రేషన్ సరకులను కేటాయించడం జరిగిందని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారిణి పద్మజ తెలిపారు. జిల్లాలోని రేషన్ దుకాణాదారులందరికీ జనవరి రేషన్ సరకులను కేటాయించామని తెలిపారు. ఈనెల 15 వరకు రేషన్ సరకులను రేషన్ కార్డు దారులందరికీ పంపిణీ చేయాలని తెలిపారు. సరకులు పూర్తి అయ్యే వరకు తమ దుకాణాలను ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, తిరిగి సాయంత్రం 4 గంటల నుంచి తెరిచి ఉంచాలని సూచించారు. గోదాముల నుంచి రేషన్ సరకులు వచ్చే వరకు తమ వద్ద ఉన్న సరకుల నిల్వలతో లబ్ధిదారులకు పంపిణీ చేయాలని తెలిపారు. అర్హులైన వారికి రేషన్ బియ్యం సక్రమంగా పంపిణీ చేయని రేషన్ డీలర్లపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. దుకాణాదారులు తమ దుకాణాల ఎదుట సరకుల వివరాలు, ఆఖరి తేదీని తెలిపే వివరాల బోర్డును ఉంచాలని తెలిపారు.

చికెన్ ధరలు

	వెన్‌కాబ్	సుగుణ
ఫాంరేటు	90–00	90–00
రిటైల్	112–00	110–00
డ్రెస్డ్	162–00	160–00
స్కిన్‌లెస్	185–00	187–00

వెన్‌కాబ్: 9849219870
సుగుణ: 9346589121

మహిళలు అవకాశాలను అందుకోవాలి

పరిగి, న్యూస్‌టుడే: మహిళలకు అవకాశాలను అందిపుచ్చుకోవాలని తద్వారా అద్భుత విజయాలు సాధించాలని ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, స్వేరోస్ ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సావిత్రిబాయి పూలేను మహిళలు ఆదర్శంగా తీసుకుని సమాజంలో రాణించాలని సూచించారు. అవకాశాలు కల్పిస్తే చాలు వారు అన్ని రంగాల్లోనూ రాణిస్తున్నారని చెప్పారు. మహిళా సాధికారత దిశగా పూలే చేసిన కృషి ప్రశంసనీయమన్నారు. సర్పంచి విజయమాల, ఉప సర్పంచి ఎదిరె పద్మ మాట్లాడుతూ పురుషులు మహిళలను ప్రోత్సహిస్తే అనేక విజయాలు సాధిస్తారని అన్నారు. విద్యతోనే చాలా వరకు మార్పులు సాధ్యమన్నారు. అనంతరం బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు లాల్‌క్రిష్ణప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో మహిళలకు మౌలిక సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నారని సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే చొరవ తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసి పేద విద్యార్థులను ఆదుకోవాలని చెప్పారు. అనంతరం పరిగి, దోమ మండల విద్యాధికారులు అంజిలయ్య, హరిశ్చందర్ మాట్లాడుతూ విద్యా వ్యాప్తికి పూలె ఎంతో కృషి చేశారని ఆమెను ఆదర్శంగా తీసుకుని ఉపాధ్యాయునులు మరింత తోడ్పడాలని కోరారు. స్వేరోస్ జిల్లా అధ్యక్షుడు ఎ.శేఖర్ మాట్లాడుతూ ఆదర్శవంతమైన సమాజం మహిళల చేతుల్లోనే ఉందని తెలిపారు. కార్యక్రమంలో ఆయా సంఘాల ప్రతినిధులు రామకృష్ణ, డి.బుగ్గయ్య, కె.వెంకటయ్య, డి.బుచ్చన్న, బి.శ్రీనివాస్, మోయిజ్ ఖాన్, జనార్దన్, మొగులయ్య, చిన్న నర్సిములు, సిద్ధ తదితరులు పాల్గొన్నారు.



పాల్గొన్న మహిళా ఉపాధ్యాయినులు



సమావేశంలో మాట్లాడుతున్న టీఆర్ఆర్

గ్రామ విలీనం కోసం...

కదం తొక్కిన విద్యార్థులు



మరికల్‌లో చౌరాస్తలో నినదిస్తున్న విద్యార్థులు, స్థానికులు

కుల్కచర్ల, న్యూస్‌టుడే: కుల్కచర్ల మండలంలోకి మరికల్ గ్రామాన్ని విలీనం చేయాలని కోరుతూ ఆయా పాఠశాలల విద్యార్థులు కదం తొక్కారు. స్థానికులు, విద్యార్థులు కలసి స్థానిక చౌరస్తాలో కలిశారు. తమను తప్పనిసరిగా కుల్కచర్ల మండలంలోనే తిరిగి కలపాల్సిన అవసరం ఉందని అన్నారు. న్యాయమైన తమ డిమాండ్‌ను నెరవేర్చేందుకు రిలే దీక్షలను కొనసాగిస్తూనే ఉంటామని అన్నారు. ప్రభుత్వం దిగిరావలసిందేనని పేర్కొన్నారు. ఎహబూబ్‌నగర్ జిల్ల నవాబ్‌పేట మండలంలో తాము ఇమడలేకపోతున్నామని, అక్కడే ఉంటే తమ గ్రామం అభివృద్ధి ఆగిపోతుందని తెలిపారు. ఇప్పటికే పలువురు ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువచ్చిన విషయాన్ని వివరించారు. సానుకూల దృక్పథంతో స్పందించి విలీనం చేయాలని వారు కోరారు.



న్యూస్‌టుడే ప్రత్యేక పరిశీలన

కొత్త విధానం.. కొంతే అమలు!

కస్తూర్బాల్లో నూతన మెనూ తీరు ● ఏడు పాఠశాలల్లో పరిశీలన

న్యూస్‌టుడే, వికారాబాద్ కలెక్టరేట్:

విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తున్న ప్రభుత్వం కస్తూర్బాగాంధీ పాఠశాల్లో మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు చేపట్టింది. నూతన సంవత్సరం నుంచి ఇందులో చదువుతున్న విద్యార్థులకు కొత్త మెనూ అమలు చేసింది. ప్రతి రోజూ విద్యార్థులకు పౌష్టికాహారం అందించే విధంగా దీనిని అమలు చేస్తున్నారు. నెయ్యి, పాలు, పెరుగు, హార్లిక్స్, రాగి జావ, గుడ్లు, మాంసం, చికెన్ వంటి పౌష్టికాహారాన్ని ఇందులో చేర్చారు. ఈ నేపథ్యంలోనే జిల్లా కేంద్రంతోపాటు ఆరు పాఠశాలలను 'న్యూస్‌టుడే' సందర్శించి నూతన విధానం అమలు తీరును పరిశీలించింది. కొన్ని విద్యాలయాల్లో మెనూ విధానాన్ని పాటించగా.. మరికొన్నింటిలో పాత విధానంలోనే భోజనం వడ్డించారు.

కస్తూర్బా గాంధీ పాఠశాల్లో ఉంటూ చదువుకుంటున్న విద్యార్థుల ప్రగతిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. జిల్లాలోని 18 మండలాల్లో 3,243 మంది విద్యార్థినులు ఉన్నారు. వీరందరికీ కొత్త ఏడాది నుంచి మెనూ మారింది. విద్యతోపాటు ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో నెలలో నాలుగు సార్లు చికెన్, రెండు సార్లు మాంసహారంతో భోజనాన్ని పెడుతున్నారు. దీంతో విద్యార్థినులకు అన్ని రకాల పోషకాలు పరిపూర్ణంగా అందనున్నాయి.

వికారాబాద్‌లో

జిల్లా కేంద్రం వికారాబాద్‌లోని కస్తూర్బాగాంధీ పాఠశాల్లో 200 మంది వరకు విద్యార్థినులు ఉన్నారు. వీరికి కొత్త మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం పెట్టారు. ఇందులో పప్పుచారు, పాలకూర పప్పు, గుడ్డు, పెరుగుతో కూడిన భోజనాన్ని పెట్టారు. భోజనం బాగుందని విద్యార్థినులు ఆనందం వ్యక్తం చేశారు.

పెరుగు.. నెయ్యి..



విద్యార్థినులకు వడ్డించిన అన్నం

న్యూస్‌టుడే, మర్పల్లి: మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ వసతి గృహంలో రోజు రోజుకు విద్యార్థినుల హాజరు శాతం పడిపోతుంది. 'న్యూస్‌టుడే' పరిశీలనలో 197 విద్యార్థినులకు 77 మంది మాత్రమే ఉన్నారు. మెనూ ప్రకారమే భోజనం వడ్డించారు. అన్నం, గుడ్డు, టమాట, రసం, పెరుగు, నెయ్యితో విద్యార్థినులకు వడ్డించారు. ఈ ఏడాది కొత్తగా రెండు సార్లు మటన్, ఇడ్లీ, రవ్వ ఉప్మా, అటుకుల ఉప్మా అదనంగా పెడుతుండడంతో విద్యార్థినులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ కోటపల్లి కస్తూర్బా గాంధీ ప్రత్యేకాధికారికి బాధ్యతలను అప్పగించారు. అయితే విద్యార్థినులు సంఖ్య తగ్గిపోవడంతో ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారు. శాశ్వత ప్రత్యేకాధికారిని నియమిస్తే విద్యార్థుల హాజరు పెరిగే అవకకాశం ఉందని, లేని పక్షంలో కస్తూర్బా గాంధీ బాలికల వసతి గృహం పరిస్థితి ప్రశ్నార్థకంగా మారుతుందని పలువురు పేర్కొంటున్నారు.

తల్లిదండ్రులతో మాట్లాడేందుకు

ఆర్థికంగా స్థోమత లేని వారి పిల్లలు, తల్లి, తండ్రి నిరాదరణకు గురైన నిరుపేదల ఆడ పిల్లల కోసం కస్తూర్బాగాంధీ పాఠశాలలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. వీరికి అన్ని వసతులను కల్పిస్తూ విద్యను అందిస్తోంది. ఆరు నుంచి పదో తరగతి విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. జిల్లా ఏర్పాటైన తర్వాత వీటి రూపు రేఖలు మారుతున్నాయి. ఈ పాఠశాలల్లో చేరాలంటే తల్లిదండ్రులతో మాట్లాడాలన్నా సమాచార వ్యవస్థ అందుబాటులో లేదు. ఇప్పటికే పలు సౌకర్యాలను కల్పించిన ప్రభుత్వం త్వరలో విద్యార్థులు తమ కుటుంబ సభ్యులతో మాట్లాడేందుకు వీలుగా ల్యాండ్ లైన్ ఫోన్లను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు నిర్ణయించారు. ఆధునిక సాంకేతిక సమాచార వ్యవస్త విస్తృతం అవుతున్నా, ఇక్కడ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినులకు తమ తల్లి, లేదా తండ్రితో మాట్లాడేందుకు త్వరలోనే ఏర్పాటు కానున్న ల్యాండ్ లైన్ ఫోన్ల ద్వారా అవకాశం లభించనుంది.

సౌందర్య సామగ్రి పంపిణీ

ఇక్కడ ఉండి చదువుకునే విద్యార్థినులకు సబ్బుల బిల్లుల పేరుతో ప్రతి నెల ఒక్కో విద్యార్థినికి రూ.వంద చెల్లించేవారు. వీటితో విద్యార్థినులకు అవసరమైనవి కొనుగోలు చేసుకోలేకపోతున్నారని భావించిన ప్రభుత్వం కస్తూర్బా గాంధీ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థినులందరికీ సౌందర్య సామగ్రిని అందజేయనుంది. దీనిని ఈనెల జనవరి నుంచి ప్రారంభించనుంది. ఇప్పటికే కొన్ని పాఠశాలలకు కాస్మోటిక్స్ కిట్లు సరఫరా అయ్యాయి. త్వరలోనే జిల్లాలోని పాఠశాలలకు అందనున్నాయి.

మెరుగైన సౌకర్యాల కల్పనకు కృషి

వసుంధర, కస్తూర్బాగాంధీ పాఠశాలల అధికారిణి

ప్రభుత్వం కస్తూర్బాగాంధీ పాఠశాల్లో మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించింది. జిల్లా ఏర్పాటు అనంతరం అనేక రకాలుగా అభివృద్ధి జరుగుతుంది. దీంతో విద్యార్థినులు చదువుపై దృష్టి సారిస్తున్నారు. అంతేకాకుండా పాఠశాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. త్వరలోనే ల్యాండ్‌లైన్ ఫోన్ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది.



పెద్దేముల్ భోజనం చేస్తున్న విద్యార్థినులు

అమల్లోకి వచ్చిన కొత్త మెనూ..

న్యూస్‌టుడే, పెద్దేముల్: మండలంలోని మారేపల్లి గేటు వద్ద ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో కొత్త మెనూ ప్రకారం మధ్యాహ్నం భోజనం వండి పెట్టారు. విద్యార్థినులకు అన్నం, పప్పు, కోడిగుడ్డు, క్యారెట్, రసం, పెరుగుతో పాటు నెయ్యిని వడ్డించారు. మొత్తం 180 పిల్లలు భోజనాలు చేశారు. కొత్త విధానం ప్రకారం భోజనం అందించినట్లు ప్రిన్సిపల్ రాజేశ్వరీ తెలిపారు.

పాత విధానమే కొనసాగింపు



పాత మెనూ ప్రకారమే వంటను వండుతున్న సిబ్బంది

మోమిన్‌పేట, న్యూస్‌టుడే: మండలంలోని చెంద్రాయన్‌పల్లి కస్తూర్బా పాఠశాలను 'న్యూస్‌టుడే' సందర్శించగా పాత మెనూ ప్రకారమే భోజనాన్ని వడ్డించారు. అన్నం, సాంబారు, క్యాబేజీ కూరతో పాటు పెరుగును అందించారు. కొత్త విధానం ఇక్కడ అమలు కాలేదు, నెలలో రెండు సార్లు చికెన్‌కు బదులు మటన్ ఇవ్వాల్సి ఉంటుంది. ప్రతినిత్యం నెయ్యి ఇవ్వాల్సి ఉంటుంది. అయితే ఇక నుంచి ప్రతి విద్యార్థికి నెలకు సరిపోనూ సబ్బులు, నూనెలతో పాటు వారికి కావాల్సినటువంటి వస్తువులన్నింటిని ప్రభుత్వం అందించనుంది. అయితే విద్యార్థులకు నూతన మెనూ ప్రకారం ఆహారం ఇవ్వలేదు. కిట్లు ఇవ్వలేదు. పాఠశాల ప్రిన్సిపల్ శ్రీదేవిని వివరణ కోరగా ఉన్నతాధికారులు పంపలేదని, వారు పంపించిన వెంటనే విద్యార్థులకు అందజేస్తామని చెప్పారు.

పాత పద్ధతిలోనే

న్యూస్‌టుడే, పూడూరు: పూడూరు మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ గిరిజన బాలికల పాఠశాలలో పాత విధానంలోనే భోజనం అందిస్తున్నారు. 'న్యూస్‌టుడే' పరిశీలించగా గుత్తి వంకాయ కూర, పప్పుచారు, మజ్జిగతో కూడిన భోజనాన్ని అందించారు. కొత్తమెనూ ప్రకారం కోడి కూరతో పాటు గుడ్లు, మాంసం వంటి పోషకాలు కలిగిన భోజనాన్ని అందించమని ప్రభుత్వం ప్రకటించినా బడ్జెట్‌లో కొత్త మెనూ ప్రకారం ఇంతవరకు నిధులు కేటాయించక పోవడంతో పాత పద్ధతినే వంటలు అందిస్తున్నామని ప్రత్యేకాధికారిని ఫాతిమా తెలిపారు. పాఠశాలలో ఆరు నుంచి పదో తరగతి వరకు 200 మంది విద్యార్థులు ప్రవేశం పొందారు. కొంత కాలంగా ఆరుగురు విద్యార్థులు సెలవుపై ఇంటికి వెళ్లారు. ప్రస్తుతం 194 మంది విద్యార్థులు చదువుతున్నారు.



పూడూరులో భోజనం చేస్తున్న విద్యార్థులు

ఇక్కడా అదే తీరు

బంట్వారం, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలను 'న్యూస్‌టుడే' పరిశీలించగా పాతమెనూ ప్రకారమే భోజన విధానాన్ని కొనసాగిస్తున్నారని సిబ్బంది పేర్కొన్నారు. ఉదయం పూట అల్పాహారానికి బదులుగా కిచిడీని వండి పెట్టారు. మధ్యాహ్నం ఒక కూరగాయ, గట్టిపప్పు, సాంబరు, పెరుగు, గుడ్డు భోజనంగా పెట్టారు. కొత్త విధానంలో భోజనం వడ్డించలేదని ప్రధానోపాధ్యాయురాలు దీపికను వివరణ కోరగా అదనపు డబ్బులు కేటాయించకపోవడంతో వడ్డించలేదన్నారు.

కోట్‌పల్లిలో కొత్తగా..

కస్తూర్బా గాంధీ పాఠశాలలో కొత్త మెనూ ప్రకారం ఉదయం అల్పాహారంగా గోధుమరవ్వ, పల్లీచట్నీ, మధ్యాహ్న భోజనంలో కూరగాయ, గట్టిపప్పు, సాంబారు, పెరుగు, గుడ్డు, నెయ్యి వడ్డించారు.



వండిన వంటకాలు

హెచ్‌సీయూను సందర్శించిన 'నోబెల్' గ్రహీత ప్రొఫెసర్ హిరోషి

గచ్చిబౌలి, న్యూస్‌టుడే: నోబెల్ అవార్డు గ్రహీత, జపాన్ దేశానికి చెందిన ప్రొఫెసర్ హిరోషి అమానో బుధవారం గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీని సందర్శించారు. క్యాంపస్‌లోని డీఎస్‌టీ ఆడిటోరియంలో ఏర్పాటుచేసిన ఉపన్యాస కార్యక్రమంలో పాల్గొన్న ఆయన 'బ్లూ ఎల్ఈడీస్ అండ్ ట్రాన్స్‌ఫర్మేటివ్ ఎలక్ట్రానిక్స్ ఫర్ డెవలపింగ్ సస్టెయినబుల్ స్మార్ట్ సొసైటీ' అనే అంశంపై ప్రసంగించారు. ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, 5జీ కమ్యూనికేషన్స్, ఇంటర్నెట్ ఆఫ్ ఎనర్జీ, వైర్‌లెస్ పవరింగ్ రంగాల్లో గల్లియం నైట్రేడ్ పాత్రపై ఆయన విద్యార్థులకు వివరించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందరికీ అందుబాటు ధరలో ఉండాలన్నారు. అనంతరం విద్యార్థుల సందేహాలను ఆయన నివృత్తిచేశారు. కార్యక్రమంలో హెచ్‌సీయూ వీసీ ప్రొఫెసర్ అప్పారావు, ఓయూ వీసీ ప్రొఫెసర్ రామచంద్రం, హెచ్‌సీయూ భౌతికశాస్త్రం ప్రొఫెసర్లు బిందు, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

సావిత్రి బాయి జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలి

నారాయణగూడ, న్యూస్‌టుడే: తొలి మహిళా గురువు సావిత్రిబాయి ఫూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ), అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య (ఐద్వా) హైదరాబాద్ కమిటీలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. బుధవారం సావిత్రిబాయి ఫూలే జయంతిని నారాయణగూడలోని జాహ్నవి మహిళా కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథి ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మీ మాట్లాడుతూ.. పురుషాధిక్య సమాజంలో కట్టుబాట్లు, సంప్రదాయాల పేరిట స్త్రీలపై తీవ్రమైన వివక్షత కనబరిచే రోజుల్లోనే జ్యోతిరావు ఫూలే సావిత్రిబాయి చేత అక్షరాలను దిద్దించారన్నారు. సావిత్రిబాయిని నేటితరం స్ఫూర్తిగా తీసుకొని, పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో ఎదగాలన్నారు. జాహ్నవి విద్యా సంస్థల వైస్ ఛైర్మన్ ఎక్కలదేవి లక్ష్మీ మాట్లాడుతూ.. మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టడానికి ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో విద్యా సంస్థల ఛైర్మన్ ఎక్కలదేవి పరమేశ్వర్, ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి ఎం.డి. జావేద్, అధ్యక్షులు అశోక్‌రెడ్డి, అంజి, డీవైఎఫ్ఐ నగర కార్యదర్శి విజయకుమార, ఐద్వా నాయకులు శారద, కళాశాల ప్రిన్సిపల్ శాంతి, నిమిషకవి రవి తదితరులు పాల్గొన్నారు

పరిగి

విద్యార్థులకు ప్రతిభా పరీక్ష

మద్దూరు, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులను వార్షిక పరీక్షలకు సంసిద్ధం చేయడానికి ప్రతిభా పరీక్ష నిర్వహించారు. వేద సరస్వతి జూనియర్ కళాశాల నారాయణపేట వారి ఆధ్వర్యంలో పట్టణంలోని బాలికల జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో మండలంలోని 460 మంది పదో తరగతి విద్యార్థులకు పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షలో ప్రతిభ కనబరిచిన వారికి ప్రోత్సాహక బహుమతులను అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

చౌడాపూర్ అంగన్‌వాడీల విలీనం తగదు

కుల్కచర్ల, న్యూస్‌టుడే: మండల పరిధిలోని చౌడాపూర్‌లో అంగన్‌వాడీ కేంద్రం-2ను అంగన్‌వాడీ కేంద్రం-1లో విలీనం చేయడం తగదని కుల్కచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకటయ్య పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన చౌడాపూర్ గ్రామస్థులతో కలసి శాసన సభ్యులు రాంమోహన్‌రెడ్డికి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రం-2లో పోస్టులు ఖాళీగా ఉన్నాయన్న కారణంతో విలీనం చేయడం సరికాదన్నారు. పోస్టులను భర్తీ చేసి యధావిధిగా కేంద్రాన్ని కొనసాగించాలని ఆయన కోరారు. దీనికి స్పందించిన శాసన సభ్యులు రాంమోహన్‌రెడ్డి ఐసీడీఎస్ పీడీతో ఫోనులో మాట్లాడారు. యధావిధిగా కేంద్రాన్ని కొనసాగించేందుకు గల అవకాశాలను పరిశీలించాలని ఆయన సూచించారు. రేషనలైజేషన్‌లో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాన్ని విలీనం చేశామని మళ్లీ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళతామని పీడీ వివరించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.



టీఆర్ఆర్‌కు వినతి పత్రాన్ని అందజేస్తున్న చౌడాపూర్ గ్రామస్థులు

సావిత్రిబాయి ఆశయాలు అందరికీ ఆదర్శం



మన్నెగూడలో పూలె జయంతి వేడుకలు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు



పరిగిలో యువత నివాళి



పరిగిలో ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో....

పూడూరు, న్యూస్‌టుడే: సమాజంలోని ఎంతో మంది జీవితాల్లో వెలుగులు నింపిన సావిత్రిబాయి పూలే ఆశయాలను నెరవేర్చాలని పీఆర్టీయూ జిల్లా అధ్యక్షులు శివకుమార్ పిలుపునిచ్చారు. మండల పరిధిలోని మన్నెగూడ ఉన్నత పాఠశాలలో బుధవారం సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. చీకటి సమాజంలో సమాజ నిర్మాణం కోసం చేసిన ఆమె కృషిని కొనియాడారు. ఈ సందర్భంగా ఇదే రోజున జన్మదినం జరుపుకుంటున్న శివకుమార్ చేతుల మీదుగా ఉపాధ్యాయులు కేక్ కట్‌చేయించారు. పూలే వంటి మహనీయులు పేద మధ్య తరగతి వారి కోసం ఎంతో కృషి చేశారని చెప్పారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులను సత్కరించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు కృష్ణారెడ్డి, అమర్‌నాథ్, రాఘవేందర్‌రెడ్డి స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రత్న ఉపాధ్యాయులు ఉన్నారు.

కుల్కచర్ల, న్యూస్‌టుడే: సావిత్రి బాయి పూలే జయంతిని మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో దళిత సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. సమాజానికి ఆమె అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. గొప్ప పనులను చేసిన వారిని సమాజం ఎప్పుడూ గుర్తుంచుకుంటుందని వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాములు, భరత్, ప్రజా ప్రతినిధులు జానకీరాం, కృష్ణయ్యగౌడ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

పరిగి, న్యూస్‌టుడే: మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టేందుకు చట్టాలను మరింత పటిష్ఠం చేయాలని టీ మాస్ స్టీరింగ్ కమిటీ జిల్లా సభ్యుడు ఎం.వెంకటయ్య ప్రభుత్వాన్ని కోరారు. ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక గ్లోబల్ జూనియర్ కళాశాలలో బుధవారం జరిగిన పూలె జయంతి వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. మహిళలపై దాడులు, దారుణాలు జరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని చెప్పారు. పార్లమెంటులో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ సదుపాయం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో పలువురు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



కుల్కచర్లలో నివాళులర్పిస్తున్న దళిత సంఘం నాయకులు



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటయ్య



పండ్లు పంపిణీ చేస్తున్న యాదయ్య

పరిగి, న్యూస్‌టుడే: బాల్య వివాహాలు, వితంతు వివాహాలు అనే దురాచారాలను నివారించేందుకు సావిత్రి బాయి పూలె చేసిన కృషి చిరస్మరణీయమని తపస్ జిల్లా అధ్యక్షుడు వెంకటేశం అన్నారు. బుధవారం నిర్వహించిన పూలే జయంతిలో ఆయన మాట్లాడారు. అప్పటి కాలంలో చదువు ప్రాముఖ్యతను మహిళలకు వివరిస్తూ వారిలో విజ్ఞాన జ్యోతులు వెలిగించారని కొనియాడారు. బీసీ బాలికల సంక్షేమాధికారిణి చంద్రకళ మాట్లాడుతూ.. సమాజంలో మహిళలు ఇంకా వివక్షతకు గురవుతున్నారని, విద్యతోనే దానిని అరికట్టవచ్చని వివరించారు. కార్యక్రమంలో భాజపా జిల్లా కార్యదర్శి రాంచంద్రయ్య, సంఘ బాధ్యులు మహేంద్రబహదూర్, లక్ష్మణ్, గోపాల్, సంగమేశ్వర్, రమేష్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

పరిగి, న్యూస్‌టుడే: బాలికలు అవరోధాలను అధిగమించి విద్యలో రాణించాలని వైకాపా జిల్లా అధ్యక్షుడు కె. యాదయ్య అన్నారు. బుధవారం సావిత్రిబాయి పూలె జన్మదినం సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. చదువే సమాజంలోని అన్ని రుగ్మతలకు పరిష్కారమని చెప్పారు. ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు అని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు గడిచినా నేటికీ విద్య అందరికీ అందుబాటులో లేకుండా పోయిందని తెలిపారు. పేదలకు ఉన్నత విద్యావకాశాలు కల్పించి వారి అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మినాజ్, అనిల్, వెంకటయ్య, రాములు పాల్గొన్నారు.

* మహిళల అభివృద్ధికి సావిత్రి బాయి పూలే ఎంతో కృషి చేశారని ఐకాస నియోజకవర్గ అధ్యక్షుడు ఎం.నాగేశ్వర్, తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్రాములు, దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి మొగులయ్య అన్నారు. బుధవారం ఆమె జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం జనవరి 3వ తేదీని జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా గుర్తించి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు గోవింద్‌నాయక్, మాణిక్యం, రవికుమార్, వివిధ కళాశాలలకు చెందిన పాల్గొన్నారు.

24 గంటల విద్యుత్ సరఫరాపై తనిఖీ

కుల్కచర్ల, న్యూస్‌టుడే: రైతు సంక్షేమం కోసం తెరాస ప్రభుత్వం 24గంటల విద్యుత్తు సరఫరా అందిస్తోందని కుల్కచర్ల ఎంపీపీ అరుణ పేర్కొన్నారు. బుధవారం ఆమె కుల్కచర్ల విపణి అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ నాగరాజు, బండవెల్కిచర్ల సర్పంచి రామలింగం, పాంబండ దేవాలయ కమిటీ అధ్యక్షులు బాల్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ గందె రాజప్ప, రైతులతో కలిసి 24 గంటల విద్యుత్తు సరఫరాకు బోర్లు ఎలా నడుస్తున్నాయన్న దానిపై రైతుల పొలాలను సందర్శించారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో పలువురు రైతులు, తెరాస నాయకులు పాల్గొన్నారు.



పొలాన్ని పరిశీలిస్తున్న ప్రజా ప్రతినిధులు

ప్రజల భాగస్వామ్యంతోనే సత్ఫలితాల సాధన

కుల్కచర్ల, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వంతో పాటు విద్యా కమిటీ అధ్యక్షులు తోడ్పాటును అందించాల్సిన అవసర ఉందని కుల్కచర్ల మండల విద్యాధికారి హబీబ్ పేర్కొన్నారు. కుల్కచర్ల మండల విద్యావనరుల కేంద్రంలో విద్యాకమిటీ అధ్యక్షుల శిక్షణ సమావేశం ముగింపు జరిగింది. ఎంపీపీ అరుణ రాజప్ప, ఏఎంసీ అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ నాగరాజు తదితరులు పాల్గొన్న సమావేశంలో ఆయన మాట్లాడారు. హక్కులు, బాధ్యతలను ప్రతి ఒక్కరూ తెలుసుకోవలసిన అవసరం ఉందన్నారు. అందరూ సహకరిస్తేనే పాఠశాలలను బలోపేతం చేయడంతో పాటు అవసరమైన సౌకర్యాలను కల్పించడానికి వీలవుతుందని తెలిపారు. ఎక్కడైతే ప్రజల భాగస్వామ్యం ఉంటుందో అక్కడ మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు. ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తున్నారని, మరింత బాధ్యతా యుతంగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.



కుల్కచర్లలో మాట్లాడుతున్న విద్యాధికారి

బాగా చదివితేనే ఉన్నతి



సాల్వీడ్ పాఠశాలలో ఎంపీడీవో తారిక్ అన్వర్

కుల్కచర్ల, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో చదువుతున్న పిల్లలందరూ బాగా చదువుకుని ఉన్నత స్థానానికి చేరుకోవాలని కుల్కచర్ల ఎంపీడీఓ తారిక్ అన్వర్ పేర్కొన్నారు. కుల్కచర్ల మండలం సాల్వీడ్‌లో పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. ఎలా చదువుకుంటున్నారు? పాఠ్యాంశాల బోధన ఎలా ఉంది? తదితర వాటిని ఆరాతీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పేద వర్గాలకు మరింత నాణ్యమైన విద్య అందాల్సిన అవసరం ఉందని తెలిపారు.

అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి



పనులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ

కుల్కచర్ల, న్యూస్‌టుడే: ఆయా పథకాల కింద కొనసాగుతున్న పనులను సకాలంలో పూర్తి చేయించేందుకు పనుల్లో వేగం పెంచాల్సిన అవసరం ఉందని కుల్కచర్ల ఎంపీడీఓ తారిక్ అన్వర పేర్కొన్నారు. మండలంలోని సాల్వీడ్ గ్రామంలో కొనసాగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన పరిశీలించి మాట్లాడారు. గ్రామ పంచాయతీ, మండల పరిషత్, జడ్పీ, ప్రజా ప్రతినిధుల నుంచి విడుదలవుతున్న నిధులతో చేపట్టిన పనులతో గ్రామాల్లో మౌలిక సౌకర్యాలు మెరుగుపడుతాయన్నారు. నాణ్యతపై దృష్టి సారించాలని సూచించారు. గ్రామాల్లో అవసరమైన సౌకర్యాల కోసం ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు.

రైతు సంక్షేమానికి తెరాస కృషి



పాలాభిషేకం చేస్తున్న తెరాస నాయకులు

పరిగి, న్యూస్‌టుడే: రైతు సంక్షేమానికి తెరాస ప్రభుత్వం కృషి చేస్తోందని మండల పార్టీ అధ్యక్షుడు బి.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, విపణి ఛైర్మన్ ఆర్.ఆంజనేయులు, కె.మహేష్‌రెడ్డి, మండల ప్రాథమిక సహకార సంఘం ఛైర్మన్ కె.శ్యాంసుందర్‌రెడ్డి అన్నారు. వ్యవసాయానికి రాష్ట్ర ప్రభుత్వం నిరంతర విద్యుత్తును అందించడంతో బుధవారం ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి మాజీ ఉప సభాపతి కొప్పుల హరీశ్వర్‌రెడ్డి నివాసం వద్ద పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మాట్లాడారు. వ్యవసాయాన్ని పండగగా మార్చేందుకు తెరాస ప్రభుత్వం చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిరంతర విద్యుత్తుతో రైతుల కష్టాలు తీరుతున్నాయని రైతులకు ఇది ఆత్మస్థైర్యం పెరిగిందని అన్నారు.

పరిగి

5న దివ్యాంగులకు బస్‌పాస్‌ల జారీ

పూడూరు: పూడూరు మండల కేంద్రంలో ఈనెల 5న దివ్యాంగులకు ఉచిత బస్‌పాస్‌లు ఇచ్చేందుకు ప్రత్యేక శిబిరం నిర్వహిస్తున్నట్లు ఏపీఎం కొమరయ్య తెలిపారు. మండల మహిళా సమాఖ్య సిబ్బందితో పాటు ఆర్టీసీ అధికారులు సంయుక్తంగా పాల్గొంటారని పేర్కొన్నారు. అర్హులైన వారు తమ సదరన్ క్యాంపులో పొందిన ధ్రువీకరణ పత్రాలతో ఆధార్‌కార్డు, రెండు ఫోటోలను వెంట తెచ్చుకోవాలని కోరారు. అర్హులైన వారికి అక్కడికక్కడే ఉచిత బస్‌పాస్‌లు అందిస్తారని పేర్కొన్నారు. వికలత్వం 100 శాతం ఉన్నవారికే అవకాశం ఉంటుందని చెప్పారు.



తాగు నీరు నేలపాలు... రోడ్డు అధ్వానం!

పోతున్నా పట్టించుకోరేం...


పోతిరెడ్డిపల్లిలో వృథాగా పోతున్న నీరు

దోమ, న్యూస్‌టుడే: దోమ మండలం పోతిరెడ్డిపల్లిలోని సింగిల్ ఫేజ్ మోటరు ద్వారా నీరు నిరంతరం వృథాగా పోతోంది. నీటిని ఎంతో పొదుపుగా వినియోగించుకోవలసిన గ్రామస్థులు నీటి అవసరం తీరాక ఏకంగా మూత తీసి ఉంచిన కుళాయి నుంచి పల్లానికి పరుగులు తీస్తోంది. దీని పక్కనే చేతి పంపు ఉంది. ఇదీ అలంకార ప్రాయంగా మారింది. వరుస కరువుతో తాగునీటికి తల్లడిల్లిన జనం జాగ్రత్తలు తీసుకుని వృథాకు అడ్డుకట్టవేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కానీ తమకెందుకనుకున్నారో ఏమో కానీ ఎవరూ పట్టించుకోవడంలేదు. దీనికితోడు అధికారులు కూడా చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. ఈ నీరు పల్లపు ప్రాంతంలో ఉన్న వ్యవసాయ పొలానికి వెళ్తుందని స్థానికులు తెలిపారు. ఈ కారణంగా నీటిని ఇలా వదులుతున్నారని తెలిసింది. నీటి పారుదల శాఖ అధికారులు స్పందించి కుళాయిలు ఏర్పాటు చేసి వృథాను అరికట్టాలని గ్రామస్థులు అంటున్నారు.

సమాచారం ఇస్తే- చికిత్స అందించాలి


పశువైద్యశాలకు గేదెను తీసుకెళ్తున్న రైతు

మండల కేంద్రంలో పశువైద్య శాల ఉంది. దీని పరిసర గ్రామాలైన ఉదాన్‌రావుపల్లి, పాలేపల్లి, ఎల్లారెడ్డి పల్లి గ్రామాలు రెండు కి.మీ దూరంలో ఉన్నాయి. రైతులు పొలాల వద్దనే పశువులను కట్టి ఉంచుతున్నారు. ఏదైనా అనారోగ్యం బారిన పడితే పొలం నుంచి కిలోమీటరు నుంచి 2 కి.మీ దూరంలో ఉండే పొలం నుంచి ఇంటికి తీసుకు రావాలి. ఇక్కడి నుంచి వైద్యం కోసం తీసుకు పోవడానికి మూగజీవులు ఇబ్బందులు పడుతున్నాయి. దూరా భారంతో కాలినడక వెళ్తే తప్ప వైద్యం అందదు. ఇందుకు ఇద్దరు వ్యక్తులు ఆ రోజు పని మాని వైద్యానికి తీసుకెళ్లాలి. దీంతో నిత్యకూలీ పోతుంది. పశువును తీసుకెళ్లడానికి నానా తంటాలు పడాల్సి వస్తుందని రైతులు తెలిపారు. వైద్యం అవసరమైతే ఫోన్ ద్వారా సమాచారం ఇస్తే వచ్చి చికిత్స అందించడానికి కృషి చేయాలని అంటున్నారు. అత్యవసర సమయంలోనే కాకుండా సాధారణ చికిత్స అందిస్తే రైతులుకు మేలు కల్గుతుందని అంటున్నారు. అధికారులు ఆ దిశగా కృషి చేయాలని కోరుతున్నారు.

ఫోకస్

రోడ్డు మరమ్మతు చేయరూ.

శివారెడ్డిపల్లి(దోమ), న్యూస్‌టుడే: దోమ మండలం శివారెడ్డిపల్లి-గూడూర్ గ్రామాల మధ్య దూరం 3 కి.మీ దూరం. రెండు గ్రామాలకు నిర్మించిన కంకర దారిలో కంకర తేలింది. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కల్గుతుంది. గూడూర్ నుంచి మండల కేంద్రం దోమకు రావాలంటే ఇదే దగ్గరి దారి కానీ అడుగడుగునా గుంతలు పడడంతో చుట్టూ సంజీవనగర్ మీదుగా మరో 3 కి.మీ దూరం అదనంగా తిరిగి వెళ్తున్నారు. ఈ దారిని మరమ్మతు చేస్తే సమస్య తీరుతుందని ఇరుగ్రామాల ప్రజలు కోరుతున్నారు. అధికారులు స్పందించి పరిష్కారానికి కృషి చేయాలని కోరుతున్నారు.

శివారెడ్డిపల్లి-గూడూర్ రోడ్డు →



బస్టాండు విస్తరణ పనులకు రూ.57 లక్షలు


విద్యార్థులతో మాట్లాడుతున్న టీఆర్ఆర్

పరిగి, న్యూస్‌టుడే: మౌలిక వసతులను కల్పించడం ద్వారా ఆర్టీసీ ప్రయాణికుల ప్రాంగణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నట్లు ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. బుధవారం సాయంత్రం బస్టాండులో ప్రయాణికులు, విద్యార్థులు, ఆర్టీసీ అధికారులతో మాట్లాడారు. దశాబ్దాలుగా బస్టాండు ఎలాంటి అభివృద్ధికి నోచుకోకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. పెరిగిన అవసరాలకు బస్టాండు చాలడం లేదని విస్తరణ పనులకు, మౌలిక సదుపాయాల కల్పనకు రూ.57 లక్షలు మంజూరు చేశామని చెప్పారు. ప్లాట్‌ఫారాల నిర్మాణం, ఆర్వో ప్లాంటు, శౌచాలయాల నిర్మాణం వంటి పనులు చేపడుతున్నట్లు వివరించారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ వి.మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనులపై ఎమ్మెల్యే అసంతృప్తి


డీఈ ప్రభాకర్‌తో మాట్లాడుతున్న టీఆర్ఆర్

నస్కల్ (పరిగి): పరిగి - నస్కల్ గ్రామాల మధ్య జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులపై ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. బుధవారం ఆయన పనులను స్వయంగా పరిశీలించారు. పనులు నత్తనడకన సాగుతున్నాయని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. సకాలంలో పనులు జరగడం లేదని పలువురు నస్కల్ గ్రామస్థులు ఆయనకు ఫిర్యాదు చేశారు. తమ పంటలు ఎర్రటి దుమ్ముతో పాడవుతున్నాయని రంగు మారి కొనుగోలుకు వ్యాపారులు ఆసక్తి చూపడం లేదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అక్కడే ఉన్న రోడ్లు, భవనాల శాఖ ఈఈ ప్రతాప్, డీఈఈ ప్రభాకర్‌తో మాట్లాడారు. వీలైనంత త్వరగా పనులు పూర్తి చేసేలా చూడాలని వారికి సూచించారు. గుత్తేదారుపై మరింత ఒత్తిడి తీసుకువచ్చి పూర్తి చేసేందుకు కృషి చేస్తామని వారు ఎమ్మెల్యేకు వివరించారు. కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు వెంకటేష్, అశోక్, సదర్ యూసుఫ్, సర్వర్, ఆంజనేయులు, సదార్ మౌలి సాహెబ్, చిన్న నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

18న మండల సమావేశం

పరిగి, న్యూస్‌టుడే: మండల సర్వసభ్య సమావేశం ఈనెల 18న జరగనునున్నట్లు మండల అభివృద్ధి అధికారి కె.విజయప్ప ఒక ప్రకటనలో తెలిపారు. మండలాధ్యక్షురాలు జ్యోతి అధ్యక్షతన ఉదయం 11 గంటలకు జరుగుతుందని పేర్కొన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

తహసీల్దార్‌కు వినతి

కోట్‌పల్లి: మండల కేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద తాగునీటి కోసం ఇటీవల నిర్మించిన ట్యాంకును ఆన్‌ఆఫ్ సౌకర్యం లేకపోవడంతో నీరంతా వృథాగా పోతోందని వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో తమ దుకాణాల ముందు బురదమయంగా మారుతోందని, ట్యాంకునకు ఆన్ ఆఫ్ సౌకర్యం ఏర్పాటు చేయాలని తహసీల్దార్ బుచ్చన్నకు వినతిపత్రాన్ని అందజేశారు. దీంతో తహసీల్దార్ గ్రామ సర్పంచి నిర్మలతో చరవాణి ద్వారా మాట్లాడారు. ట్యాంకునకు ఆన్‌ఆఫ్ సౌకర్యం కల్పించి సమస్యను పరిష్కరించాలని కోరగా.. సమస్య పరిష్కరిస్తామని సర్పంచి తెలిపారు.

శబరిమలైకి బయలుదేరిన అయ్యప్ప భక్తులు



పూజల్లో పాల్గొన్న అయ్యప్ప భక్తులు

పూడూరు: మండల పరిధిలోని ఎన్కెపల్లి హనుమాన్ మందిరం సన్నిధానంలో ఉంటూ దీక్ష చేపట్టిన 30 మంది సభ్యులు గల అయ్యప్ప స్వాముల భక్తుల బృందం బుధవారం ప్రత్యేక వాహనాల్లో షబరిమలైకి బయలుదేరి వెళ్లారు. ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఇరుముడులు కట్టుకుని పయనమయ్యారు. వారివారి బంధువులు స్థానికులు పెద్దఎత్తున తరలివచ్చి వారికి వీడ్కోలు పలికారు. వచ్చిన వారికి సాములచే అన్నదానం జరిగింది. కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ సభ్యులు సురేందర్, ఉప సర్పంచి నరేందర్ ఎస్సై అంజనేయిలు ఉన్నారు.

కుల వృత్తులకు ప్రోత్సాహం

పూడూరు: ప్రభుత్వం కుల వృత్తులను ఎంతగానో ప్రోత్సహిస్తుందని తిర్మలాపూర్ మాజీ సర్పంచి శ్రీనివాస్ పేర్కొన్నారు. మండల పరిధిలోని రాకంచర్లలో ఆయన మాట్లాడారు. కురుమ, గొల్లలకు గొర్రెల పంపిణీతో ఆర్థికంగా ఎదిగేందుకు ఆస్కారం ఉందని చెప్పారు. కల్లు వృత్తిని నమ్ముకున్న కుటుంబాలను ఆదుకునేందుకు ఉపాధిహామీ పథకం ద్వారా ఈత వనాలను పెంపొందిస్తోందని గుర్తు చేశారు. సంక్షేమ పథకాలను అందిస్తున్నారని సూచించారు.

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న శివకుమార్ తదితరులు

పూడూరు, న్యూస్ టుడే: ఉపాధ్యాయుల సమస్యల సాధనలో పీఆర్టీయూ ఎంతో కృషి చేస్తుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు శివకుమార్, ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డిలు పేర్కొన్నారు. పూడూరు మండలం మన్నెగూడ, రాకంచర్ల, పూడూరు తదితర గ్రామాల్లోని పాఠశాలల్లో బుధవారం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం మన్నెగూడలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పాఠశాలల్లో విద్యార్థులకు కావలసిన మౌలిక సదుపాయాల కల్పనతో పాటు విద్యారంగం అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. సమస్యల పరిష్కారం కోసం ముఖ్య మంత్రి సొంత నియోజకవర్గం గజ్వేల్‌లో ఈనెల 7న నిర్వహించే ఆయుత ధర్మదీక్షను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అమర్‌నాథ్, రాఘవేందర్‌రెడ్డి సంఘం నాయకులు రాములు, అంజిలయ్య, మహేందర్‌రెడ్డి, నజీమొద్దీన్, లక్ష్మీ నారాయణ, జహంగీర్, మహేందర్, బాల్‌రాజ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రత్న ఉన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి


రోడ్డుపనులు ప్రారంభిస్తున్న శంకరాచారి

మిట్టకంకల్ (పూడూరు): తన పరిధిలోని గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు తనవంతు కృషి చేస్తున్నామని సర్పంచి శంకరాచారి పేర్కొన్నారు. మండల పరిధిలోని కడ్మూరు గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామం మిట్టకంకల్‌లో వీధిలో చేపట్టిన సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ 14వ ఆర్థిక సంఘం నిధులతో సుమారు 1.50 లక్షల వ్యయంతో సిమెంట్ రోడ్డుపనులు చేపట్టినట్లు చెప్పారు. విడతల వారీగా అన్ని గ్రామాల్లో కూడా సౌకర్యాలు కల్పించనున్నామన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచి భీంభరత్ వార్డు సభ్యులు సురేశ్ తదితరులున్నారు.

దాడికి పాల్పడిన వారిని శిక్షించాలి

కవాడిగూడ: ముంబయిలో మహార్‌ల ర్యాలీపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని పలువురు దళిత సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేశారు. బుధవారం ట్యాంక్‌బండ్‌పై అంబేడ్కర్ విగ్రహం ముందు పలువురు దళిత సంఘాల ప్రతినిధులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా తెలంగాణ అధ్యక్షుడు శివనాగేశ్వరరావు మాట్లాడుతూ 200 ఏళ్ల క్రితం పీష్వాలు, మహార్ వర్గాల మధ్య జరిగిన పోరాటాలను గుర్తుచేసుకుంటూ ఏటా ముంబయిలో మహార్ సామాజికవర్గ ప్రజలు ర్యాలీ నిర్వహిస్తుంటారని తెలిపారు. ఈ ఏడాది కూడా మహార్ ప్రజలు ర్యాలీ నిర్వహించగా దుండగులు దాడికి పాల్పడగా ఒకరు మరణించారని పేర్కొన్నారు. దీనికి నిరసనగా మహారాష్ట్రలో బుధవారం బంద్ పాటిస్తున్నారని చెప్పారు. మహారాష్ట్రలో జరుగుతున్న బంద్‌కు తెలంగాణలోని దళిత సంఘాలు మద్దతుగా ధర్నా నిర్వహించినట్లు వివరించారు.

CLASSIFIEDS

BIRTHDAY GREETINGS



POULTRY

నిన్నటిరోజు NECC, హైదరాబాద్ జోన్ 100 కోడిగుడ్ల ఫారంగేటు ధర రూ॥ 383/- చిల్లర ధర రూ॥ 4.45 ఫోన్: 23240329, కల్‌బర్డ్ ధర రూ॥ 50/-per KG, ఫర్‌బర్డ్ ఫోన్: 9000371404.

WANTED DEALERS/AGENTS

ప్రముఖ టెలిమార్కెటింగ్ కొరకు డీలర్స్ డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. Franchise కొరకు సంప్రదించండి. 8142657223, 040 38163916.

BUSINESS OFFER

హైడ్రాలిక్ ఫుల్లీ ఆటోమెటిక్ ప్లాస్టిక్ ఇంజక్షన్ మౌల్డింగ్ మెషిన్లు, రా మెటీరియల్ సప్లై చేసి తయారైన ప్రొడక్టు కొంటాం. 5 సం॥ బై బ్యాక్ అగ్రిమెంట్, రో॥ అధిక ఆదాయం. బాలాజీ ఎం॥ప్రై॥. ✆ 97032 39609.

హోల్‌సేల్ వస్త్రవ్యాపారులకు మావద్ద ఆల్ శారీస్, డ్రస్‌మెటీరియల్స్, షూటింగ్ షర్టింగ్స్ మ్యాన్‌ఫ్యాక్చరింగ్ కాస్ట్‌కు లభించును. Hyd: 7095930991/ 9121017798/ E/G ద్వారపూడి: 7337530469

ప్లాస్టిక్ ఇంజక్షన్ మౌల్డింగ్ మేన్యువల్ మెషిన్లు. రా మెటీరియల్ సప్లై చేసి తయారైన ప్రొడక్ట్ కొంటాం, 5 సం॥ బై బ్యాక్ అగ్రిమెంట్, నె॥ 20 వేలు పైగా ఆదాయం. (నో ఛార్జెస్), R.J. ఎం॥ప్రై॥ - 82978 55042.

థర్మాకోల్ & పేపర్‌ప్లేట్స్, టీ కప్స్, అగరబత్తి తయారీ మెషిన్లు & రా మెటీరియల్ కలవు. నె॥ 20 వేలు ఆ॥, బై బ్యాక్ అగ్రిమెంట్, (నో ఛార్జెస్). స్కై ఇంజినీరింగ్, ఉప్పల్, Hyd - 95738 47145.

AYURVEDIC

పురుషులకు మాత్రమే! ఆదివాసులు పూర్వకాలము నుండి అద్భుత వనమూలికల దివ్య ఔషదం నరాలకు శక్తి కలిగించి ధృఢత్వాన్ని పెంచగలదు. వయస్సు పైబడినవారు సైతం వాడవచ్చును. 9989274075, 9030102200

PLOT FOR SALE

కేవలం రూ: 2,99,000/- లకే 150 చ॥గ॥ ఇంటిస్థలం శ్రీగంధం, మలబార్, వేప, ఎర్రచందనం ప్లాంటేషన్‌తో (రామోజీఫిల్మ్‌సిటీ) చౌటుప్పల్ టౌన్‌లో 9948078062, 9989832727

కృష్ణాజిల్లా, గన్నవరం గరల్స్ హైస్కూల్ దగ్గరలో 10 సెంట్లు ఇళ్ళస్థలము (నార్త్ ఈస్ట్ కార్నర్ బిట్) అమ్మబడును. నో బ్రోకర్స్. ప్లీజ్ సంప్రదించండి: 93475 08464.

JOBS

A Reputed Cafe And Bistro In Manikonda, Is Looking For Cooks, Asst Cooks, Captains, And Stewards. Contact: 8374918800.

Req Civil Eng(JR/SR) with 2 to 15 yrs Exp To work in Railway BGLINE Project. ✆ 82973 13335. E-mail:irpinfratech@yahoo.in.

హైదరాబాద్‌లోని ఇళ్ళల్లో 24 గం.లు వృద్ధులకు సేవచేయడాన్కి, పిల్లలను చూస్కోవడాన్కి 100 మంది ఆడ/మగవారు కావలెను. జీతం:10 వేలు. భోజనం+వసతి ఫ్రీ. ✆ 7032025222

పెద్దవారికి సేవచేయుటకు ఇంటిపని, వంట పనిచేయుటకు స్త్రీలు కావలెను. రూమ్+భోజనం+వసతి కల్పించబడును. జీతం 10-11 వేలు, Hyd. సంప్ర: 72860 26405, 94914 70610.

ప్లంబర్ / RO ప్యూరిఫైర్ టెక్నిషియన్, హెల్పర్లు ఉప్పల్ డిపో వద్ద ఉన్న మా కంపెని కొరకు కావలెను. సంప్రదించండి. ✆ 9505000208/ (10AM to 5PM)

మాదాపూర్‌లో గల బ్రాండెడ్ Cloth (ఫాబ్రిక్) షోరూంలో అనుభవం గల సేల్స్‌మెన్ లేదా సేల్స్‌గర్ల్స్ కావలెను. మంచిజీతము+ ఇతర ఇన్సెంటివ్స్ కలవు. Ph: 8790100446

షిర్డిసాయి వృద్ధుల ఆశ్రమములో పనిచేయుటకు లేడి ఆఫీస్ అసిస్టెంట్స్, లేడి వంటమనుషులు, లేడి కేర్‌టేకర్స్, నర్సులు, అయాలు, భార్యభర్తలు కావలెను. ✆ 9246585901 / 9391036931

మునగనూర్ గ్రా॥ హయత్‌నగర్ (మం॥)లోని బార్ & రెస్టారెంట్‌లో పనిచేయుటకు వెయిటర్స్, సెక్యూరిటీగార్డ్ & స్వీపర్స్ కావలెను. ✆ 9866635111/ 9948664777

WANTED JOB

శుభకార్యములు/ అపకార్యములు చేయుటకు పురోహితులు కావలెను. 7995506387.

MARKETING / SALES

Jayalakshmi Motors. SML ISUZU Authorised Dealer Wanted Minimum 3 years Exp. "Marketing Executives" @ Hyderabad, Ranga Reddy & Medak Districts. Q: Any Degree & Above Send Your Resume to E-Mail: info@jayalakshmimotors.com ✆ 040-64586969

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

అనుమతి లేని వెంచర్లు!

పట్టించుకోని యంత్రాంగం • కొనుగోలుదారులకు సమకూరని సౌకర్యాలు

న్యూస్‌టుడే, తాండూరుగ్రామీణ

నిబంధనలకు విరుద్ధంగా వెంచర్లు ఏర్పాటు చేస్తున్నారు. పంచాయతీలు, జిల్లా టౌన్ ప్లానింగ్(డీటీసీ)ల అనుమతి లేకుండా హద్దురాళ్లు పాతేస్తున్నారు. ప్రభుత్వానికి చెల్లించాల్సిన రుసుముకు ఎగనామం పెడుతున్నారు. కనీస సదుపాయాలను కల్పించకుండా కొనుగోలుదారులను మభ్యపెడుతున్నారు. స్థల విక్రయాలు కాగానే మాయమవుతున్నారు. అనంతరం సౌకర్యాలు కల్పించాలంటూ కొనుగోలుదారులు కార్యాలయాల చుట్టు తిరుగుతున్నారు.

వికారాబాద్ జిల్లాలో 18 మండలాలుండగా, ప్రధాన పట్టణం తాండూరు రెవెన్యూ డివిజన్‌గా ఆవిర్భవించింది. దీంతో జిల్లా కేంద్రం వికారాబాద్, తాండూరు పరిసరాలతోపాటు మండల కేంద్రాల్లో భూములకు అమాంతం డిమాండ్ పెరిగింది. భవిష్యత్తులో భూముల ధరలు మరింత పెరిగే అవకాశముందని భావిస్తున్న ఉద్యోగులు, వ్యాపారులు స్థలాల కొనుగోలుకు ఆసక్తి కనబరుస్తున్నారు. ఇక్కడి ప్రాంతంలో సిమెంటు కర్మాగారాలు, నాపరాయి గనులు, పరిశ్రమలు ఉండడంతో వివిధ జిల్లాలు, పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చిన వారు ఇరవైవేలకుపైగా నివాసముంటున్నారు. వీరిలో కొంత మంది సొంతింటి కల నెరవేర్చుకునేందుకు ఉత్సాహం కనబరుస్తున్నారు. దీన్ని ఆసరాగా చేసుకుంటున్న స్థిరాస్తి వ్యాపారులు కొందరు ఇటీవల వ్యవసాయ భూములను కొనుగోలుచేసి, నిబంధనలను పాటించకుండా హద్దురాళ్లు పాతేస్తున్నారు. దర్జాగా స్థలాలను చదును చేయించి ఇళ్ల స్థలాలుగా విక్రయాలు కానిచ్చేస్తున్నారు.

పంచాయతీల ఆదాయానికి గండి..

వెంచర్‌లు ఏర్పాటు చేస్తున్న వారు పంచాయతీలకు, జిల్లా టౌన్ ప్లానింగ్‌కు జమ చేయాల్సిన మొత్తాన్ని కొందరు చెల్లించడం లేదు. వెంచర్ చేసిన భూమి ధరలో పదిశాతం మొత్తాన్ని పంచాయతీకి జమ చేయాల్సి ఉంటుంది. ఎకరాలోపు స్థలంలో వెంచర్ ఏర్పాటు చేస్తే పంచాయతీ అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. అంతకంటె ఎక్కువ స్థలంలో వెంచర్‌లు చేస్తే జిల్లా టౌన్ ప్లానింగ్(డీటీసీ) అనుమతులు పొందాల్సి ఉంది. దీంతోపాటు ముఖ్యంగా వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా రెవెన్యూ అధికారుల ద్వారా బదలాయింపు చేయించాల్సి ఉంటుంది. ప్రస్తుతం వెంచర్‌లు చేస్తున్న వారు ఇవేమి పట్టించుకోకుండా కేవలం రైతుల నుంచి భూములు కొనుగోలు చేస్తు 100చదరపు గజాల నుంచి 500చదరపు గజాల చొప్పున స్థలాలను విభజిస్తు హద్దు రాళ్లను పాతిస్తున్నారు. ఆ తర్వాత ఇళ్ల స్థలాలుగా విక్రయిస్తున్నారు.

కన్పించని మౌలిక సదుపాయాలు

వెంచర్‌లలో కొనుగోలుదారుల సౌకర్యార్థం నిబంధనల ప్రకారం ముప్పై ఫీట్లతో అంతర్గత రహదారులను నిర్మింపజేయాలి. మురుగు వెళ్లేందుకు



గౌతాపూర్ శ్రీనివాస్ కాలనీ పక్కన



గోపన్‌పల్లిలో అనుమతుల్లేకుండా ఏర్పాటైన వెంచర్

డ్రైనేజీ నిర్మింపజేయాలి. విద్యుత్ సదుపాయం కల్పించాలి. ఉద్యానం, ఆలయం, తాగునీటి ట్యాంకు, విద్యుత్ నియంత్రికల ఏర్పాటు వంటి అవసరాలకు వినియోగించేందుకు వెంచర్‌లోని పదిశాతం ఖాళీ స్థలాన్ని పంచాయతీ పేరిట రిజిస్ట్రేషన్ చేయించాల్సి ఉంది.

* తాండూరు మండలం గోపన్‌పల్లిలో పంచాయతీకి పైసా చెల్లించకుండానే నేల చదును చేయించి అమ్మకాలకు ఒప్పందం చేశారు. ఎలాంటి సదుపాయాల్ని కల్పించకుండా చదరపుగజానికి రూ.900 నుంచి రూ.1,100 ధర నిర్ణయించి విక్రయాలకు ఒప్పందాలు చేశారు.

*గౌతాపూర్ శ్రీనివాస్‌కాలనీ పక్కనే ఏకంగా ఆరు ఎకరాలకుపైగా స్థలంలో వెంచర్ ఏర్పాటు చేశారు. ఈ మధ్యే కొలతలు నిర్వహించి హద్దు రాళ్లుసైతం పాతించి విక్రయాలకు సిద్ధం చేశారు.

*బషీరాబాద్‌లో నేరుగా తహసీల్దారు కార్యాలయం ముందే వెంచర్ ఏర్పాటు చేశారు. అనుమతుల విషయమై సర్పంచి, పంచాయతీ కార్యదర్శి ప్రయత్నించినప్పటికి స్థిరాస్తి వ్యాపారులు పట్టించుకోలేదు. దీంతో జిల్లా పంచాయతీ అధికారికి ఫిర్యాదు చేసేందుకు సన్నద్ధమయ్యారు.

* వెంచర్ చేసినప్పుడు నోరుమెదపని అధికారులు ఆ తర్వాత కొనుగోలుదారులు నిర్మాణాలకు అనుమతుల గురించి వెళ్తే నిరాకరిస్తున్నారు. ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకున్న వారికి విద్యుత్ సర్వీసు ద్వారా కనెక్షన్ పొందేందుకు, ఆర్థిక అవసరాలకు బ్యాంకు రుణాలు పొందాలన్నప్పటికి పంచాయతీ అనుమతులు లేనికారణంగా కొనుగోలుదారులు ఇబ్బందులకు గురికావాల్సి వస్తోంది.

* మరోవైపు వెంచర్‌లలో స్థిరాస్తి వ్యాపారులు ఎలాంటి రదారులు, మురుగుకాల్వలు, విద్యుత్ నియంత్రికలు ఏర్పాటు చేయకుండా విక్రయించి జారుకుంటున్నారు. ఆ తర్వాత కొనుగోలుదారులు సౌకర్యాలు కల్పించాలంటూ సంబంధిత గ్రామపంచాయతీ కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోంది.

పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటాం: ఆనందం, గిర్దావర్

వ్యవసాయేతర భూమిగా బదలాయింపు చేసేందుకు ఎలాంటి దరఖాస్తులు రాలేదు. వ్యవసాయ భూముల్లో వెంచర్‌లను తహసీల్దారుతోకలిసి పరిశీలిస్తాం. వ్యవసాయేతర భూమిగా మార్చకుండా ఏర్పాటు చేసిన వెంచర్‌లను తొలగింపజేస్తాం. హద్దురాళ్లు ఏర్పాటు చేయించిన వారిపై చర్యలకు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం.

అనుమతులు పొందలేదు: జగన్మోహన్‌రావు, ఎంపీడీఓ, తాండూరు

ఇళ్ల స్థలాల ఏర్పాటుకు ఇటీవల ఎలాంటి అనుమతులు ఇవ్వలేదు. గౌతాపూర్ పరిధిలో ఏర్పాటుచేసిన వెంచర్‌ల విషయం మా దృష్టికి రాలేదు. కార్యదర్శితో వెళ్లి పరిశీలిస్తాం. సౌకర్యాలు కల్పించకుండా, అనుమతులు పొందకుండా ఏర్పాటు చేసిన వెంచర్‌ను తొలగింపజేస్తాం. కొనుగోలుదారులు అన్ని అనుమతుల దస్త్రాలను పరిశీలించాకే నిర్ణయం తీసుకోవాలి. ఇళ్ల స్థలాల ప్రదేశంలో అన్నిమౌలిక సదుపాయాల్ని పరిశీలించాలి.

6 నుంచి యోగా డిప్లొమో కోర్సు ప్రారంభం

అబ్దుల్లాపూర్‌మెట్, న్యూస్‌టుడే: యోగా ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలను ఆశించే యువత కోసం శ్రీనగర్ కాలనీలోని కపిల మహర్షి యోగాధ్యయన సంస్థ ఈ నెల 6వ తేదీ నుంచి యోగా టీచర్ డిప్లొమో కోర్సును ప్రారంభిస్తున్నట్లు కేంద్రం డైరక్టర్ సి.వి.రావు తెలిపారు. అనాటమీ, న్యూట్రిషన్, ఆయుష్, యోగా చికిత్స తదితర అంశాలు నేర్పించే ఈ కోర్సులలో చేరాలనుకొనే వారికి ప్రవేశ అర్హత ఇంటర్మీడియట్ అని తెలిపారు. బీద విద్యార్థులకు ఉచిత శిక్షణ ఉంటుందన్నారు. వివరాలకు చరవాణి నం.98499 77607 లో సంప్రదించాలని సూచించారు.

ఎఫ్‌ట్యాప్సీలో 'జీఎస్టీ కంప్లీయన్సెస్' సర్టిఫికెట్ కోర్సు 5నుంచి..

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల పారిశ్రామిక, ఆర్థిక, వాణిజ్య సంఘాల సమాఖ్య (ఎఫ్‌ట్యాప్సీ) ఆధ్వర్యంలో 'జీఎస్టీ కంప్లియన్సెస్' అంశంపై సర్టిఫికెట్ కోర్సును ఈనెల 5 నుంచి ప్రారంభిస్తున్నారు. జీఎస్టీతో వ్యాపారులు, సిబ్బంది, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడం, కేంద్ర, రాష్ట్రాల జీఎస్టీల లెక్కింపు, నమోదు, చెల్లింపు, సాంకేతిక సమస్యలపై శిక్షణ ఇవ్వనున్నట్లు ఎఫ్‌ట్యాప్సీ సహాయ సంచాలకురాలు ఎన్.వి.ఎస్.లక్ష్మి తెలిపారు. శిక్షణా కార్యక్రమంలో పాల్గొనాలనే ఆసక్తి గలవారు 8008804529 నెంబరు ద్వారా తమ పేర్లు నమోదు చేసుకోవాలకని సూచించారు.

ఏనుగుల సఫారీ ఎన్‌క్లోజర్ ఆధునికీకరణ

జూ పార్క్‌లో ప్రత్యేక కొలను..

చార్మినార్: నెహ్రూ జూపార్కులోని ఏనుగుల సఫారీలోని ఎన్‌క్లోజర్‌ను ఆధునికీకరించారు. అసోంకు చెందిన కళాకారులతో ఏనుగుల ఎన్‌క్లోజర్ నైట్‌హోంను అందమైన బొమ్మలతో ముస్తాబు చేశారు. ముఖ్యంగా ఏనుగుల జలకాలాటలకు నీటిని వెదజల్లే కొలనును సిద్ధం చేశారు. జూలో ప్రస్తుతం ఆరు ఏనుగులు ఉన్నాయి. వీటిలో ఆశ(75)అనే ఆడ ఏనుగు జూ ప్రారంభమైనప్పటి నుంచి ఉంది. ఆడ ఏనుగులు రాణి(45), జమున (40), వనజ(53) ఉన్నాయి. ఏడాదిన్నర క్రితం శంషాబాద్ సర్కస్ నుంచి స్వాధీనం చేసుకొని జూకు తరలించిన సీత (32) తక్కువ వయస్సు కలిగిన ఆడ ఏనుగు. ఈ ఏనుగుతో జూలోని విజయ్(42)అనే మగ ఏనుగును జతకలపాలని జూ అధికారులు భావిస్తున్నారు. జలకాలాటలలోనే ఏనుగులు జతకలుస్తాయన్నారు. త్వరలో విజయ్, సీత ఏనుగులను జలకాలాటల కోసం కొత్తగా ఏర్పాటు చేసిన కొలనుకు పంపిస్తామని జూ వెటర్నరీ అసిస్టెంట్ డైరక్టర్ డాక్టర్ ఎం.ఎ.హకీం వివరించారు. ఈ ఏనుగు జతతో పాటు మిగితా ఏనుగులు కూడా జలకాలాటలకు ఇష్టపడతాయన్నారు.

టికెట్లు నమిలిన విద్యార్థులు

దోమ: పరిగి వయా దోమ మీదుగా వెళ్లే బస్సు ఉదయం, సాయంత్రం రెండు ట్రిప్పులు తిరుగుతుంది. ఉదయం ట్రిప్పులో హన్మాపూర్ మండలం నాయినోనిపల్లి నుంచి మహబూబ్‌నగర్ వరకు ఒకరికి ఛార్జి రూ.11. ఇద్దరు కళాశాల విద్యార్థులు రూ.22 చెల్లించి తీసుకున్న టికెట్లు నోట్లో పెట్టుకుని బాగా నమిలారు. తీరా మహబూబ్‌నగర్ డిపోలో చెకింగ్ చేశారు. ఇద్దరి టికెట్ ఎక్కడని కండక్టర్‌ను ప్రశ్నించారు. విద్యార్థులు నమిలిన టికెట్‌ను పరిశీలించగా అందులో ఏమీ కనిపించలేదు. అందరికీ టికెట్లు ఇచ్చానని చెప్పినా నమ్మకం కుదరని అధికారులు సదరు కండక్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. టికెట్ ప్రింట్ రికార్డును పరిశీలించగా ఇచ్చినట్లు నమోదై ఉంది. దీంతో విద్యార్థులకు రూ.100 జరిమానా విధించి చీవాట్లు పెట్టారు. టికెట్లు తిన్నందున పరిశీలించి నిజం నిర్ధారణ చేసుకునేందుకు గంటపైగా ఆలస్యం జరిగింది. దారిలో టిప్పర్ పంక్చర్ కావడంతో రెండు గంటలు ఇలా మూడు గంటల ఆలస్యంతో ఇటు ప్రయాణికులకు, అటు కండక్టర్, డ్రైవర్‌కు ఇబ్బందులు తప్పలేదు.

తప్పిపోయి రైల్లో వచ్చిన బాలుడు చైల్డ్‌లైన్‌కు అప్పగింత



తప్పిపోయి వచ్చిన బాలుడిని చేరదీసిన రైల్వే పోలీసులు

తాండూరు పట్టణం, న్యూస్‌టుడే: ఎక్కడి నుంచి వచ్చాడో ఎవరో తెలియదు. తప్పి పోయి రైల్లో వచ్చిన ఓ బాలుడిని తాండూరు రైల్వే పోలీసులు చేరదీసి చైల్డ్‌లైన్ ప్రతినిధులకు అప్పగించారు. బాలుడికి సంబంధించిన వివరాలు రైల్వే కానిస్టేబుల్ సాయప్ప తెలిపిన ప్రకారం.. బుధవారం సాయంత్రం స్టేషన్‌లో గస్తీ నిర్వహిస్తున్న తనకు 8 ఏళ్ల బాలుడు ప్లాట్‌ఫారం మీద కనిపించాడు. అదే సమయంలో హైదరాబాద్ నుంచి ముంబయి వెళ్లే ఎల్టీటీ రైలు వచ్చింది. రైలు వెళ్లిపోయినా బాలుడు వెళ్లకపోవడంతో అనుమానం వచ్చి అతన్ని విచారించాడు. తన అన్న పుణీత్ కర్ణాటక రాష్ట్రం బళ్లారిలో చదువుకుంటున్నాడని అక్కడికి వెళ్లడానికి రైలెక్కి, ఇక్కడ దిగానని బాలుడు చెప్పాడు. తన పేరు రఘు అని, తండ్రి పేరు మల్లికార్జున్, తల్లి పేరు సునీత అని చెప్పాడు. మిగతా వివరాలు తనకు తెలియవన్నాడు. బాలుడు హిందీ, కన్నడ భాషల్లో మాట్లాడుతున్నాడు. ఈ విషయాన్ని కానిస్టేబుల్ చైల్డ్‌లైన్ ప్రతినిధులకు తెలియజేయడంతో వారు స్టేషన్‌కు వచ్చి బాలుడిని తీసుకుని వెళ్లి పట్టణంలోని శిశు గృహలో అప్పజెప్పారు.

వరుస చోరీలతో బెంబేలు

మర్పల్లి, న్యూస్‌టుడే: గుర్తు తెలియని వ్యక్తులు వ్యవసాయ బోరు మోటార్లను చోరీ చేస్తుండడంతో రైతులు భయాందోళన చెందుతున్నారు. మండలంలోని పంచలింగాల్, పట్లూర్, బిల్‌కల్ గ్రామాల్లోని వ్యవసాయ పొలాల్లో అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు బోరు మోటార్లు, విద్యుత్తు తీగలు, మిషన్ భగీరథ ఇనుప చువ్వలను చోరీ చేసి సొమ్ము చేసుకుంటున్నారు. రెండు రోజుల క్రితం పట్లూర్ గ్రామానికి చెందిన నిర్లి ప్రభాకర్ వ్యవసాయ పొలంలో రూ.30 వేలు విలువ చేసే బోరు మోటారు, విద్యుత్తు తీగలు, సమీప పొలంలోని శాంతమ్మ అనే రైతు పొలంలో రూ.15 వేలు విలువ చేసే బోరు మోటారు, పంచలింగాల్ గ్రామానికి చెందిన పలువురి రైతుల పొలాల్లో విద్యుత్తు తీగలు, స్టార్టర్లు చోరీలకు గురయ్యాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బిల్‌కల్ గ్రామంలో కూడా ఇద్దరి రైతుల పొలాల్లో రెండు బోరు మోటార్లు చోరీకి గురయ్యాయి. రెండు, మూడు రోజుల వ్యవధిలోనే సుమారు లక్ష రూపాయలు విలువ చేసే బోరు మోటార్లు చోరీ చేశారు. వరుస చోరీలతో ఆయా గ్రామాలకు చెందిన రైతులు పోలీసులకు ఫిర్యాదు చేయగా సంఘటన స్థలానికి వచ్చి పంచనామా నిర్వహించారు. కానీ కేసు నమోదు చేయలేదని రైతులు వాపోతున్నారు. ఈ విషయం పోలీసులతో అడగగా.. దర్యాప్తు చేస్తున్నామని, ఇంకా కేసు నమోదు చేయలేదని తెలిపారు.

సైబర్ నేరాలపై యువాస్త్రం

(మొదటిపేజీ తరువాయి) చోటు చేసుకున్నప్పుడు రాజధాని నగరానికి పరుగులు పెట్టాల్సి వస్తోంది. ఈ సమస్యను తీర్చడానికి గ్రేటర్ హైదరాబాద్ తరహాలో ఒక సైబర్ ఠాణాను ఏర్పాటు చేయాలని జిల్లా పోలీసు అధికారులు నిర్ణయించారు.

ఇప్పటికే మొదలైన ప్రక్రియ

జిల్లా పోలీసు కార్యాలయం ఆవరణలో సమావేశం గది పైఅంతస్తులో సైబర్ ఠాణా ఏర్పాటుకు అవసరమైన పనులు చురుగ్గా సాగుతున్నాయి. జిల్లాలో ఎవరైనా సైబర్ నేరం జరిగితే స్థానిక పోలీసులు వారిని హైదరాబాద్‌లోని సైబర్ క్రైం విభాగాన్ని సంప్రదించాల్సిందిగా సూచిస్తున్నారు. ఇక్కడే ప్రత్యేక ఠాణా ఏర్పాటైతే వారి సమస్యలు తీరతాయి. సైబర్ ఠాణాలో పనిచేయడానికి సిద్ధంగా ఉండాలంటూ ఇప్పటికే కొందరు యువ ఎస్‌ఐలకు, రక్షక భటులకు సూచనప్రాయంగా సమాచారం సైతం అందించారు. ప్రధానంగా ఇంజినీరింగ్, కంప్యూటర్ సైన్స్ పూర్తి చేసిన 2015 బ్యాచ్ వారి వివరాలు సేకరిస్తున్నారు. వీరిని ఎంపిక చేశాక హైదరాబాద్‌లో కొన్ని రోజులపాటు శిక్షణ ఇస్తారు. అనంతరం సైబర్ ఠాణాకు బదిలీ చేయనున్నారు. డీఎస్పీ, సీఐ, ఎస్ఐ, కానిస్టేబుళ్లు ఈ విభాగంలో విధులు నిర్వహించనున్నారు.

ముస్లింల సంక్షేమానికి పెద్దపీట

(మొదటిపేజీ తరువాయి) ఉప ముఖ్యమంత్రి వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రజలందరికీ తప్పకుండా అందేలా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్క ప్రజాప్రతినిధిపై ఉందన్నారు. కార్యక్రమంలో ముస్లిం వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ సలీం, ఎమ్మెల్సీ నరేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి, సర్పంచి వెంకట్‌రెడ్డి, ఉప సర్పంచి గౌసన్, మధుసూదన్ యాదవ్, తెరాస, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

క్రమబద్ధీక'రణం'!

ఖజానాలోనే రూ.25కోట్లు ● దరఖాస్తుల తిరస్కరణ.. రుసుం తిరిగి చెల్లించని వైనం

బాధితుల ఆందోళన

ఈనాడు-హైదరాబాద్

స్థలాల క్రమబద్ధీకరణ కోసం ప్రజలు చెల్లించిన సొమ్ము రూ.25కోట్లు ఖజానాలోనే మూలుగుతోంది. సొమ్ము తమకు ఎప్పుడు ఇస్తారా అని.. బాధితులు ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం హైదరాబాద్ మహానగరంలో దాదాపు రెండేళ్ల కిందట ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణ కార్యక్రమం చేపట్టిన విషయం తెలిసిందే. పేదల వద్ద ఉన్న 125గజాలలోపు స్థలాన్ని జీఓ 58కింద ఉచితంగా క్రమబద్ధీకరించారు. అయితే ఇంత కంటే ఎక్కువ ప్రభుత్వ స్థలంలో ఇల్లు కట్టుకొని నివాసం ఉంటున్న వారి కోసం జీఓ 59 విడుదల చేసింది. దీనిలో భాగంగా డబ్బులు కట్టి నివాసం ఉండేవారు సదరు స్థలాలను క్రమబద్ధీకరించుకోవాలి. మార్కెట్ విలువ ప్రకారం స్థలం విలువను లెక్కగట్టి ఆ సొమ్మును నాలుగు విడతల్లో చెల్లించేలా జీఓ 59లో పేర్కొన్నారు. అయితే దరఖాస్తుదారులు అనేక మంది తమ దరఖాస్తుతోపాటు 25శాతం సొమ్మును కూడా వెంటనే చెల్లించారు.

క్రమబద్ధీకరణకు దూరం: దరఖాస్తు చేసుకున్నవారిలో కొందరి దరఖాస్తులను వివిధ కారణాల వల్ల తిరస్కరించారు. రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయి పరిశీలనలకు వెళ్లినప్పుడు దరఖాస్తుదారులు క్రమబద్ధీకరించమని కోరిన స్థలాలు నిబంధనలకు అనుకూలంగా లేవని తేలింది. నగర శివారుల్లో ప్రత్యేకంగా రాజేంద్రనగర్, ఇబ్రహీంపట్నం, కందుకూరు, చేవెళ్ల తదితర ప్రాంతాల్లో వచ్చిన దరఖాస్తులు అనేకం నిబంధనలకు విరుద్ధంగా ఉన్నట్లు అధికారుల పరిశీలనలో తేలింది. ఇందులో కొందరు లేఅవుట్లలోని సామాజిక స్థలాల్లో ఇళ్లు కట్టుకోవడం.. మరికొందరు చెరువుల స్థలాల్లో నివాసాలు ఏర్పరుచుకోవడం.. తదితర విషయాలు వెలుగుచూశాయి. దీంతో అధికారులు ఆయా స్థలాలను క్రమబద్ధీకరణ దరఖాస్తులను తిరస్కరించారు.

తిరస్కరణ ఇలా.. క్రమబద్ధీకరణ కోసం మొత్తం సుమారు 3700 దరఖాస్తులు వచ్చాయి. అందులో అధికారులు 1670 తిరస్కరించారు. రాజేంద్రనగర్ మండల పరిధిలో సుమారు 1287 దరఖాస్తుల్లో 681 తిరస్కరణకు గురయ్యాయి. కందుకూరు ప్రాంతంలో 732 మంది తమ స్థలాలు క్రమబద్ధీకరించాలని కోరితే ఇందులో 337మంది దరఖాస్తులు అనర్హమైనవని గుర్తించి పక్కన పెట్టేశారు. వివిధ మండలాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. అయితే ఈ దరఖాస్తుదారులు తమ నివాస స్థలాల క్రమబద్ధీకరణ కోసం చెల్లించిన తొలి విడత వాయిదా సొమ్ము మాత్రం ఇంకా విడుదల కాలేదు. ఒకవైపు స్థలాలు క్రమబద్ధీకరణకు నోచుకోకపోగా.. మరోవైపు కట్టిన సొమ్ము కూడా ఖజానాలోనే ఉండిపోవడంతో బాధితులు ఆందోళన చెందుతున్నారు. ఈ విధంగా సుమారు రూ.25కోట్లు ప్రభుత్వ ఖజానాలో ఉందని సమాచారం. గతంతో రెండు మూడు సార్లు క్రమబద్ధీకరణ సొమ్ము విడుదలకు ఆదేశాలు వచ్చినా.. ఆ తరవాత వెంటనే ఖజానాపై ఆంక్షలు విధించడంతో నిధుల విడుదల సాధ్యం కాలేదు.

రాకపోకలకు రెండు గంటలపాటు అంతరాయం



టిప్పర్ పంక్చర్‌తో ఆగిన బస్సు



పక్కకు వెళ్లేందుకు వీలులేక ఆగిన బస్సు

ఊటుపల్లి (దోమ), న్యూస్‌టుడే: దారి మధ్యలో పంక్చర్ అయిన టిప్పర్‌తో రాకపోకలకు అంతరాయం కలిగింది. దీంతో ప్రయాణికులకు తిప్పలు తప్పలేదు. బుధవారం దోమ నుంచి లోడ్‌తో పరిగి వెళ్తున్న వైఎమ్మార్ టిప్పర్ దోమ మండలం ఊటుపల్లి అటవీ ప్రాంతంలో పంక్చర్‌కు గురైంది. దారి మధ్యలో ఆగి పోవడంతో ఎదురుగా వచ్చే వాహనాలకు దారిలేక అంతరాయం తప్పలేదు. పరిగి వయా దోమ మీదుగా మహబూబ్‌నగర్ వెళ్లే బస్సు రెండు గంటలు ఆలస్యంగా వెళ్లింది. పక్కకు దిగడానికి ఓ వైపు భగీరథ పైపులు, మరోవైపు గుంత ఉంది. ఇతర మార్గం గుండా పోవడానికి వీలు లేకుండా పోయింది. దీంతో కొందరు కాలినడక వెళ్లారు. . మరికొందరు బైకులపై వెళ్లారు. ఇంకొందరు ఆటోల్లో వెళ్లారు.

పదిలో ఉత్తమ ఫలితాలే లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి) పూర్తయ్యాయా? ప్రస్తుత పరిస్థితి ఏమిటి?

డీఈఓ: జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఇప్పటి వరకు సుమారు 90 శాతానికిపైగా పాఠ్యాంశాలు పూర్తయ్యాయని నివేదికల్లో పేర్కొంటున్నారు. పదిహేను రోజుల్లో మిగిలిన పాఠశాలను పూర్తిస్థాయిలో బోధించాలని ఉపాధ్యాయులకు ఆదేశాలు జారీ చేశాం. అనంతరం మరో మారు పాఠ్యాంశాల పునరుచ్ఛరణ తరగతులు ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. సంక్రాంతి సెలవులు పూర్తికాగానే తరగతులు ప్రారంభించి విద్యార్థులను సమాయత్తం చేస్తాం.

ఈనాడు: వెనుకబడిన విద్యార్థులను మెరుగు పరిచేందుకు ఎటువంటి కార్యాచరణ చేపట్టనున్నారు?

డీఈఓ: జిల్లాలో సుమారు 2,700 మంది ఉపాధ్యాయులు ఉన్నారు. వీరిలో ఉన్నత పాఠశాలల్లో విధులు నిర్వహించేవారికి ప్రత్యేక బాధ్యతలు అప్పగించాం. ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు తనవంతుగా కనీసం పది మంది పదో తరగతి విద్యార్థులను దత్తత తీసుకోవాలని నిర్ణయించాం. ప్రస్తుతం పాఠ్యాంశాలు పూర్తి చేసే పనిలో ఉపాధ్యాయులు నిమగ్నమై ఉన్నారు. ఈ ప్రక్రియ పూర్తి కాగానే తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టిసారిస్తాం. పాఠ్యాంశాలపై వారు పట్టు సాధించేలా చేసి, ఉత్తీర్ణత సాధించే విధంగా తీర్చిదిద్దుతాం.

ఈనాడు: ప్రత్యేక తరగతుల నిర్వహణకు ఎటువంటి ఏర్పాట్లు చేస్తున్నారు?

డీఈఓ: గతేడాదికంటే మెరుగైన ఫలితాలు సాధించాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నాం. దీనికి అనుగుణంగా తరగతి బోధన పద్ధతులు, సమయం కొలమానంగా పరిగణిస్తున్నాం. ఉన్న సమయం కంటే పదో తరగతి విద్యార్థులకు అదనపు సమయం కేటాయించాలని నిశ్చయించాం. ఉదయం, సాయంత్రం గంట సమయం పాఠ్యాంశాలు బోధించేందుకు వెచ్చిస్తాం. ఉదయం 8.30 గంటల నుంచి 9.30 గంటల వరకు సాయంత్రం 4.45 గంటల నుంచి 5.45 గంటల వరకు అదనంగా తరగతులు ఉంటాయి. దూరప్రాంతాలకు వెళ్లాల్సిన విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా చూస్తాం.

ఈనాడు: ఆంగ్లం, లెక్కల పాఠ్యాంశాల్లోనే ఎక్కువ మంది విద్యార్థులు పరీక్షలు తప్పుతున్నారు. దీనికి సంబంధించి ఎలాంటి చర్యలు తీసుకుంటారు?

డీఈఓ: తరగతిలో ఉన్న ఉపాధ్యాయులకు ఏ విద్యార్థి.. ఏ పాఠ్యాంశంలో ఎంత సామర్థ్యంతో ఉన్నాడనే అంశాలు గుర్తించగలరు. దీంతో ఒక విద్యార్థి వెనుకబడిన అంశాలపై ప్రత్యేక తరగతుల్లో పాఠాలు బోధిస్తాం. జిల్లాలో గత ఏడాది ప్రధానంగా ఆంగ్లం, లెక్కలు, సైన్స్, చివరికి తెలుగు పాఠ్యాంశాల్లో ఉత్తీర్ణులు కాని విద్యార్థులు ఉన్నారు. ఈ ఏడాది ఆంగ్లం, లెక్కలపై ప్రత్యేక దృష్టిసారిస్తున్నాం. ఉపాధ్యాయులకు దీనిపై ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ చేశాం.

ఈనాడు: ఉపాధ్యాయ పోస్టుల ఖాళీలు, విద్యావాలంటీర్ల గైర్హాజరు ప్రభావం ఏమైనా ఉంటుందా.

డీఈఓ: జిల్లాలో మొత్తం 912 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీలు ఉన్నాయి. వీటన్నింటిలోనూ ప్రత్యామ్నాయంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యావలంటీర్లను నియమించాం. అయితే డీఎస్సీ ప్రకటన రానుందని అంచనా వేస్తున్న కొందరు అభ్యర్థులు దీర్ఘకాలిక శిక్షణకు విద్యావలంటీర్ ఉద్యోగాన్ని విడిచి వెళ్లిపోతున్నారు. అయితే ఈ క్రమంలోనే ఉన్న జాబితాల్లోని తదుపరి స్థానంలో ఉన్న అభ్యర్థికి అవకాశం కల్పిస్తున్నాం. ఇలా ఎక్కడా ఉపాధ్యాయులు లేరనే నింద లేకుండా జాగ్రత్త పడుతున్నాం. విద్యార్థులకు పూర్తిస్థాయి పాఠ్యాంశాలు బోధించే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నాం.

ఈనాడు: చూచిరాతల నివారణకు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు?

డీఈఓ: జిల్లాలో మొత్తం 70 పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. దీనికి అనుగుణంగా ఇప్పటి నుంచే ఉపాధ్యాయులతో కూడిన ప్రత్యేక బృందాలు పరిశీలన ప్రారంభమయింది. దీనికి తోడు జిల్లాలోని ప్రతి పరీక్ష కేంద్రంలోనూ సీసీ కెమెరాలతో గట్టి నిఘా, పోలీసు బందో బస్తు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. వీటితో పాటే రెగ్యులర్ పరీక్షల తనిఖీ బృందాలు ఉంటాయి. చూచి రాతలకు అవకాశం లేకుండా ఏర్పాట్లు చేస్తాం.

పంథా మారింది.. ప్రగతి అందుకుంది!

రైతు సేవలో రాణిస్తున్న పరిగి సహకార సంఘం



పరిగిలోని ప్రాథమిక సహకార సంఘ భవనం

న్యూస్‌టుడే, పరిగి

సహకార సంఘాలు అంటేనే ఎవరికైనా సేవాతత్పరత గుర్తుకు వస్తుంది. కానీ కొన్ని కారణాల వల్ల వీటిపై ప్రజల్లో ఒక రకమైన విమర్శ ఉంది. సంఘాల ద్వారా రుణం తీసుకుని సకాలంలో చెల్లించకుంటే 'అమ్మో... ఇంటికి తాళం వేయడం లేదా తలుపులు తీసుకు పోతారన్న' భయం.. ఆందోళన.. ఇదంతా గతం. నాణేనికి బొమ్మా బొరుసు ఉన్నట్లు ఇక్కడ కూడా మంచీ, చెడూ ఉన్నాయి. కొన్ని సంఘాలు రైతుల కోసం సేవాభావంతో పనిచేస్తున్నాయి. అలాంటి సంఘాల గురించి పదిమందీ తెలుసుకోవడం వల్ల ఇతర సంఘాలు కూడా స్ఫూర్తి పొందే వీలుంటోంది. ఇందుకు నిదర్శనంగా నిలుస్తోంది... పరిగి సహకార సంఘం.

సవాళ్లను అధిగమిస్తూ...

జిల్లాలో మొత్తం 18 మండలాలు, కొడంగల్, పరిగి, తాండూరు, వికారాబాద్ నియోజక వర్గాలుండగా 367 పంచాయతీలున్నాయి. దాదాపు 9 లక్షల జనాభా ఉండగా లక్ష ఎకరాల్లో సేద్యం సాగుతోంది. 90 శాతం ప్రజలు వ్యవసాయం పైనే ఆధారపడి ఉన్నారు. ప్రకృతి అనుకూలిస్తే పంట బాగుండటం లేకపోతే నష్టాల పాలు కావడం ఇక్కడి రైతులకు సహజమైపోయింది.

- జిల్లాలో వ్యవసాయంతో ఎక్కువ మంది రైతులు నష్టపోతున్నారన్న కారణంగా ఈ సంఘం వ్యవసాయ అనుబంధ పరిశ్రమలపై దృష్టి పెట్టింది. వికారాబాద్, తాండూరు, పరిగి, కొడంగల్ నియోజకవర్గాల పరిధిలో మొత్తం మండల స్థాయి ప్రాథమిక సహకార సంఘాలు 49 ఉన్నాయి. వీటిలో చాలా సంఘాలు రుణ వసూళ్లలో వెనుకబడిపోవడంతో నాబార్డు వాటికి రుణ మంజూరు నిలిపి వేసిన సంగతి తెలిసిందే. ఇలాంటి పరిస్థితుల్లో పరిగి సహకార సంఘం అనేక సవాళ్లను అధిగమిస్తూ వస్తోంది. గతంలో రైతులకు ఎరువుల పంపిణీ కూడా చేసింది. సకాలంలో రుణ వసూళ్లు చేసి రైతులకు అండగా నిలుస్తోంది. కొన్ని సంఘాలు నేటికీ ఆదరణ పొందుతున్నాయనడానికి ఇదే నిదర్శనం.
- సహజంగా సహకార సంఘం రైతుల సంక్షేమం కోసం ఉన్న పనులు చేసుకుంటూ పోతుంటుంది. రైతు సమస్యలు, రుణ మంజూరు మామూలుగా సాగిపోతుంటాయి. కానీ పరిగి సహకార సంఘం అలా కాదు. ఆదీ అంతం రెండూ సమర్థంగా నిర్వహిస్తోంది. రుణం ఇవ్వడం తీసుకోవడం, వసూళ్లు చేయడం, యూనిట్ తీసుకున్నారా లేదా అన్నది పరిశీలించకపోవడం కాకుండా ఎక్కువగా సంఘ లక్ష్యాల కోసం పనిచేస్తోంది.
- తమ పరిధిలోని వారికే కాకుండా తమను సంప్రదించిన ఇతరులకు కూడా వివిధ రకాల రుణాలను అందజేస్తూ వారి ఆర్థికాభివృద్ధికి బాటలు వేస్తోంది. పాడి పశువుల కొనుగోలు, గొర్రెలు, మేకల యూనిట్లు, ట్రాక్టర్ల పంపిణీ, పౌల్ట్రీ ఫారాల ఏర్పాటుకు విరివిగా నిధులు మంజూరు చేస్తోంది.

పంట రుణాలకే అధిక ప్రాధాన్యం

పంట రుణాలకు మొదటి ప్రాధాన్యం ఇచ్చిన తరువాతే ఇతర రంగాలకు ఇక్కడ ఉపాధి అవకాశాలను చూపుతున్నారు.

- పరిగి సంఘం పరిధిలో 22గ్రామ పంచాయతీలు 37 రెవెన్యూ గ్రామాలున్నాయి.
- మొత్తం 3975 మంది సభ్యులు ఉండగా రుణం పొందిన రైతులు 1550 మంది ఉన్నారు.
- పంట రుణంగా కొత్త వారికి రూ.1.5కోట్లు, పాత వారికి రూ.2.5కోట్లు అందజేశారు. పాత వారిలో ఎక్కువగా క్రమబద్ధీకరణ చేసుకున్న రైతులు ఉన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.1.24కోట్లు 55 మందికి దీర్ఘకాలిక రుణం పంపిణీ చేశారు. సహకార సంఘాల నుంచి సగం వసూళ్లయినా వస్తేనే నాబార్డు నుంచి ఆర్థిక సాయం పొందే అవకాశముంది. ఈ సంఘం 55శాతంకు పైగా వసూళ్లలో ఉంది.
- రుణమాఫీ పథకం కింద 1200 మంది రైతులు సుమారు రూ.3.79కోట్లు ప్రయోజనం పొందారు. ప్రస్తుతం రెండు ఆవులు లేదా గేదెలకు ఒక యూనిట్‌గా రూ.96,200 ఇస్తున్నారు. 20 గొర్రెలు ఒక పొట్టేలు రూ.94,700, ట్రాక్టరుకు రూ.8 లక్షలు మంజూరు చేస్తున్నారు.



సంఘం ఇచ్చిన గొర్రెలు

పాడితోనే బతుకు

– జి.బందెమ్మ, రైతు, మహిళ, రుకుంపల్లి



నాలుగు ఎకరాల్లో ఉన్న పొలంలో ఏటా పత్తి, మొక్కజొన్న పంటలు సాగు చేస్తున్నాం. అనుకున్న దిగుబడులు మాత్రం రాకపోవడంతో అప్పుల పాలే అవుతున్నాం. ప్రస్తుతం మూడు గేదెలు ఉండగా రెండు గేదెలు నిత్యం ఆరు లీటర్ల పాలతో నెలకు రూ.6వేలు అదనపు ఆదాయం పొందుతున్నాం. సహకార సంఘం ద్వారా మరో యూనిట్ ఏర్పాటుకు ప్రయత్నిస్తున్నాం. మంజూరు చేస్తామని చెప్పడంతో బతుకుపై భరోసా పెరిగింది. పాడితోనే కుటుంబానికి ఆసరా.

స్వయం ఉపాధికీ రుణాలు ఇస్తాం

– కె.శ్యాంసుందర్‌రెడ్డి, సహకార సంఘం ఛైర్మన్



రైతుల కోసం, వారి సంక్షేమం కోసం ఎన్ని రుణాలైనా ఇచ్చేందుకు వెనకడుగు వేసేది లేదు. అయితే తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించే విధంగా ప్రతి ఒక్కరూ సహకరించారు. సంఘం డైరెక్టర్లు, సంఘ సిబ్బందికూడా రుణ వసూళ్లకు బాగా కృషి చేస్తున్నారు. సమష్టి కృషితోనే మెరుగైన ఫలితాలను సాధిస్తున్నాం. విద్యావంతులైన యువత స్వయం ఉపాధి అవకాశాలపై దృష్టి సారించాలి. పాడి పరిశ్రమను బాగా ప్రోత్సహిస్తున్నాం. ఇలాంటి అవకాశాలను వినియోగించుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలి.

'శాస్త్ర, సాంకేతిక విశేషాలు మారుమూల గ్రామాల్లోని సామాన్యులకు సైతం చేరాలి. దీనికి భాష అడ్డు కాకూడదు. సైన్స్‌పై యువతలో ఆసక్తిని, అభిరుచిని పెంచేందుకు మన శాస్త్రవేత్తలు సైన్స్, కమ్యూనికేషన్ రంగాలను ప్రాంతీయ భాషలో మరింత విస్తృత పరచాల్సిన అవసరం ఉంది. ఇందుకు సంబంధించి ప్రాంతీయ భాషను విరివిగా వాడాలి. తద్వారా సైన్స్ సంగతులు యువతకు చేరతాయి. దీంతో వారుకూడా ఆయా రంగాల్లో రాణించేందకు అధిక చొరవ చూపుతారు.'

– ప్రముఖ శాస్త్రవేత్త, పరిశోధకుడు ప్రొఫెసర్ సత్యేంద్రనాథ్ బోస్ (ఎస్ఎన్ బోస్) 125వ జయంతి, స్మారక ఉత్సవాల సందర్భంగా ప్రధాని మోదీ అన్న మాటలివి.



సాంకేతిక ప్రయోగం.. సిద్ధించాలి ప్రయోజనం

- శాస్త్ర, సాంకేతిక అంశాలు మాతృభాషలోకి మారాలి
- తెలుగులో సైన్స్ పదాల నిఘంటువు అవసరం
- 'న్యూస్‌టుడే' తో ఉపాధ్యాయులు, విద్యార్థులు

న్యూస్‌టుడే, వికారాబాద్ మున్సిపాలిటీ

గణితాన్ని మలుపు తిప్పిన 'సున్నా'ను కనిపెట్టింది భారతీయుడే... ఎలాంటి సాంకేతిక పరిజ్ఞానం లేని రోజుల్లోనే ఖగోళ రహస్యాలనూ ఛేదించింది భారతీయులే. అయితే ప్రయోగాల ఫలితాలు ప్రతి ఒక్కరికీ తెలియడంలో మాత్రం అనేక అడ్డంకులు ఎదురయ్యాయి. దీనికి ప్రధానంగా భాష మొదటి అడ్డంకిగా మారింది. అన్ని పరిశోధనలూ, వాటికి సంబంధించిన రచనలు ఎక్కువగా ఇంగ్లిష్, హిందీలోనే సాగాయి. ఈ భాషలు వచ్చిన వారు ఆ మార్గంలో పయనిస్తే... రాని వారికి వాటి గురించి తెలిసే పరిస్థితే లేకుండా పోయింది. అందుకనే అమెరికా, రష్యాలు ఆ వేగాన్ని అందుకుని తమ ఆధిపత్యాన్ని చాటాయి. అయితే ఇటీవల ప్రధాని మోదీ సైన్స్ రంగంలోకి గ్రామీణ యువతకూడా రావాలని, అందుకోసం ఆయా విశేషాలన్నీ ప్రాంతీయ భాషల్లో విస్తృతంగా ప్రచురితం కావాలనీ కోరారు. ఈ నేపథ్యంలో సైన్స్ సంగతులు యువతకు బాగా చేరాలంటే ఏంచేయాలనే విషయమైన న్యూస్‌టుడే పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులతో మాట్లాడింది. వారి అభిప్రాయాలు.. వారి మాటల్లోనే...

ఇదీ జరుగుతోంది...

- మానవుని నిత్య జీవితంలో ఉపయోగపడే సైన్స్ విశేషాలను మాతృభాషలోకి తర్జుమా చేసే వారు తక్కువ కావడంతో సరియైన పదాలు లేక ఆంగ్లంలో ఉన్నది ఉన్నట్లుగా చెప్పడం, రాయటం చేస్తున్నాం.
- సైన్స్‌లో ఎక్కువగా ఆంగ్ల భాషనే వినియోగిస్తున్నాం.
- ఎక్కువ సమాచారం ఆంగ్లంలో ఉంటోంది. దీంతో తెలుగు మీడియం విద్యార్థులు ఆంగ్ల భాషలో చదవలేకపోతున్నారు.
- ఎంతో కష్టపడి ఆంగ్ల భాషలో ఉన్న సైన్స్ పదాలను నేర్చుకుంటున్నారు. ఈ ప్రయత్నంలోకూడా భావం అర్థం సరిగ్గా తెలియక, చెప్పేవారు లేక తప్పుగానే అర్థం చేసుకోవాల్సి వస్తోంది. ● కొన్నిసార్లు ఉపాధ్యాయుని దగ్గరికి రాగానే తప్పులను గుర్తించటంతో విద్యార్థులు తిరిగి నేర్చుకోవడానికి సమయం తీసుకుంటున్నారు. ● ఉన్నత చదువులు చదవాలంటే మాతృభాషలో ప్రవేశపరీక్షలు నిర్వహించం లేదు. ఐఐటి, ఎఐఈఈఈ వంటి పరీక్షలు ఆంగ్ల భాషలోనే ఉంటున్నాయి. దీంతో విద్యార్థులు సైన్స్ విషయాలను ఆంగ్లంలోనే చదవడానికి, నేర్చుకోవడానికి ఇష్టపడుతున్నారు.



వికారాబాద్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల

పదాలను తెలుగులోకి తర్జుమా చేయాలి

– ఇన్‌ఛార్జి బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి.అనురాధ



సైన్స్‌కు సంబంధించిన పదాలను తెలుగులోకి తర్జుమా చేసి వాటిని వాడుకలోకి తీసుకు రావాలి. అప్పుడే మాతృభాష అభివృద్ధి చెందుతుంది. ప్రాంతీయ భాష అభివృద్ధి చెందితే విద్యార్థుల్లో అవగాహన పెరుగుతుంది.

తెలుగులో సైన్స్ పదాల నిఘంటువు లేదు

– ఉపాధ్యాయుడు పి.మల్లారెడ్డి



సైన్స్ పదాలను తెలుగులో అనువదించటానికి ఇంత వరకు ఎలాంటి తెలుగు నిఘంటువు (డిక్షనరీ) కూడా లేదు. ముందుగా సైన్స్‌కు సంబంధించిన తెలుగు డిక్షనరీని రూపొందించాలి. ఆంగ్ల పదాలనే తెలుగులో రాస్తున్నాం. తెలుగులో అనువదిస్తే విద్యార్థులకు ఎంతగానో ఉపయోగ పడుతుంది.

ఇలా చేయాలి

- ఈ భాష స్థానంలో తెలుగులోనే సైన్స్ పదాలను చదవడం, వ్యాసాలు రాయడం చేయాలంటే మొదట ఆంగ్ల భాషలో ఉన్న పదాలన్నింటినీ తెలుగు భాషలో తర్జుమా చేయాలి.
- తెలుగులో మంచి పట్టున్న గొప్ప గొప్ప కవులు ఆంగ్ల పదాలను తెలుగులో తర్జుమా చేసి వాడుకలోకి తీసుకు రావాలి.

మాతృభాషతో ఫలవంతం

– జిల్లా సైన్స్ అధికారి ఎస్.విశ్వేశ్వర్



సైన్స్ లేనిదే మానవుడు లేడు. సైన్స్‌ను వినియోగించాలంటే తప్పనిసరిగా ఆంగ్లం నేర్చుకోవాల్సిందే. ఇంటర్‌నెట్, ఫోన్ వంటివి వినియోగించటానికి ఆంగ్లం రావాల్సిందే. మాతృభాషలో ఉన్నా పెద్దగా అవకాశాలు లేవు, అంశాలు తెలియవు. అందుకే అన్నింటిలో మాతృ భాషను అమలు చేయాలి.

ప్రయోగాంశాలు చేయలేకపోతున్నారు

– సైన్స్ ఉపాధ్యాయురాలు బి.కవిత



గ్రామీణ ప్రాంత విద్యార్థులు 5వ తరగతి వరకు తెలుగు మాధ్యమంలో చదువుకుని 6వ తరగతిలో ఆంగ్ల మాధ్యంలో చేరినప్పుడు విద్యార్థులు చాలా కష్టపడుతున్నారు. సైన్స్ ప్రయోగాంశాలు చేయలేకపోతున్నారు. అసలు సంవత్సరం వరకు విద్యార్థులకు అర్థమే కావడం లేదు. ఉదాహరణకు సుస్మిత అనే అమ్మాయి 10వ తరగతి వరకు తెలుగు మాధ్యమంలో చదివి ఇంటర్‌లో ఇంగ్లిష్ మాధ్యమంలో చేరింది. ఈ అమ్మాయి సంవత్సరం వరకు ఏమీ అర్థం కాలేదని చెప్పింది. ఇలాంటి విద్యార్థులు ఎందరో ఉన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపాలి

– వికారాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధానాచార్యులు ఎం.శివరాజు



మాతృభాష అభివృద్ధి చెందినప్పుడే మాతృభాషకు గుర్తింపు వస్తుంది. ఆంగ్లభాషలో అవకాశాలు అధికంగా ఉన్నాయి. సైన్స్ సంబంధిత శాస్త్రవేత్తలు అధికంగా ఉన్నారు. డిగ్రీ వరకు తెలుగు మాధ్యమంలో బోధన ఉంది. పీజీలో కూడా తెలుగు మాధ్యమంలో బోధన ఉండాలి. సాంకేతిక చదువుల ప్రవేశ పరీక్షలు తెలుగులో లేవు. వీటినికూడా తెలుగులో నిర్వహించాలి. అప్పుడే గ్రామీణ ప్రాంతాల నుంచి ఎంతోమంది మేధావులు వెలుగులోకి వస్తారు.

తెలుగు భాషలోనే ఉండాలి

– సైన్స్ ఉపాధ్యాయురాలు బి.కమలమ్మ



సైన్స్‌కు సంబంధించిన అన్ని రకాల పదాలు తెలుగులోనే ఉండాలి. ఆంగ్లంలో ఉండటం వలన విద్యార్థి అర్థం చేసుకోలేకపోతున్నాడు. నేర్చుకోవడానికి కూడా ఎంతో ఇబ్బంది పడుతున్నారు. అదే తెలుగులో అయితే వెంటనే విద్యార్థి అర్థం చేసుకోగలడు.

కష్టంగానే ఉంది

– విద్యార్థిని, నాగలక్ష్మి



ఆంగ్లం భాష చాలా కష్టంగా ఉంది. ముఖ్యంగా సైన్స్ పదాలు మరింత కష్టంగా ఉన్నాయి. వీటిని నేర్చుకోలేకపోతున్నాం. అదే తెలుగులో అయితే సునాయాసంగా నేర్చుకుంటాం.

మూడు నెలలు ఇబ్బంది పడ్డాను

– విద్యార్థిని అశ్విని



నేను 5వ తరతగతి వరకు తెలుగు మాధ్యమంలో చదివాను. ఆరవ తరగతిలో ఆంగ్ల మాధ్యమంలో చేరాను. మూడు నెలల పాటు ఏమీ అర్థం కాలేదు. సైన్స్ ప్రయోగాంశాలు మరింత కష్టంగా ఉన్నాయి. అదే తెలుగులో అయితే సునాయాసంగా నేర్చుకోవచ్చు. ఇప్పుడిప్పుడే కొంత మెరుగుపడుతోంది.

పదాలు చాలా కఠినం - విద్యార్థి కిరణ్‌గౌడు

సైన్స్ పదాలు చాల కఠినంగా ఉన్నాయి. దీంతో పరీక్షల్లో మార్కులు కూడా తక్కువగా వస్తున్నాయి. ఈ కష్టం తొలగాలంటే సైన్స్ పదాలు తెలుగులోనే ఉండాలి.

అర్థం కావటం లేదు - విద్యార్థి శ్రీకాంత్

నేను 5వ తరగతి వరకు తెలుగు మాధ్యమంలో చదువుకున్నా 6 వ తరగతిలో ఆంగ్ల మాధ్యమాన్ని తీసుకున్నా. ఇప్పటికీ కూడా అనేక సైన్స్ పదాలు అర్థం కావటం లేదు.

పరిశుభ్రంగా ఉంచుదాం!



వెంకటాపూర్ తండాలో కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు

వికారాబాద్ మున్సిపాలిటీ, న్యూస్‌టుడే: వికారాబాద్ పురపాలక సంఘం పరిధి వెంకటాపూర్ తండా, సుభాష్ నగర్ కాలనీలో బుధవారం స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి రోజూ రెండు వార్డుల్లో అధికారులు పర్యటించి స్వచ్ఛ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. పురపాలక సంఘం అధ్యక్షుడు వి.సత్యనారాయణ, కమిషనర్ బి. సత్యనారాయణరెడ్డి, నోడల్ అధికారి సంగీత, ఏఈలు శ్రీకాంత్, గుణాకర్, మేనేజర్ ఎ.నరేశ్‌కుమార్, ఇన్‌ఛార్జి పారిశుద్ధ్య ఇన్‌స్పెక్టర్ యేసుదాసు పర్యటించిన వారిలో ఉన్నారు. వీరు వార్డు ప్రజలను సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఎక్కడ మురుగు, చెత్త పేరుకున్నా, గుంతల్లో నీరు నిల్వ ఉన్నా, పిల్లల దగ్గర నుంచి పెద్ద వాళ్ల వరకు అందరూ అనారోగ్యం పాలవుతారన్నారు. ముఖ్యంగా తడి చెత్త, పొడి చెత్త విషయంలో ఎప్పటికప్పుడు జాగ్రత్తలు పాటించాలని కోరారు. తడి చెత్త, పొడి చెత్త వేర్వేరుగా ఉంచాలని సిబ్బంది వార్డు ప్రజలకు సూచించారు. తడిచెత్త, పొడి చెత్త వేర్వేరుగా ఉంచాలని, దీనిపై ప్రజలకు అవగాహన కలిగించేందుకు కరపత్రాలు పంపిణీ చేశారు. ఇంట్లోనూ, ఇంటి బయటా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. అనంతరం వెంకటాపూర్ తండా ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పురపాలక సంఘం సిబ్బందికి జ్ఞాపికలను సహకార సంఘం ఛైర్మన్ కిషన్‌నాయక్ అందచేశారు.



పాఠశాలలో సిబ్బందికి జ్ఞాపికను బహూకరిస్తున్న కిషన్‌నాయక్

నిర్మించి... ప్రారంభించరేం...

- చంద్రకల్‌లో రూ.3కోట్లతో అందుబాటులో గోదాం
- కొనుగోళ్లు మొదలు పెట్టాలంటున్న రైతులు



చంద్రకల్‌లో నిర్మించిన గోదాము

న్యూస్‌టుడే, దౌల్తాబాద్

కొనుగోలు కేంద్రాలు, గోదాములు చేరువలో లేకపోవడంతో పండించిన పంటను విక్రయించుకోవడానికి, నిల్వ చేసుకోవడానికి అన్నదాతలు పడరాని పాట్లు పడుతున్నారు. కానీ కొన్నిచోట్ల గోదాములు అందుబాటులో ఉన్నా ఆరంభానికి నోచుకోవడంలేదు. దీంతో అవి అలంకారప్రాయంగా మారుతున్నాయి. ఇందుకు ఉదాహరణగా నిలుస్తోంది.. చంద్రకల్ గ్రామంలో నిర్మించిన గోదాం. రెండేళ్ల క్రితం రూ.3 కోట్ల వ్యయంతో ధాన్యం నిల్వ కేంద్రాన్ని ఇక్కడ మంజూరు చేశారు. నిర్మాణ పనులు పూర్తి అయినా ప్రారంభం చేయడంలో నేటికీ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని రైతన్నలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో దౌల్తాబాద్ మండలం కర్ణాటక రాష్ట్ర సరిహద్దు ప్రాంతం కావడంతో అభివృద్ధిలో వెనుకబాటుకు గురైందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాలనా సౌలభ్యం కోసం తెలంగాణ ప్రభుత్వం చిన్న జిల్లాలను ఏర్పాటు చేసి దౌల్తాబాద్ మండలాన్ని వికారాబాద్ జిల్లాలో విలీనం చేశారు. అధికారుల పర్యవేక్షణ లోపంతో మండలం అభివృద్ధి రంగంలో వెనుకబాటుకు గురవుతుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

జిల్లాలోనే అత్యధికంగా కందిసాగు..

వికారాబాద్ జిల్లాలోనే దౌల్తాబాద్ మండలంలో అత్యధికంగా కంది సాగు చేపడతారు. ఈ ప్రాంతంలో ఎలాంటి సాగునీటి వనరులు లేకపోవడంతో రైతులు వర్షాధార పంటగా కంది సాగు చేపడతారు. 2017లో దౌల్తాబాద్ మండలంలో 28820 ఎకరాల్లో కంది సాగుచేయగా బొంరాస్ మండలంలో 17820 ఎకరాలు, కొడంగల్ మండలంలో 19320 ఎకరాల్లో కంది సాగు చేపట్టారు. పండించిన పంటను విక్రయించుకోవడానికి కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో రైతులు తాండూరు, పరిగి మార్కెట్‌లకు ధాన్యాన్ని తీసుకెళ్తున్నారు. పంట పండించడానికి పెట్టుబడులు పెట్టడమే కాకుండా ధాన్యాన్ని విక్రయించుకోవడానికి క్వింటాల్‌కు రూ.100 నుంచి 200 వరకు రవాణా ఖర్చును భరించాల్సి వస్తుందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో పాటు రెండు రోజులు మార్కెట్‌లోనే ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు వాపోతున్నారు.

ఈప్రాంత కందులకే మంచి పేరు..

కొడంగల్ ప్రాంత కందులంటే చాలు మార్కెట్‌లో చేతులపైనే కొనుగోళ్లు చేస్తారు. తాండూరు మార్కెట్‌కు ప్రధాన వనరు కొడంగల్ ప్రాంత కందులు. ఈకంది పప్పుకు హైద్రాబాద్, మహారాష్ట్ర, కర్నూలు, ఇతరప్రాంతాల్లో మంచి డిమాండ్ ఉంటుంది.

కొనుగోళు కేంద్రాలు లేకపోవడంతో ..

జిల్లాలోనే అత్యధికంగా కందిపంట సాగు చేసే మండలంలో కందుల కొనుగోలు కేంద్రం లేకపోవడంతో రైతుల కష్టాన్ని దళారులు దోచుకుంటున్నారు.

- ప్రభుత్వ మద్దతు ధర కందికి రూ.5500 ఉండగా గ్రామాల్లో మాత్రం క్వింటాల్‌కు రూ. 4300 నుంచి 4450 వరకు ధర వెచ్చించి కొనుగోలు చేస్తున్నారు. ఆరు కాలాల పాటు కష్టపడి పడించిన ధాన్యాన్ని గ్రామాల్లో వ్యాపారులు మద్దతు ధర కంటే రూ.1000 నుంచి 1100 వరకు తక్కువకు కొనుగోళు చేసి రైతులను నట్టేట ముంచుతున్నారు.
- ఇందుకు ప్రధాన కారణం రైతులు పండించిన ధాన్యాన్ని నిల్వ చేసేందుకు గోదాములు లేక, ఈ ప్రాంతంలో మార్కెట్ సౌకర్యం లేక దళారులు చెప్పిందే ధరగా విక్రయించుకుని మోసపోతున్నారు. దళారులు సొంత, ప్రైవేటు గోదాముల్లో నిల్వ చేసుకుని అధిక ధరలకు విక్రయించుకుని దండిగా సొమ్ము చేసుకుంటున్నారు.



ఇతర ప్రాంతాలకు వాహనాల్లో వెళ్తున్న రైతులు

గోదామును అందుబాటులోకి తీసుకురావాలి..

– వెంకట్‌రెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు

చంద్రకల్‌లో నిర్మించిన గోదామును ప్రారంభించి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలి. ఈ ప్రాంతంలోనే కంది కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తే రైతులకు ప్రయాణ ఖర్చులు తగ్గడంతో పాటు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. మార్కెట్ శాఖ అధికారులు స్పందించి ధాన్యం నిల్వ కేంద్రాన్ని రైతులకు అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా తగు చర్యలు తీసుకోవాలి.

రూ. కోట్లు పెట్టారు: కుంద్రు నర్సిములు, భాజపా జిల్లా కార్యదర్శి

మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రం లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రూ.కోట్లు వెచ్చించి నిర్మించిన గోదామును అందుబాటులోకి తీసుకువస్తే రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. సీజన్ అంతా అయిపోయాక ప్రారంభిస్తే ఎవరికి ఉపయోగమో అధికారులే చెప్పాలి. వెంటనే గోదామును అందుబాటులోకి తీసుకు రావాలి.

నగరంలోని జేఎన్‌టీయూహెచ్ అనుబంధ గుర్తింపుతో నడుస్తున్న ఒక ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థులపై సర్వే చేయగా పలు ఆసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చాయి.

చరవాణిని తరగతిలో వినియోగించారా?

ఎ. వినియోగించిన వారు: 60శాతం

బి. వినియోగించలేదు: 30శాతం

సి. అప్పుడప్పుడు వినియోగిస్తాను: 10శాతం

ఎప్పుడెప్పుడు చరవాణి వినియోగిస్తారు?

ఎ. ఖాళీగా ఉండి బోర్ కొట్టినప్పుడు: 60 శాతం

బి. కాలక్షేపం కోసం: 20శాతం

సి. అవసరమైనప్పుడే: 20శాతం

చరవాణుల్లో నెట్ వినియోగం

ఎ. వినియోగించే వారు: 72శాతం

బి. నెట్ సౌకర్యం లేదు: 28శాతం

చదువులపైనా తీవ్ర ప్రభావమంటున్న నిపుణులు

విద్యార్థులు.. చరవాణులకు బందీలు!



- ఎప్పుడూ ఆన్‌లైన్‌లోనే..
- తరగతి గదినుంచే సంక్షిప్త సందేశాలు
- వాట్సాప్, ఫేస్‌బుక్‌ల్లోనే నిత్యం నిమగ్నం

ఈనాడు, హైదరాబాద్

చాలామంది విద్యార్థులు చరవాణులను అతిగా వినియోగిస్తూ వాటికి బందీలుగా మారుతున్నారు. విలువైన సమయాన్ని వృథా చేసుకుంటున్నారు. తరగతి గదుల్లో ఉండి కూడా కొందరు సంక్షిప్త సందేశాలు పంపిస్తున్నారు. డిగ్రీ, పీజీ విదార్థుల్లో 70 నుంచి 80శాతం మంది చేతుల్లో చరవాణులు ఉంటున్నట్లు సమాచారం. వీరిలో సగంమంది నిత్యం వాట్సాప్, ఫేస్‌బుక్, ట్విట్టర్ వంటి సామాజిక మాధ్యమాల్లో చురుకుగా ఉంటున్నారు. కొందరైతే వీడియో గేమ్‌లు ఆడుతూ, చిత్రాలు చూస్తూ, పాటలు వింటూ గడుపుతున్నారు. చరవాణుల వినియోగానికి అలవాటుపడి చదువుపై శ్రద్ధ పెట్టట్లేదని వారి తల్లిదండ్రులే మానసిక నిపుణులకు వివరిస్తున్నారు. ఈ రుగ్మతనుంచి తమ పిల్లలను ఎలా బయటపడేయాలని అడుగుతున్నారు. మానసిక నిపుణుల వద్దకు వస్తున్న కేసుల్లో ఈ తరహా ఎక్కువగా ఉంటున్నట్లు గణాంకాలు వివరిస్తున్నాయి.

నిత్యం చాటింగ్‌ల్లోనే..

తరగతి గదిలో ఉన్నప్పుడు చాలామంది విద్యార్థులు పుస్తకాలు పెట్టుకొనే బల్లల కింద చరవాణులు పెట్టుకొని సంక్షిప్త సందేశాలు, వాట్సాప్‌లలో చిత్రాలు పంపిస్తున్నట్లు అధ్యాపకులు గుర్తిస్తున్నారు. కొందరు అధ్యాపకులు ఇలాంటి వారిని తరగతి గదినుంచి బయటకు పంపిస్తున్నారు. మరికొందరు ఏవీ పట్టించుకోకుండా బోధన పూర్తి చేసి వెళ్లిపోతున్నారని విద్యార్థులే చెబుతున్నారు. విధుల్లో ఉన్న అధ్యాపకులు చరవాణులను వినియోగించకుండా విద్యాసంస్థల యాజమాన్యాలు చర్యలు తీసుకుంటున్నాయి. విద్యార్థుల విషయంలో కూడా ఆయా విద్యాసంస్థలు చరవాణుల వినియోగంపై కఠినంగా వ్యవహరిస్తున్నాయి. ఈ నిబంధనలను చాలామంది విద్యార్థులు పెద్దగా పట్టించుకోవట్లేదనే ఆరోపణలున్నాయి.



ఓ సంస్థ అధ్యయనం ప్రకారం...

- పట్టణాలు, నగరాల్లో డిగ్రీ, పీజీ విద్యార్థులు 80 శాతం మంది చరవాణులను విపరీతంగా వినియోగిస్తున్నారు.
- గ్రామీణప్రాంతాల్లో విద్యార్థులు 50 నుంచి 60 శాతం ఉపయోగిస్తున్నారు.
- కొందరు తిండితిప్పలు మానేసి అదేపనిగా ఆన్‌లైన్‌లో ఉంటున్నారు.
- సెల్ఫీలు తీసి సామాజిక మాధ్యమాల ద్వారా పంపించడం కొందరికి అలవాటుగా మారింది.
- వీడియో గేమ్‌లు ఆడుతూ, చాటింగ్ చేస్తూ, చిత్రాలు చూస్తూ ఎక్కువ సమయం గడపడం చేస్తున్నారు.
- ఒంటరితనంతో ఉన్న వారు మరింత ఎక్కువగా చరవాణులకు దగ్గరవుతున్నారు.

ఇలాగైతే భవిష్యత్తు అంధకారం

విద్యార్థులకు ప్రతిక్షణం ఎంతో విలువైనది. దీనిని వృథా చేసుకుంటే భవిష్యత్తు అంధకారమవుతుంది. చరవాణులతో అధిక సమయం గడిపితే వచ్చే నష్టాన్ని కుటుంబ సభ్యులు వివరించాలి. రూ.కోట్లు వెచ్చించినా దొరకనిది సమయం అనే విషయాన్ని పిల్లలకు తెలియజెప్పాలి. కాలాన్ని ఎలా వినియోగించాలనేది విద్యార్థులే ఒక ప్రణాళికను తయారుచేసుకోవాలి. అది అమలవుతోందా? లేదా? అనేది రోజూ పరిశీలించుకోవాలి. తల్లిదండ్రులు చరవాణులను పిల్లల ఎదురుగా ఎక్కువగా వినియోగించకూడదు. ఎక్కువ సమయం కుటుంబ సభ్యులందరూ గడిపేలా ప్రణాళికలు రూపొందించుకోవాలి.

–సుధీర్‌కుమార్, మానసిక వికాస నిపుణుడు



నష్టాలు ఇవీ..

- కళ్లపై విపరీతమైన ఒత్తిడి పెరిగి చూపు సమస్యలు రావచ్చు.
- నిత్యం చాటింగ్ చేస్తే వేళ్ల నొప్పులతో బాధపడాల్సివస్తుంది కొంతకాలానికి వేళ్లు పట్టుతప్పుతాయి.
- పాటలు వింటూ వాహనాలు నడిపితే ప్రమాదాలు చోటుచేసుకుంటాయి.
- తరగతి గదుల్లో చెప్పే పాఠాలపై ఏకాగ్రత పెట్టలేరు.
- విలువైన సమయం వృథా అవుతుంది. భవిష్యత్తుపై ఈ ప్రభావం పడుతుంది.
- ఆశయ సాధనకు ఆమడదూరంలో ఉండిపోతారు. పాఠ్యాంశాలపై ఏకాగ్రత కొరవడుతుంది.
- బంధువులు, తల్లిదండ్రులతో సంబంధాలు సన్నగిల్లుతాయి.

సూచనలు ఇవీ..

- విద్యార్థులకు అవసరమైతే తప్ప చరవాణులను కొనివ్వవద్దు.
- నెట్ సౌకర్యం..కుటుంబ యజమాని చరవాణికి మాత్రమే ఉండేలా చూసుకోవాలి.
- పిల్లలు ఎంత సమయం దేనికి కేటాయిస్తున్నారో తల్లిదండ్రులు నిత్యం పర్యవేక్షించాలి.
- విలువైన సమయం వృథాచేస్తే లక్ష్యసాధనకు దూరమవుతారనే విషయాన్ని వారికి తల్లిదండ్రులే వివరించాలి.
- ఎక్కువ సమయం చరవాణులతో గడిపేవారిని దీనినుంచి క్రమంగా బయటకు వచ్చేలా చేయాలి. రోజు ఉదయం, మధ్యాహ్నం, రాత్రి సమయాల్లో 15 నుంచి 20 నిమిషాలు మాత్రమే వినియోగించేలా ప్రణాళిక రూపొందించి అమలుచేసేలా చూడాలి.
- తరగతి గదుల్లో చరవాణి వినియోగించవద్దని వివరించాలి.
- పిల్లలను ఒంటరిగా ఉంచవద్దు. కుటుంబసభ్యులు వారికి సన్నిహితంగా ఉండాలి.



నిపుణులు కావలెను



రోగిని పరీక్షిస్తున్న ఆసుపత్రి డైరెక్టర్ డా.జయలత

- త్వరలో అందుబాటులోకి ఆధునిక ఆపరేషన్ థియేటర్లు
- ఎంఎన్‌జేకు మరింత మంది సిబ్బంది అవసరం
- నియామకాలు చేపడతాం: డాక్టర్ జయలత

ఈనాడు, హైదరాబాద్

పేద కేన్సర్ రోగులకు ఉచిత చికిత్సలు అందించడంలో కీలకంగా వ్యవహరిస్తున్న ఎంఎన్‌జేకు పెద్ద సంఖ్యలో నిపుణుల అవసరం ఉంది. నిత్యం వందల సంఖ్యలో కేన్సర్ రోగులకు లక్షల ఖరీదైన వైద్యం అందిస్తున్న ఈ దవాఖానాలో త్వరలో అదనపు భవనం కూడా అందుబాటులోకి రానుంది. ఇందులో ప్రత్యేకంగా ఏడు వరకు ప్రత్యేక శస్త్ర చికిత్స థియేటర్లు ఏర్పాటు చేయనున్నారు. ఈ నేపథ్యంలో అదనపు సంఖ్యలో మెడికల్ అంకాలజిస్టులు, సర్జికల్ అంకాలజిస్టులతోపాటు టెక్నీషియన్లు, ఇతర పారామెడికల్ సిబ్బందితోపాటు నాలుగో తరగతి సిబ్బంది సేవలు అవసరం ఉంది. కొత్త నియామకాల కోసం ఇప్పటి నుంచే ఆసుపత్రి ఉన్నతాధికారులు కసరత్తు ప్రారంభించినట్లు ఎంఎన్‌జే డైరెక్టర్ డాక్టర్ ఎన్.జయలత తెలిపారు.

రెండు తెలుగు రాష్ట్రాల్లోని పేద కేన్సర్ రోగులకు ఎంఎన్‌జే ఆసుపత్రి పెద్ద దిక్కుగా ఉంది. ప్రస్తుతం రోజూ 500 మంది వరకు ఔట్ పేషెంట్లు చికిత్స కోసం వస్తుంటారు. మరో 450 మంది వరకు ఐపీ సేవలు అందిస్తుంటారు. వీరేకాక సమీక్ష కోసం మరో 200-300 రోగులు విచ్చేస్తుంటారు. ఈ నేపథ్యంలో విపరీతంగా ఆసుపత్రిపై ఒత్తిడి పెరుగుతోంది. కేవలం రేడియషన్ చికిత్స కోసం సిబ్బంది మూడు షిఫ్టుల్లో పనిచేస్తున్నారు. ఈ ఆసుపత్రికి వచ్చే రోగులు మాత్రమే కాకుండా.. ఉస్మానియా, గాంధీ, నిలోఫర్ తదితర ప్రభుత్వ దవాఖానాల నుంచి వివిధ వ్యాధి నిర్ధరణ పరీక్షల కోసం ఎంఎన్‌జేను ఆశ్రయిస్తుంటారు. దీంతో అన్ని విభాగాలపై ఒత్తిడి పెరుగుతోంది. టెక్నీషియన్లు, నాలుగో తరగతి సిబ్బందికి సంబంధించి ఇప్పటికీ కాంట్రాక్టు సిబ్బంది పనిచేస్తున్నారు. వేర్వేరు కారణాలతో ఒకేసారి ఇద్దరు ముగ్గురు స్టాఫ్ నర్సులు, టెక్నీషియన్లు సెలవులు పెట్టిన సందర్భాల్లో ఆ భారం ఇతరులపై పడుతోంది. త్వరలో రానున్న ప్రత్యేక థియేటర్లకు పది మంది శస్త్ర చికిత్సలు నిపుణులు అవసరం ఉంది. మరో 80 మంది వరకు పారామెడికల్ సిబ్బంది నియమించాలి. త్వరలో పెట్‌సీటీ, సైబర్‌నైఫ్ ఆధునిక యంత్రాలు రానున్న నేపథ్యంలో 20-30 టెక్నీషియన్లు, 50 మంది వరకు నాలుగో తరగతి సిబ్బంది అదనంగా కావాలని అధికారులు చెబుతున్నారు. కొత్త భవనం వచ్చేలోపు నియామకాలు పూర్తి చేస్తామని డైరెక్టర్ డాక్టర్ జయలత వివరించారు.

ఇదీ రోగుల లెక్క...

రోజూ ఓపీ	500
ఐపీ చికిత్సలు	450
రేడియన్ చికిత్స(సిట్టింగులు)	400-500
కీమోథెరపీలు	300
వివిధ రకాల పరీక్షలు	1000
సీటీస్కాన్‌లు	40
ఎంఆర్ఐ పరీక్షలు	20
మెమెగ్రామ్	10-20
ఆల్ట్రాసౌండ్	50-60
బోన్‌మ్యారో టెస్టులు	10-15



రూ.లక్షల విలువైన వైద్యం...

ప్రస్తుత రోజుల్లో కేన్సర్‌కు వైద్య చికిత్సలు అంటే మాటలు కాదు. ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో చేరితే రూ.లక్షలు వదిలించుకోవాల్సిందే. ఎంఎన్‌జే ద్వారా మాత్రం పేద ప్రజలకు రూ.లక్షల విలువైన వైద్యం ఒక పైసా ఖర్చు లేకుండా అందిస్తున్నారు. కేన్సర్ చికిత్సలో రేడియన్ ప్రక్రియ కీలమైనది. అయితే ట్రూబీమ్ యంత్రం వచ్చిన తర్వాత ఈ పని చాలా సులువు అయింది. గతంలో 20-30 సిటింగ్స్‌లో పూర్తి చేస్తే...ట్రూబీమ్ యంత్రంపై 5-6 సిట్టింగ్‌ల్లోనే చికిత్స అందిస్తున్నారు. ఆర్థికంగా వెనుకబడి ఎలాంటి ప్రభుత్వ కార్డులు లేని వారికి కూడా అతి తక్కువ ఫీజుతో ఇక్కడ చికిత్స అందిస్తుండటం విశేషం.

చెత్తకుప్పలో.. చందన పరిమళం



● పాతబస్తీ కిషన్‌బాగ్‌లో ఉద్యానవనం
● భారీ డంపింగ్‌యార్డు స్థానంలో బల్దియా అభివృద్ధి
● రూ.6 కోట్లతో 120 కాలనీలకు ఆహ్లాదం

"రాజేంద్రనగర్ నుంచి మొదలుపెడితే రోడ్డుకు ఇటువైపు అత్తాపూర్, బహదూర్‌పుర, పురానాపూల్ తదితర ప్రాంతాల్లో ఒక్క పార్కు లేదు. సేద తీరాలంటే నెహ్రూ జంతు ప్రదర్శనశాల ఒక్కటే దిక్కు. లేదంటే ఇతర ప్రాంతాలకు వెళ్లాలి. కుటుంబంతో కలిసి దూర ప్రాంతాలకు వెళ్లడం కష్టం. కిషన్‌బాగ్ పార్కుతో ఆ లోటు తీరినట్లయింది. చుట్టూ ఉన్న 120 కాలనీల్లోని పదివేల కుటుంబాలకు ఈ ఉద్యానవనం ఉపయోగపడుతుంది."

- 'ఈనాడు'తో కిషన్‌బాగ్‌వాసులు

ఈనాడు, హైదరాబాద్

నిర్వహణ కొరవడి ఉద్యానవనాలు చెత్త కుప్పలుగా మారుతుంటే.. పాతబస్తీలోని అతిపెద్ద డంపింగ్ యార్డు అధికారుల చొరవతో పచ్చనివనంగా రూపుదిద్దుకుంటోంది. . ఒకప్పుడు ఆ దారిలో వెళ్తుంటే ముక్కు మూసుకొని పోవాల్సిందే.. జంతు వ్యర్థాలు, చెత్తతో నిండి ఉండేది. వాహనదారులు, పాదచారులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యేవారు. ఇప్పుడా దుస్థితి లేదు. చెత్తకుప్పలు మాయమయ్యాయి. సుందరమైన ఉద్యానవనానికి తుది మెరుగులు అద్దుతున్నారు. పారిజాతం, గంధపు చెట్లు సుగంధ పరిమళాలు వెదజల్లుతున్నాయి. ఆహ్లాదకర వాతావరణంతో రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి.

కాలక్రమంలో... మహానగరంలో పాతబస్తీది ప్రత్యేక చరిత్ర. నిజాం పాలనలో మూసీ పరివాహక ప్రాంతాలన్నీ అందమైన వనాలుగా ఉండేవి. ఫౌంటెయిన్లు, కళాకృతులు, అద్భుతమైన నిర్మాణాలతో విదేశీయులూ ఆశ్చర్యపడేలా అప్పటి పాలకులు పార్కులను అభివృద్ధి చేశారని చరిత్రకారులు చెబుతున్నారు. ఉస్మానియా ఆస్పత్రి, హైకోర్టు భవనం నుంచి ఫలక్‌నుమా వరకు ఆ రోజుల్లో లెక్కకు మించిన వనాలు నిర్మించారు. కాలక్రమంలో కొన్ని ఆక్రమణలకు గురికాగా.., మరికొన్ని మురికివాడలు, చెత్తకుప్పల్లా మారాయి. ఈ నేపథ్యంలో కిషన్‌బాగ్‌లోని ఐదెకరాల డంపింగ్ యార్డును జీహెచ్‌ఎంసీ అన్ని వసతులున్న పార్కుగా మార్చడం స్థానికులను ఆనందానికి గురిచేస్తోంది.

వ్యతిరేకించినా వెనక్కి తగ్గలేదు..

– శ్రీనివాసరెడ్డి, జోనల్ కమిషనర్, దక్షిణమండలం



ఈ వనం ఏర్పాటు చేసిన స్థలం ఒకప్పుడు పెద్ద గుంత. మాంస, నిర్మాణ వ్యర్థాలు, చెత్తతో నిండి కొండ మాదిరి తయారైంది. ఇక్కడే కొందరు చిరు వ్యాపారాలు నిర్వహించుకునేవారు. వీరి నుంచి వ్యతిరేకత వ్యక్తమైనా.. అందరిని ఒప్పించి స్థలాన్ని శుభ్రం చేశాం. టన్నులకొద్దీ వ్యర్థాలను ఇతర ప్రాంతానికి తరలించాం. రూ.6 కోట్లతో అభివృద్ధి చేశాం. చుట్టూ 400 మీటర్ల వాకింగ్ ట్రాక్ నిర్మించాం. పిల్లలు ఆడుకునే సామగ్రి, వేడుకల నిర్వహణకు ఓపెన్ గ్యాలరీ, మరుగుదొడ్లు, తదితర సౌకర్యాలు కల్పిస్తున్నాం.





రైలు నిలయం ఆవరణలో కొనసాగుతున్న ఇంకుడు గుంతల నిర్మాణం

మనసు పెట్టారు.. మార్గం దొరికింది..

● రైలు నిలయంలో విభిన్నంగా ఇంకుడు గుంతలు
● జల సంరక్షణకు కొత్త పాఠాలు

ఈనాడు, హైదరాబాద్

ఇంకుడు గుంతల తవ్వకం కేవలం వర్షాకాలానికి ముందు చేసే కసరత్తుగానే భావించడం లేదని చెబుతోంది దక్షిణ మధ్య రైల్వే. ఏడాదిపొడవునా జల సంరక్షణ చర్యలపై దృష్టి సారిస్తోంది. తాజాగా నగరంలోని రైలు నిలయం ఆవరణలో వినూత్నంగా నిర్మిస్తున్న ఇంకుడు గుంతలే ఇందుకు నిదర్శనం. స్థలం కొద్దిగానే ఉంది.. ఎక్కడ తవ్వుతామని ప్రశ్నించే వారికి తగిన జవాబు ఇస్తోంది. ఉన్న స్థలంలోనే వాన నీటిని ఇంకించే విధానాన్ని కళ్లకు కడుతోంది. ప్రధాన మార్గంలో వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేస్తోంది.

నిర్మాణం ఇలా...: ఆవరణలో రాకపోకలు సాగే ప్రధాన మార్గంలో ఇంకుడు గుంతలు బయటకు కనబడకుండా నీటిని భూమిలోకి పంపే ఏర్పాట్లు చేశారు. 10 అడుగుల నిలువు, 6 అడుగుల వెడల్పు, 10 అడుగుల లోతు గుంతలు తీసి.. శాస్త్రీయంగా ఇసుక, రాళ్లు పొరలుగా పరిచి.. రెండు అడుగుల గుంత ఉండేలా నిర్మించారు. తర్వాత దానిపై బలమైన ఇనుప రాడ్లను అమర్చి.. వాటిపైన సిమెంటు పలకలను రహదారికి సమాంతరంగా వేశారు. రోడ్డు కింద గుంత ఉన్న ఆనవాళ్లే లేకుండా చేశారు. ఇలా 258 చదరపు మీటర్ల మేర తాజాగా ఇంకుడు గుంతలను నిర్మించారు.

వాడిన నీటిని పార్కులకు..


సికింద్రాబాద్‌లోని 'రైలు నిలయం' పర్యావరణహిత భవనంగానూ పేరు తెచ్చుకుంది. 8.71 ఎకరాల విస్తీర్ణంలోని కార్యాలయ ఆవరణలో పలుచోట్ల ఇంకుడు గుంతలతో.. వర్షపు



నీటిని భూగర్భానికి మళ్లిస్తున్నారు. వాడిన నీటిని.. నాలాల్లోకి పంపించకుండా.. ప్రతి రోజు 50 వేల లీటర్లని మొక్కలకు, పార్కులకు వినియోగిస్తున్నారు. అందుకే సీఐఐ (భారత పరిశ్రమల సమాఖ్య), ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ (ఐజీబీసీ-భారత పర్యావరణ భవనాల మండలి) వారి ప్రతిష్ఠాత్మక 'గ్రీన్ బిల్డింగ్ - గోల్డ్ రేటింగ్ అవార్డు' సొంతమైంది.

ఎటు చూసినా పచ్చదనం..

మహావృక్షాలు.. పూల మొక్కలతో పార్కులు, భవనంపైనా పూలవనం.. కార్యాలయంలో ఎక్కడికక్కడ కుండీల్లో మొక్కలు ఇలా ఎటు చూసినా పచ్చదనంతో.. స్వచ్ఛమైన గాలి రైలు నిలయం సొంతం. 8.71 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ కార్యాలయంలో 27.5 శాతం మేర పార్కులున్నాయి. ఇక భవనంలో ఉన్న కుండీల్లోని మొక్కలనూ కలుపుకొంటే మొత్తం పచ్చదనం 46 శాతంగా నమోదైంది. సూర్యకాంతిని ఒడిసి పట్టి.. భవనంలోకి ప్రతిబింబాల ద్వారా వెలుగులు ప్రసాదించే మొట్టమొదటి కార్యాలయంగానూ ఇది పేరుగాంచింది. భవనం పైకప్పు అంతా సౌరపలకలతో నిండిపోయి కనిపిస్తుంది. వీటి నుంచి ఉత్పత్తయ్యే విద్యుత్తుతో ఏటా రూ. 13.02 లక్షలను ఆదా చేస్తున్నారు.



● ఠాణా చుట్టూ తిరిగే పనిలేదు
● మహిళల ఫిర్యాదులు... గృహహింస కేసుల సత్వర పరిష్కారం
● 90 రోజుల్లో నిందితులపై అభియోగ పత్రాలు

"2016లో నమోదైన కేసుల్లో విచారణ, పరిష్కారానికి 190 రోజులు పట్టగా... 2017లో 87 రోజుల్లో కేసు విచారణ ప్రక్రియను ముగించి న్యాయస్థానాల్లో అభియోగ పత్రాలను సమర్పించాం. భవిష్యత్తులో విచారణ రోజులను మరింత తగ్గించేందుకు ప్రణాళికను అమలు చేయనున్నాం."

– అవినాశ్ మహంతి, డీసీపీ

ఫిర్యాదులు... కేసులు (2017)

- ఫిర్యాదులు... 922
- కౌన్సెలింగ్‌తో పరిష్కారం... 386
- ఫ్యామిలీ కౌన్సెలింగ్ కేంద్రంలో ఫిర్యాదులు.. 286
- నమోదైన కేసులు... 250

ప్రదక్షిణలొద్దు!

ఈనాడు, హైదరాబాద్

నగరంలోని మహిళా పోలీస్ ఠాణాకు నిత్యం పదుల సంఖ్యలో బాధితులు వస్తూనే ఉంటారు. వేధింపులు, చిత్రహింసలు... ఇతరత్రా సమస్యలపై ఫిర్యాదులు చేసేందుకు యువతులు, గృహిణులు, వారి కుటుంబ సభ్యులు వచ్చి పోలీసులను కలుస్తున్నారు. బాధితుల ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసులు నమోదు చేస్తున్నారు. దర్యాప్తు ప్రక్రియ ప్రారంభమయ్యేసరికి సమస్యలు తెరపైకి వస్తున్నాయి. నిందితులు తప్పించుకుని పోవడం, సాక్షులు పోలీస్ ఠాణాకు వచ్చేందుకు ఇష్టపడక పోవడంతో కేసుల విచారణ, పరిష్కారం నెలల తరబడి కొనసాగుతోంది. బాధితుల ఆవేదనను పరిగణనలోకి తీసుకున్న పోలీస్ ఉన్నతాధికారులు 498ఏ కేసుల్లో సాధ్యమైనంత వేగంగా కేసులను పరిష్కరించాలని నిర్ణయించారు. వెంటనే కార్యాచరణ ప్రారంభించడంతో ఏడాదిలో మార్పులు కనిపించాయి. సీసీఎస్, బేగంపేట మహిళా పోలీస్ ఠాణాల్లో 90 రోజుల్లో నిందితులపై న్యాయస్థానాల్లో అభియోగపత్రాలు సమర్పిస్తున్నారు.

సుప్రీం మార్గదర్శకాలు... ఆలస్యం

భార్యాభర్తల గొడవలు, 498ఏ కేసుల్లో సుప్రీంకోర్టు కొద్దినెలల క్రితం స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసింది. భార్యాభర్తలు పోలీస్ ఠాణాల్లో ఫిర్యాదులు చేయగానే... కేసులు నమోదు చేస్తే వారి కాపురాలు విచ్ఛిన్నమయ్యే అవకాశాలున్నాయని... దీన్ని నివారించేందుకు మూడుసార్లు భార్యాభర్తలకు కౌన్సెలింగ్ నిర్వహించాలని పేర్కొంది. అప్పటి నుంచి పోలీస్ అధికారులు సుప్రీంకోర్టు మార్గదర్శకాలను అమలు చేస్తున్నారు. స్వచ్ఛంద సేవా సంస్థలు, భరోసా కేంద్రంలో మూడుసార్లు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నారు. భార్యాభర్తల మధ్య భేదాభిప్రాయాలు సహజమని, కలిసి ఉండటం వల్ల పిల్లల భవిష్యత్తు బాగుంటుందని ప్రతి కౌన్సెలింగ్‌లో చెబుతున్నారు. మూడుసార్లు కౌన్సెలింగ్ చేసినా అభిప్రాయాలు మార్చుకోని దంపతులను మళ్లీ పోలీస్ ఠాణాకు పంపుతున్నారు. అప్పుడు పోలీసులు బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపడుతున్నారు. దర్యాప్తు చేసేటప్పుడు వివిధ కారణాలతో ఈ ప్రక్రియ ఆలస్యమవుతోంది.

90 రోజుల్లో అభియోగ పత్రాలు

బేగంపేట మహిళా పోలీస్ ఠాణాలో భార్యాభర్తల కేసుల దర్యాప్తు, విచారణ ప్రక్రియలో మార్పులు తీసుకురావాలని డీసీపీ సుమతి మహిళా పోలీస్ ఠాణా అధికారులు, సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఎలాంటి సమస్యలతో బాధితులు ఫిర్యాదు చేసేందుకు వస్తున్నారు? భార్యాభర్తల మధ్య విభేదాలను కౌన్సెలింగ్‌లో పరిష్కరించవచ్చా? ఇద్దరూ ఎడముఖం... పెడముఖంగా మారేందుకు దారితీసిన కారణాలేమిటి? అన్న అంశాలతో ఒక విశ్లేషణ పత్రాన్ని రూపొందించారు. బాధితులు ఫిర్యాదు చేయగానే... ఆ ఫిర్యాదు ఏ విభాగంలోకి వెళ్తుంది? ఏ స్థాయిలో వీరికి కౌన్సెలింగ్ ఇవ్వాలి? అని వెంటనే నిర్ధరణకు వస్తున్నారు. ఫిర్యాదు దశలోనే కేసులు కాకుండా కొన్నింటిని పరిష్కరిస్తున్నారు. భార్యభర్తల మధ్య ఏర్పడ్డ స్పర్థలను తొలగిస్తే కనీసం 30 శాతం ఫిర్యాదులు ప్రాథమిక దశలోనే తగ్గిపోతున్నాయని ఇన్‌స్పెక్టర్ జానకమ్మ తెలిపారు. ఇక నమోదైన ప్రతి కేసులో 90 రోజుల్లోపు న్యాయస్థానాల్లో అభియోగ పత్రాలను సమర్పిస్తున్నామని వివరించారు.



One can expect 3 to 5 VSAQs from these 4 lessons in inter exams and 5 questions in competitive exams. Inorder to cover all the basics, one must go through all Chapter and VSAQs along with solved problems. List out all important formulas at one place and be perfect with logarithms & square root based calculations for excellent score.

ప్రతిభ

What is critical temperature?

States of Matter, Stoichiometry, Thermodynamics, Chemical Equilibrium and Acids - Bases

2 Marks Questions

Q: Calculate Kinetic energy (in SI units) of 4 g of methane at –73°C.

A: $K.E = \frac{3}{2}\,nTR$

$= \frac{3}{2} \times \frac{4}{16} \times (-73 + 273) \times 8.314$

$= 1.5 \times 0.25 \times 200 \times 8.314$

$= 623.6$ J

Q: Calculate Kinetic energy of 5 moles of N_2 at 27°C.

A: $K.E. = \frac{3}{2}\,nTR = \frac{3}{2} \times 5 \times (27 + 273) \times 8.314$

$= 1.5 \times 5 \times 300 \times 8.314 = 18706.5$ J

Q: Which of the gases diffuses faster among N_2, O_2 and CH_4? Why?

A: At constant P & T, the rate of diffusion of a gas is inversely proportional to its molecular mass. CH_4 diffuses faster as it has least molecular mass (16 g/ mole).

Q: Calculate RMS speed, most probable speed of CO_2 gas at 27°C.

A: $U_{rms} = \sqrt{\frac{3RT}{M}}$

$= \sqrt{\frac{3 \times 8.314 \times (27 + 273)}{\frac{44}{1000}}}$

$= 4.42 \times 10^2$ m/sec

$U_{mp} = 0.8166 \times U_{rms} = 0.8166 \times 4.42 \times 10^2$

$= 3.36 \times 10^2$ m/sec

Q: State Dalton's law of partial pressures.

A: At constant temperature and volume, the total Pressure exerted by the mixture of non reactive gases is equal to sum of partial pressures of component gases (P_1, P_2)

$P_{total} = P_1 + P_2$

Q: What are standard ambient temperature and pressure (S.A.T.P) conditions?

A: 298.15 K temperature & 1 bar Pressure.

Q: Give the ratio of most probable (M.P), Average (AV) and R.M.S speeds of gas molecules.

A: $U_{M.P} : U_{AV} : U_{R.M.S}$

$= \sqrt{\frac{2RT}{M}} : \sqrt{\frac{8RT}{M}} : \sqrt{\frac{3RT}{M}}$

$= 1.000 : 1.128 : 1.224$

Q: What is critical temperature? Give its value for CO_2.

A: The temperature above which any gas can not be liquified by applying any pressure.

T_C of CO_2 = 30.98°C

Q: What is Surface tension? Give its units in SI System.

A: The downward force acting per unit length perpendicular to the line drawn on the surface of liquid. Units : Nm^{-1}

Q: What is coefficient of viscosity? Give its units in SI system.

A: The Force, when velocity gradient $\left(\frac{du}{dz}\right)$ is unity and the area of contact is unit area (A). Units: NS m^{-2}

$F = n.A.\frac{du}{dz}$

Q: What is "Compressibility factor"?

A: The ratio of actual molar volume of gas to molar volume of an ideal gas. For ideal gas

Z = 1. $Z = \frac{PV}{nTR}$

Q: What is "Boyle's temperature"?

A: The temperature at which a real gas obeys ideal gas equation over appreciable range of pressure.

Q: Give Vander Waals equation of state.

A: $\left(P + a\frac{n^2}{v^2}\right)(V - nb) = nTR$

a, b = Vander Waals constants

n = no. of moles, P = pressure, V = Volume,

T = absolute temp., R = Universal gas constant

Q: What is "disproportionation reaction"? Give 1 example.

A: The redox reaction in which an element undergoes oxidation as well as reduction.

$2\,H_2O_2 \rightarrow 2\,H_2O + O_2$

Q: State the "Law of multiple proportions".

A: When 2 elements combine to form 2 or more compounds, then the mass of one element that combines with a fixed mass of other element in the ratio of whole number.

eg. CO & CO_2

Q: Give 2 redox reactions related to environment.

A: ★ Use of liquid H_2 as fuel

★ Development of OZONE hole by CFCs.

Q: What do you mean by "Significant figures"?

A: Meaningful digits which are known with certainity. Eg: 4.007 has 4 significant figures.

Q: Calculate the no. of moles present in

a) 540 g. of glucose b) 200 g. of $CaCO_3$

A: (a) $n_{glucose} = \frac{mass}{g.m.mass} = \frac{540}{180} = 3$ moles

(b) $n_{CaCO_3} = \frac{mass}{g.m.mass} = \frac{200}{100} = 2$ moles

Q: The empirical formula (E.F.) of a compound is CH_2O. Its molecular weight is 90. Calculate the molecular formula of the compound.

A: E.F. = CH_2O

E.F.Wt. = 12 + 2(1) + 16 = 30

$n = \frac{M.F.Wt.}{E.F.Wt.} = \frac{90}{30} = 3$

M.F. = $(E.F.)_n = (CH_2O)_3 = C_3H_6O_3$

Q: Assign oxidation number of underlined elements

a) $\underline{Cr}_2O_7^{-2}$ b) $Ca\underline{O}_2$ C) $\underline{O}F_2$ d) $K_2\underline{Mn}O_4$

A: a) $\underline{Cr}_2O_7^{-2}$

2x + 7 (–2) = –2

∴ x = 6

b) $Ca\underline{O}_2$

+ 2 + 2x = 0

∴ x = –1

(c) $\underline{O}F_2$

x + 2 (–1) = 0

x = +2

d) $K_2\underline{Mn}O_4$

2 (+1) + x

+ 4 (–2) = 0

∴ x = +6

Q: Calculate normality of H_2SO_4 solution if 50 ml of it completely neutralises 250 ml of 0.1 N $Ba(OH)_2$ solutions.

A: $V_1N_1 = V_2\,N_2$

$N_1 = \frac{V_2\,N_2}{V_1} = \frac{250 \times 0.1}{50}$

= 0.5 N



Q: Calculate the volume of 0.1 M $KMnO_4$ required to react with 100 ml of $H_2C_2O_4.2H_2O$ solution in presence of H_2SO_4?

A: 2 Moles of $KMnO_4$

= 5 Moles of $H_2C_2O_4.2H_2O$

$\frac{V_1M_1}{n_1} = \frac{V_2M_2}{n_2}$

$V_1 = \frac{V_2M_2n_1}{n_2M_1} = \frac{100 \times 0.1 \times 2}{5 \times 0.1} = 40$ ml

Q: What is the sign conversion of a) work done on the system and b) work done by the system?

A: a) work done on the system = +Ve

b) work done by the system = –Ve

Q: What are "intensive" and "extensive" properties?

A: **Intensive property:** The property of a system which depends upon the total amount of the material. eg: Mass, Volume

Extensive property: The property of a system which doesn't depend upon the total amount of material. eg: Density, Viscosity

Q: The equilibrium constant for a reaction is 10. (T = 300 K). What will be the value of Δ G°?

A: Δ G° = –2.303 RTlog K_c

= –2.303 × 8.314 × 300 × log 10

= –2.303 × 8.314 × 300 × 1 = –5.744 K.J

Q: State 3rd law of thermodynamics.

A: The entropy of a pure and perfect crystal is zero at absolute zero temperature.

$\lim_{T \to 0} S = 0$

Q: Define "Enthalpy".

A: The total heat content of a system at constant pressure & temperature.

Q: Define "Entropy", "Standard molar entropy".

A: **Entropy:** The degree of disorderness of molecules of the system.

Standard molar entropy: The entropy of 1 mole of a substance at 1 atom pressure & 25°C.

Q: What is "Gibbs energy"?

A: The amount of energy available from a system which can be converted to useful work at constant Pressure & Temperature.

Q: Enthalpies of formation of CO, CO_2, N_2O and N_2O_4 are –110, –393, 81 and 9.7 K.J mol^{-1} respectively. Find the value of Δ_rH for the reaction $N_2O_4 + 3CO \rightarrow N_2O + 3\,CO_2$.

A: $\Delta_rH = H_{products} - H_{reactants}$

$= [3\,H_{CO_2} + H_{N_2O}] - [H_{N_2O_4} + 3H_{CO}]$

= [3 × (–393) + 81] – [9.7 + 3(–110)]

= –778 K.J

Q: What is "homogeneous equilibrium"?

A: The equilibrium in which all the reactants and the products are present in same phase

$N_2\,(g) + 3\,H_2\,(g) \rightleftharpoons 2\,NH_3\,(g)$



Writer:
ANS Sankara Rao
Subject Expert

Q: What is "heterogeneous equilibrium"?

A: The equilibrium in which reactants & products are present in different phase.

$CaCO_3\,(s) \rightleftharpoons CaO\,(s) + CO_2\,(g)$

Q: What is meant by "dynamic equilibrium"?

A: The reversible reaction in which the rate of forward reaction is equal to the rate of backward reaction and both are taking place even at equilibrium state.

Q: Calculate pH of 0.1825% HC*l* aqueous solution.

A: $[H^+] = N = \frac{0.1825}{37.5} \times \frac{1000}{100} = 5 \times 10^{-2}$

pH = –log [H+]

pH = –log [5 × 10^{-2}] = –[log 5 + log 10^{-2}]

= –[0.6990 – 2] = 1.3010

Q: Calculate pH of 10^{-8} M NaOH.

A: $[OH^-] = [OH^-]_{NaOH} + [OH^-]_{H_2O}$

$= 10^{-8} + 10^{-7} = 10^{-7}\,(10^{-1} + 1)$

$= 1.1 \times 10^{-7}$

pOH = –log[OH^-]= –log[1.1 × 10^{-7}] = 6.96

∴ pH = 14 – pOH= 14 – 6.96 = 7.04

Q: Calculate pH of 0.05 M $Ba(OH)_2$ solution.

A: $[OH^-] = N = 2 \times 0.05 = 0.1 = 10^{-1}$

pOH = –log[OH^-] = –log[10^{-1}] = –(–1) = 1

pH = 14 – pOH = 14 – 1 = 13

Q: Define pH.

A: Negative logarithm of H^+ ion concentration

pH = –log [H+]

Q: What is "Solubility Product"?

A: The product of concentration of Cations & Anions present in saturated salt solution.

Units: $(moles/lit)^n$

Q: 50 ml of NH_4OH & 25 ml of 2M NH_4Cl were mixed to make a buffer. What is its pH if its Pk_b is 4.8

A: $pOH = p^k_b + \log\frac{M_sV_s}{M_bV_b}$

$= 4.8 + \log\frac{2 \times 25}{0.1 \times 50} = 4.8 + 1 = 5.8$

∴ pH = 14 – pOH

= 14 – 5.8 = 8.2

Q: All the bronsted bases are Lewis bases. Explain.

A: Bronsted base is proton acceptor.

$NH_3 + H^+ \rightarrow NH_4^+$. Lewis base is electron pair donor. Where NH_3 can accept a proton (H^+) and donates lone pair of electrons to H^+ ion. So NH_3 is Bronsted base as well as Lewis base.

Q: Classify the following solutions of salts into acidic and basic $AlCl_3$, Na_2CO_3, $CuSO_4$, CH_3COONa.

A: **Acidic:** $CuSO_4$ & $AlCl_3$

Basic: CH_3COONa & Na_2CO_3

Q: What are 'London Forces'?

A: Forces of attraction between 2 temporary dipoles. Eg: n-pentane.

Send your feedback to...
pratibhadesk@eenadu.net



ప్రపంచ వాణిజ్య సంస్థ అంతర్జాతీయ వాణిజ్యాన్ని నియంత్రించడానికి ఏర్పాటైంది. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద అంతర్జాతీయ ఆర్థిక సంస్థ. భాగస్వామ్య దేశాల మధ్య జరిగే వస్తువులు, సేవలు, మేధోసంపత్తి హక్కుల వాణిజ్యాన్ని నియంత్రించడం, వాణిజ్య సంబంధాలను సమర్థంగా నిర్వహించేందుకు అనువైన కార్యాచరణను రూపొందించడం, వివాదాలను పరిష్కరించడం దీని ప్రధాన బాధ్యతలు. తాజాగా జరిగిన ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీఓ) 11వ మంత్రుల స్థాయి సదస్సు ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలకు ఏ పరిష్కారం చూపకుండానే ముగిసింది.

ప్రతిభ

ఆహారానికి ఏదీ భద్రత...?

జనరల్ స్టడీస్

డబ్ల్యూటీవో మంత్రుల స్థాయి సదస్సు - 2017

ప్రపంచ వాణిజ్య సంస్థ 11 వ మంత్రులు స్థాయి సదస్సు అర్జెంటీనా రాజధాని బ్యూనస్ ఎయిర్స్‌లో డిసెంబరు 10 నుంచి 13 వరకు నాలుగురోజుల పాటు జరిగింది. ఈ సదస్సులో 164 సభ్య దేశాలు పాల్గొన్నాయి. సేవా వాణిజ్యాన్ని సులభతరం చేయడం, ఈ-కామర్స్ సేవలు, మార్కెట్ సౌలభ్యం, దేశీయ నియంత్రణలు, ఆహారభద్రత, వాణిజ్యం - మహిళా సాధికారిత తదితర అంశాలపై చర్చ జరిగింది. ఈ సమావేశాల్లో ఆహారధాన్యాల నిల్వ, రాయితీల సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆశించినా ఎలాంటి పరిష్కారం చూపకుండానే చర్చలు ముగిశాయి. బహుళైచ్ఛిక వాణిజ్య విధానాల విషయంలోనూ ఎలాంటి పురోగతి లేదు. అయితే మత్స్య సంపదపై రాయితీల నిషేధం విషయంలో సభ్యదేశాలకు ఉన్న నిబద్ధతపై 2019 కల్లా పరిష్కారాన్ని చూపుతామనే భరోసా ఇచ్చేందుకు మంత్రుల స్థాయి సమావేశం ప్రయత్నించింది.

- ✦ భారత్, చైనా సహా పలు అభివృద్ధి చెందుతున్న దేశాలు ఎలాంటి కఠినతర నిబంధనలు లేకుండా తమ తమ దేశాల్లో ఆహారభద్రతా కార్యక్రమాలను అమలు చేసేందుకు అమెరికా మోకాలడ్డింది. దీంతో చర్చలు విఫలమయ్యాయి. ప్రధాన విషయాలకు సంబంధించి నిర్ణయాలు తీసుకోవడంలో ప్రపంచ వాణిజ్య సంస్థలోని భాగస్వామ్య దేశాలన్నీ మూకుమ్మడిగా ఏకాభిప్రాయానికి రావాల్సి ఉంటుంది. కాబట్టి ఏ ఒక్క దేశమైనా కావాలనుకుంటే ప్రక్రియను ముందుకు సాగనీయకుండా చేయొచ్చు.
- ✦ 2001 లో ప్రపంచ వాణిజ్య సంస్థ ఆవిర్భావం నుంచి నేటి వరకు ఎన్నో అపరిష్కృత సమస్యలకు పరిష్కారాలను ప్రతిపాదించకుండానే 'కొత్త అజెండా'ను తెరమీదకు తెచ్చేందుకు యూరోపియన్ సమాఖ్య (ఈయూ) దేశాలు పావులు కదుపుతున్నాయి. ఆహారభద్రత సాధనలో అభివృద్ధి చెందుతున్న దేశాల హక్కులపై 2001 లో దోహాలో జరిగిన చర్చలు ఎటూ తేలకుండా ముగిశాయి. నాటి నుంచి నేటి వరకు ఆహారభద్రత హక్కుల విషయమై ఇతమిద్ధంగా తేలిందేమీ లేదు. సమావేశం అనంతరం వెలువరించాల్సిన మంత్రుల ప్రకటన కూడా రద్దయ్యింది. దీంతో భారత్ సహా పలు అభివృద్ధి చెందుతున్న దేశాలు తీవ్ర నిరాశకు గురయ్యాయి.
- ✦ సభ్య దేశాలు నిరాశకు గురవడం కొంత కటువైందైనప్పటికీ అవి ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని డబ్ల్యూటీఓ డైరెక్టర్ జనరల్ రాబెర్టో అజ్వేడో వ్యాఖ్యానించడం గమనార్హం. ఈ సమావేశాలకు భారత్ తరపున కేంద్రమంత్రి సురేశ్ ప్రభు హాజరయ్యారు. ఒక సభ్య దేశం వైఖరి కారణంగా ఎలాంటి నిర్ణయాలు లేకుండానే సమావేశాలు ముగిశాయని భారత్ ప్రకటించింది.

భద్రతలేని ఆహార హక్కు

ప్రపంచ వాణిజ్య సంస్థ మంత్రులు స్థాయి సమావేశంలో అమెరికా వ్యతిరేకత చూపినా భారత్ మాత్రం ఆహార భద్రత హక్కు విషయంలో అభివృద్ధి చెందుతున్న దేశాల పక్షాన గట్టిగానే వాదించింది. గత దశాబ్ద కాలంగా తమ దేశాల్లోని వ్యవసాయోత్పత్తులకు మద్దతు ధరలను చెల్లిస్తూ రైతులకు అండగా నిలుస్తున్న అమెరికా, యూరోపియన్ సమాఖ్య దేశాలు ఇదే విషయంలో అభివృద్ధి చెందుతున్న దేశాలకు మాత్రం మోకాలడ్డుతున్నాయి.

- ✦ సంపన్న దేశాలకు అనుకూలంగా రూపొందించుకున్న డబ్ల్యూటీఓ నిబంధనలను సవరించాలని భారత్, చైనా ప్రతిఘటించినా అడుగు ముందుకు పడలేదు. ఆది నుంచి భారత్ ఈ దిశగా పట్టిన పట్టు విడవకుండా కృషి చేస్తోంది. సన్న, చిన్నకారు, అల్పాదాయవర్గ రైతుల నుంచి సరైన మద్దతు ధరకు ధాన్యాన్ని సేకరించి, తిరిగి దారిద్ర్యరేఖకు దిగువనున్న ప్రజలకు ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా సరఫరా చేసే యంత్రాంగాన్ని మెరుగుపరిచి, పటిష్టవంతం చేసే దిశగా భారత్ సుదీర్ఘ కసరత్తు చేస్తోంది.
- ✦ డబ్ల్యూటీఓ నిబంధనల ప్రకారం రైతుల నుంచి సేకరించే వ్యవసాయ ఉత్పత్తులకు, ఆహార రాయితీల కింద ఇచ్చే మొత్తం సొమ్ము, ఆ దేశ మొత్తం ఆహార ఉత్పత్తుల విలువలో (1986-88 నాటి ధరల ప్రకారం) 10 శాతానికి మించకూడదు. ఒకవేళ అభివృద్ధి చెందుతున్న దేశాలు రైతులకు అంతకు మించి చెల్లించినట్లయితే దాన్ని వాణిజ్య నిబంధనల ఉల్లంఘనగా పరిగణిస్తారు. ఇలాంటి పరిమితులు తాము అమలు చేస్తున్న 'ఆహారభద్రత' కార్యక్రమానికి విఘాతం కలిగిస్తాయంటూ భారత్ తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేసింది. 2013 లో బాలిలో జరిగిన సమావేశంలో కూడా దీనిపై చర్చించారు. అప్పట్లో ఈ విషయమై ఒక అంగీకారానికి వచ్చి 'శాంతి నిబంధన' ప్రతిపాదించారు. ఇది ఒకరకంగా భారత్ లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాలకు రక్షణ కవచం లాంటిది. దీని ప్రకారం ఏ దేశమైనా ఈ 10 శాతానికి మించి చెల్లించరాదనే నిబంధనను ఉల్లంఘిస్తే దాన్ని డబ్ల్యూటీఓలో సవాలు/ ఫిర్యాదు చేయకూడదనేది ప్రధాన సారాంశం. ఈ శాంతి నిబంధన ఉన్నా భారత్ లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాల సార్వభౌమ హక్కులను కాలరాసి, రైతులకు ఆహార రాయితీలు ఇవ్వకుండా, కనీస మద్దతు ధర చెల్లించకుండా సంపన్న రాజ్యాలు ఒత్తిడి చేస్తున్నాయి. కాబట్టే భారత్ ఈ బ్యూనస్ ఎయిర్స్ సమావేశంలో 'శాంతి నిబంధన' లోని అంశాలను మరింత మెరుగుపరచి, ఆహార భద్రత సమస్యలకు శాశ్వత పరిష్కారాన్ని కనుక్కునేలా దీన్ని తీర్చిదిద్దాలని డిమాండ్ చేసింది. తృతీయ ప్రపంచ దేశాలు సైతం ఈ విషయంలో భారత్‌లో గొంతు కలిపాయి.
- ✦ నిజానికి అమెరికా, యూరోపియన్ దేశాలు ఉమ్మడిగా తమ రైతులకు ఏటా 16 వేల కోట్ల డాలర్లకు పైగా భారీ రాయితీలు ఇస్తున్నాయి. స్థూలదేశీయోత్పత్తిలో వ్యవసాయరంగం నుంచి సమకూరుతున్న వాటాలో అమెరికా తిరిగి సగభాగాన్ని రైతుల సబ్సిడీల కోసమే కేటాయిస్తోంది. అమెరికాతో పోలిస్తే భారత్ రాయితీల రూపంలో రైతులకు చెల్లిస్తున్నది అత్తెసరు మాత్రమే.

> అమెరికా సేంద్రియ సాగు, పర్యావరణ పరిరక్షణ పేరు చెప్పుకుని వ్యవసాయ స్థూలదేశీయోత్పత్తి వాటాలో 40 శాతం నిధులను 'గ్రీన్ బాక్స్' పేరిట రాయితీల రూపంలో రైతులకు చెల్లిస్తోంది. అయినా ప్రపంచవాణిజ్య సంస్థ వీటిని మార్కెట్ విచ్ఛిన్నకర రాయితీలుగా పరిగణించకపోవడం దారుణం. అమెరికా లాంటి సంపన్న దేశాలు 'గ్రీన్ బాక్స్' పేరుతో డబ్ల్యూటీఓ నిబంధనలకు చిక్కకుండా తప్పించుకుంటున్నాయి.

- ✦ సగానికిపైగా జనాభాకు వ్యవసాయమే జీవనాధారంగా ఉన్న, మూడోవంతు జనం అర్ధాకలితో అలమటిస్తున్న భారత్ లాంటి దేశంలోని పరిస్థితులు అమెరికాకు పూర్తి భిన్నం. రైతులకు మద్దతు ధరలు చెల్లించడంతో పాటు వ్యవసాయ ఉత్పాదకాలపై రాయితీలు ఇవ్వక తప్పదు. ఈ తరహా చర్యలు ప్రపంచ వాణిజ్య సంస్థ నిర్దేశించిన 'మార్కెట్ విచ్ఛిన్నకర' రాయితీల పరిధిలోకి వస్తాయని ఐరోపా, అమెరికా దేశాలు గొంతు చించుకుంటున్నాయి. ఈ రకమైన సంపన్న దేశాల దాష్టీకాన్ని భారత్ మొదటి నుంచీ అనేక వేదికలపై ఎప్పటికప్పుడు ఎండగడుతూనే వస్తోంది.
- ✦ 2013 లో బాలిలో, 2015 లో నైరోబీ సదస్సుల్లో వర్ధమాన దేశాలను కూడగట్టుకుని, న్యాయమైన తమ హక్కులు, బడుగు బలహీన వర్గాల ఆహార భద్రత కోసం, రైతులను ఆదుకోవడానికి భారత్ తన వాదనను గట్టిగానే వినిపించింది. ఆహార భద్రత హక్కుల కోసం కృషి చేస్తున్న అభివృద్ధి చెందుతున్న దేశాలపై 10 శాతం పరిమితి నిబంధనను ఎత్తేయాలని గతంలోనే 45 దేశాలను కూడగట్టుకుని డబ్ల్యూటీఓలో వాదించింది. కానీ అమెరికా, యూరోపియన్ సమాఖ్య దేశాలు భారత్ వాదనను తోసిపుచ్చాయి. ఈసారి మాత్రం వర్ధమాన దేశాల గళం మరింత పదునెక్కింది. చైనాతో సహా 100 కు పైగా దేశాలు మద్దతు ఇచ్చాయి. ఎలాంటి నిర్ణయం లేకుండా సమావేశాలు ముగిసినా అమెరికా తీరుపై ధిక్కార స్వరం మరింత పెరగడం ఆ దేశ వైఖరిలో మార్పు తెస్తుందేమో చూడాలి.

ప్రపంచ వాణిజ్యం - మహిళా సాధికారత

ఆహారభద్రత విషయంలో ఎటూ నిర్ణయం తీసుకోలేకపోయిన డబ్ల్యూటీఓ - 17 సమావేశం 'మహిళా సాధికారత' పట్ల మాత్రం చారిత్రాత్మక నిర్ణయాన్ని ప్రకటించింది. ప్రపంచంలో నాలుగింట మూడోవంతు దేశాలు సభ్యులుగా ఉన్న డబ్ల్యూటీఓ వర్తక, వాణిజ్యాల్లో మహిళల భాగస్వామ్యంపై ఎదురవుతున్న అవరోధాలను తొలగించడానికి సత్వర చర్యలకు ఉపక్రమించాలని నిర్ణయించింది. లింగ సమానత, మహిళా సాధికారత కోసం విశేషంగా మద్దతు ఇస్తున్న భారత్ డబ్ల్యూటీఓలో మైనార్టీ వర్గంలో ఉన్నా, బాగా ప్రభావితం చేసేదిగా ఉండి కూడా ఈ విషయంపై సానుకూలంగా వ్యవహరించలేదు. లింగ భేదం వాణిజ్య సంబంధమైన విషయం కాదని, వాణిజ్య సంబంధిత అంశాలకు - మహిళా సాధికారకతకు లంకె పెట్టడం సమంజసం కాదనే అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది.

- ✦ అభివృద్ధి చెందిన దేశాలు అవలంబిస్తున్న లింగపరమైన విధానాల్లో ఉన్నత ప్రమాణాలుగా పేర్కొంటున్నవి అభివృద్ధి చెందుతున్న దేశాల ఎగుమతులకు అడ్డుకట్ట వేయడమేకాక అభివృద్ధి చెందుతున్న దేశాలు తమ మహిళలకు ప్రోత్సాహం కల్పించడాన్ని పరోక్షంగా నియంత్రిస్తున్నాయి. అలాగే లింగసంబంధమైన అంశాలపై చర్యలు చేపట్టడానికి డబ్ల్యూటీఓ వేదికగా, ఒక సరైన వేదిక అవసరమని భారత్ అభిప్రాయపడింది. ఎందుకంటే ప్రపంచ వాణిజ్య సంస్థ అనేది కేవలం వాణిజ్య సంబంధ సంస్థ. వాణిజ్యేతర అంశాలైన కార్మికులు, పర్యావరణం- ప్రమాణాలు మొదలైనవి చర్చించడానికి డబ్ల్యూటీఓలో మరొక విభాగాన్ని ఏర్పాటు చేయడం సమంజసమని భారత్ అభిప్రాయం.
- ✦ ప్రపంచ వాణిజ్య సంస్థ చరిత్రలోనే తొలిసారిగా 119 సభ్య దేశాలు 'మహిళలు - వాణిజ్యం' అనే బ్యూనస్ ఎయిర్స్ డిక్లరేషన్‌కు మద్దతు ఇచ్చేందుకు అంగీకరించాయి. మహిళల వాణిజ్య భాగస్వామ్యంలోని ప్రతిబంధకాలను తొలగించేందుకు, ఆర్థిక - వాణిజ్య రంగంలో మహిళా సాధికారతను వేగవంతం చేసేందుకు ఇది దోహదం చేస్తుంది. డిక్లరేషన్‌లో పొందుపర్చిన కార్యాచరణ మహిళలకు మరిన్ని మెరుగైన ఉపాధి అవకాశాలను కల్పిస్తుందని డబ్ల్యూటీఓ పేర్కొంది. లింగ సమానత ద్వారా సాధికారత సాధ్యమవుతుందని, తద్వారా ఐక్య రాజ్య సమితి నిర్దేశించిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు ఇవి దోహదం చేస్తాయని పేర్కొంది.
- ✦ వాణిజ్యంలో మహిళల భాగస్వామ్యాన్ని పెంచడం ద్వారా మహిళలకు సమానావకాశాలను కల్పించడం సాధ్యమవుతుందని, తద్వారా ప్రపంచ స్థూల దేశీయోత్పత్తికి 2025 నాటికి 28 ట్రిలియన్ డాలర్లు జతకూడతాయని ఇంటర్నేషనల్ ట్రేడ్ సెంటర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అర్చనా గోంజాలెజ్ అభిప్రాయపడ్డారు.
- ✦ ఈ డిక్లరేషన్ మహిళల అభ్యున్నతికి ప్రతిబంధకంగా నిలుస్తున్న డబ్ల్యూటీఓ నిబంధనలను గురించి వెల్లడించడంలో విఫలమైందని, దీనికి బదులు అసమానతలు, అణిచివేతలకు దోహదం చేస్తున్న డబ్ల్యూటీఓ విధానాలకు ముసుగువేసి చూపించినట్లు ఉందని 160 దేశాలకు చెందిన మహిళా హక్కుల సంస్థలు ఒక సంయుక్త ప్రకటనలో ఖండించాయి. ప్రపంచంలోని అన్ని మహిళా హక్కుల సంఘాలు ఈ డిక్లరేషన్‌ను తిరస్కరించాయని, డబ్ల్యూటీఓ అనుసరిస్తున్న హానికారక విధానాల నుంచి దృష్టి మళ్లించడానికి చేపపిల్లలకు వేసిన ఎరగా దీన్ని ప్రకటించారని మహిళల న్యాయం, సంక్షేమ విభాగం, ఆసియా ఎకనామిక్ ఫోరం, గ్లోబల్ కో-ఆర్డినేటర్ కేట్‌లాపిన్ అభిప్రాయపడ్డారు.

> ప్రపంచ వ్యవసాయ వాణిజ్య నిబంధనలను ప్రజాస్వామికంగా సంస్కరించాలన్నదే భారత్ ప్రధాన ఆశయం. ఆకలి, దారిద్ర్యం నుంచి ప్రపంచానికి విముక్తి కల్పించాలనేది ఐక్య రాజ్య సమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో కీలకమైంది. ఆహారభద్రత కల్పనలో అభివృద్ధి చెందుతున్న దేశాల హక్కులను గౌరవించాల్సిన ఆవశ్యకత సుస్పష్టం.

- ✦ డబ్ల్యూటీఓ సభ్య దేశాలు, మద్దతుదారులు మాత్రం వాణిజ్య, ఆర్థిక లావాదేవీల్లో మహిళల వెనుకబాటుతనాన్ని సరిదిద్ది, వారిని ప్రోత్సహించేదిగా ఉందని, మహిళల ఆర్థిక స్వావలంబనకు ఇది దోహదం చేస్తుందని చెబుతున్నాయి. లింగ సమానత్వాన్ని దృష్టిలో ఉంచుకుని సభ్య దేశాలు విధానాలను రూపొందించి, మదింపు చేస్తాయని, దీని ప్రగతి నివేదిక 2019 లో విడుదల చేసే అవకాశం ఉందని ప్రపంచ వాణిజ్య సంస్థ పేర్కొనడం గమనార్హం. భారత్ మాత్రం ఈ చర్యను నిర్ద్వంద్వంగా తోసిపుచ్చింది.

ఈ-కామర్స్

ఈ-కామర్స్ సేవలపై ప్రపంచవ్యాప్త నిబంధనలు ఉండకూడదని భారత్ వాదిస్తోంది. ఇలాంటి నిబంధనలకు తాము వ్యతిరేకం కాకపోయినా ఇవి తమకు ఇబ్బందికరంగా ఉంటాయని భారత్ అభిప్రాయం. ఈ-ట్రాన్స్‌మిషన్‌పై సభ్యదేశాలు కస్టమ్ డ్యూటీ విధించడాన్ని నిషేధించేందుకు ఉద్దేశించిన మారటోరియాన్ని విస్తరించడంపై అంగీకారం తెలిపేందుకు భారత్ ముందస్తు షరతులు విధించింది.

- ✦ 1998 లో జరిగిన రెండో మంత్రుల స్థాయీ సమావేశంలో 'గ్లోబల్ ఈ-కామర్స్ డిక్లరేషన్'లో ఈ మారటోరియాన్ని అమల్లోకి తెచ్చారు. దీని ప్రకారం సభ్య దేశాలు తమ ఈ-ట్రాన్స్‌మిషన్ కార్యకలాపాలపై కస్టమ్స్ సుంకం విధించడాన్ని కొనసాగించవచ్చని నిర్ణయించారు. ఇది తాత్కాలికమే అయినా ప్రతి రెండేళ్లకోసారి జరిగే మంత్రుల స్థాయీ సమావేశంలో దీన్ని పొడిగించుకుంటూ వస్తున్నారు. అభివృద్ధి చెందిన దేశాలు మాత్రం ఈ-ట్రాన్స్‌మిషన్ కార్యకలాపాలపై కస్టమ్స్ సుంకం విధించేందుకు 'శాశ్వత మారటోరియం' విధించాలని డిమాండ్ చేస్తున్నాయి. ఈ చర్య అభివృద్ధి చెందుతున్న దేశాలు చూపుతున్న చొరవను ప్రభావితం చేసేదిగా ఉందని భారత్ అభిప్రాయపడింది. ఇలాంటి చర్యలు భారత్ సహా పలు దేశాల్లోని దేశీయ ఔషధ తయారీ పారిశ్రామిక రంగానికి హాని కలిగించవచ్చనేది అభివృద్ధి చెందుతున్న దేశాల వాదన. ప్రపంచ వాణిజ్య సంస్థకు చెందిన విభాగాల్లో రూపొందించిన వర్క్ ప్రోగ్రామ్ మార్గదర్శకాలు, ప్రస్తుతం అమల్లో ఉన్న విధానాన్ని అనుసరించి ఈ-కామర్స్‌పై చర్చలు కొనసాగించడానికి ఇతర సభ్యదేశాల అంగీకారాన్ని, మద్దతును బట్టి మారటోరియంపై భారత్ తన నిర్ణయాన్ని వెల్లడిస్తుందని పేర్కొంది.
- ✦ మొత్తానికి ఈ-కామర్స్‌పై ప్రతిబంధకంగా పరిణమిస్తున్న నిబంధనలను ఎత్తివేయాలని భారత్ లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాలు అభిప్రాయపడుతున్నాయి. అలాగే తమ దేశ సాఫ్ట్‌వేర్, అకౌంటింగ్ నిపుణులు, నర్సులకు ఇతర దేశాల్లో అవకాశాలు కల్పించాలని భారత్ కోరుతోంది.



రచయిత:
డాక్టర్ జి.వి.ఎల్. విజయ్‌కుమార్

హాయ్ బుజ్జీ!!



రంగు రంగుల పేపర్ వెయిట్‌లు...
వాటి లోపల్లోపల చిత్రమైన ఆకారాలు...
మధ్య మధ్యలో గాలి బుడగలు...
అక్కడక్కడా అలంకారాలు...
అన్నీ కలిసి గుండ్రటి ఆ గాజులో...
ఎలా దూరాయి చెప్మా?

పేపర్ వెయిట్.. తయార్!

మనం స్కూళ్లలో, కార్యాలయాల్లో గాజు పేపర్ వెయిట్‌లను చూస్తూనే ఉంటాం కదూ. పరీక్షించి వాటిని ఎప్పుడైనా చూశారా? లోపల బోలెడు రంగులుంటాయ్. ఆకులు, పువ్వుల్లాంటి డిజైన్‌లుంటాయ్. మధ్య మధ్య నీటి బిందువుల్లా కనిపించే గాలి బుడగలుంటాయ్. అవన్నీ లోపలికి ఎలా వెళ్లి ఉంటాయ్? ఎప్పుడైనా ఆలోచించారా? లోపలికి వెళ్లినట్టు ఎక్కడా దారి కనిపించదు. ఎక్కడా అతికినట్టూ అనిపించదు. మరి అంత అందంగా, గుండ్రంగా అవి ఎలా తయారవుతాయబ్బా?

తయారీ ఎలా?



◆ గాజు పేపర్ వెయిట్‌లను తయారు చేయడానికి మూల పదార్థంగా కరిగి ఉన్న గాజు ద్రవాన్ని వాడతారు. గాజు ముక్కల్ని 2000డిగ్రీల ఫారన్‌హీట్ దగ్గర మండించి ద్రవరూపంలోకి మారుస్తారు. అది ఒక కొలిమి దగ్గర ద్రవరూపంలో పై నుంచి కారుతుంటుంది. అక్కడ దూరం నుంచి గాలి ఊదడానికి వీలుగా ఉండేలా స్ట్రాలాంటి ఇనుప గొట్టాన్ని వాడతారు. దాని చివరను గాజు ద్రవం పడే దగ్గర పెట్టి గుండ్రంగా తిప్పుతూ ఉష్ణోగ్రతని తగ్గిస్తారు.



◆ అది కొంచెం కొంచెం గట్టి బడే సమయంలో చమ్కీల్లాంటివాటిని, రంగుల్నీ అద్దుతారు. పొడవు గొట్టాన్ని అటూ ఇటూ తిప్పుతూ మెత్తగా ఉన్న గాజును మెలికలు తిప్పి రకరకాల ఆకారాలు సృష్టిస్తారు.



◆ లోపలి డిజైన్ పూర్తయిన తర్వాత పైన మరోసారి గాజు ద్రవం పోసి గొట్టాన్ని గుండ్రంగా తిప్పుతారు. దాన్ని ఓ గుంట గరిటలాంటి దాంట్లో పెట్టి గుండ్రంగా తిప్పుతూ బంతి ఆకారం తెస్తారు.



◆ గొట్టానికి చివరిగా ఉన్న గాజు బంతిని చాకుతో కత్తిరించి అడుగుభాగాన్ని చదును చేస్తారు. అంతే. వేడి పూర్తిగా చల్లారే వరకూ పక్కన పెట్టి తర్వాత దాన్ని ప్యాక్ చేసేస్తారు. వాటినే మనం బజార్‌లో కొనుక్కుంటాం.


◆ ఇది సాధారణంగా గాజు పేపర్ వెయిట్ తయారీలో పాటించే విధానం. ప్రాంతాల్ని బట్టి ఈ విధానంలో కొన్ని మార్పులు ఉంటుంటాయి. కొన్నింటిని ఒక్కొక్కటిగా మనుషులే తయారు చేస్తే మరి కొన్ని ఫ్యాక్టరీల్లో పెద్ద ఎత్తున తయారవుతున్నాయి. గాజు పేపర్ వెయిట్‌లతోపాటు ఇప్పుడు ప్లాస్టిక్, రెజీన్‌లతో చేసిన పేపర్ వెయిట్‌లనూ ఎక్కువగా వాడుతున్నారు.


పుట్టింది ఎప్పుడంట?

● 1845 నుంచి 1860ల మధ్యలో తొలిసారిగా యాంటిక్ పేపర్ వెయిట్‌లను తయారుచేశారు.
● జస్టిన్ స్కాబర్ట్ అనే ఆయన మొదటగా వీటిని తయారు చేశారని చెబుతారు. ఎక్కడంటే ఫ్రాన్స్‌లో.
● ఇప్పుడు మనం చూస్తున్న గాజు వెయిట్‌లు మాత్రం 1940ల తర్వాత పుట్టినవే.

లోపల పువ్వులెలా?

● ద్రవపు గాజు మెత్తబడే సమయంలో ప్రత్యేకమైన పరికరాల్ని ఉపయోగించి చిన్న పువ్వులు, ఆకుల్లాంటి డిజైన్‌లను ముందే చేసి పెట్టుకుంటారు. వాటిని వెయిట్ తయారు చేసేప్పుడు లోపలే ముందు అందంగా పేరుస్తారు. రంగులు అద్దడం అయినా అంతే. నీటి బిందువుల్లా కనిపించాలనుకున్న చోట స్ట్రాలాంటి గొట్టంలో నుంచి గాలిని ఊదుతారు. దీంతో లోపల సన్నని గాజు బుడగలొస్తాయి.





దారి కనుక్కోండి!


సబ్జెక్ట్ ల్యాబ్ - సైన్స్

ఇక్కడున్న బొమ్మలు, వాక్యాల ఆధారంగా ఖాళీల్లో వచ్చే పదాలేంటో కనుక్కోగలరా?

1. We [ ] with our (nose)
2. We [ ] with our (eyes)
3. We [ ] with our (ear)
4. We [ ] with our (tongue)
5. We [ ] with our (hands)

జవాబులు: స్కూల్ సవాల్: 1. 1857 2. పోర్చుగల్ 3. రాయ్‌పూర్
కవలలేవి: 2,4 సబ్జెక్ట్ ల్యాబ్ - సైన్స్: 1.Smell 2.See
3.Listen 4.Taste 5.Touch

బింబా & బబ్లూ - అండమాన్‌లో సాహసాలు 1



ఛత్తీస్‌గఢ్ రాజధాని ఏది?

స్కూల్ సవాల్

1. మన దేశంలో సిపాయిల తిరుగుబాటు ఎప్పుడు జరిగింది?
2. వాస్కోడీగామా ఏ దేశస్థుడు?
3. ఛత్తీస్‌గఢ్ రాజధాని ఏది?



- షణ్ముఖరావు, తొమ్మిదో తరగతి
బి. నేతాజీ, ఏడో తరగతి,
జడ్పీహెచ్ స్కూల్, చల్లవానిపేట, శ్రీకాకుళం జిల్లా

ఆణిముత్యం

మంచిపనిని మించిన పూజలేదు, మానవత్వాన్ని మించిన సంపద లేదు

- మదర్ థెరిసా


నేర్చుకుందాం!

ఆంగ్లంలో చాలా పదాల్లో సైలెంట్ లెటర్స్ ఉంటాయి. తెలియక మనం వాటిని తప్పుగా పలికేస్తుంటాం. వాటి సరైన ఉచ్చారణ తెలుసుకుంటే సరి.

Thumb - థమ్
Subtle - సటల్

కవలలేవి?

ఒకేలా ఉన్న జతను పట్టుకోండి





మాట్లాడుతున్న కొండల్‌రెడ్డి

గ్రంథాలయాల అభివృద్ధికి కృషి

మర్పల్లి, న్యూస్‌టుడే: గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తామని గ్రంథాలయాల సంస్థ జిల్లా ఛైర్మన్ కొండల్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని గ్రంథాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలోని గ్రంథాలయాలను తరచూ సందర్శించి సమస్యలు తెలుసుకొని, పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. జిల్లా గ్రంథాలయంలో ఉచితంగా గ్రూప్-2, స్పోకెన్ ఇంగ్లీష్ నేర్పిస్తామని ఆసక్తి గల వారు తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. నవాబుపేట మండలంలోని గ్రంథాలయ అభివృద్ధికి జిల్లా పరిషత్ నుంచి రూ.10 లక్షలు మంజూరయ్యాయన్నారు. మర్పల్లిలో గ్రంథాలయం పూర్తిగా శిథిలావస్థలో ఉందని, దాని అభివృద్ధికి కోసం జడ్పీ నిధులు వెచ్చించి నూతన భవనం నిర్మిస్తామని తెలిపారు. పాఠకులకు కావాల్సిన సౌకర్యాలు పాఠ్యపుస్తకాలు, కథలు, నవలలు, పోటీ పరీక్షల కోసం అవసరమయ్యే పుస్తకాలను అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. తాగునీటి శుద్ధి కేంద్రం, ప్రహరీ, గేటు తదితర సౌకర్యాలు కల్పించి గ్రంథ పాలకుడిని నియమిస్తామని, మేజర్ పంచాయతీల్లో గ్రంథాలయాలను ఏర్పాటు చేస్తామన్నారు. వచ్చే ఏడాది నుంచి ఐటీఐ కళాశాల మర్పల్లిలోనే కొనసాగుతుందన్నారు. తొలుత గ్రంథాలయంలోని సౌకర్యాలపై ఆరా తీశారు. ఆయన వెంట తెరాస మండల సురేష్, మండల పరిషత్ ఉపాధ్యక్షులు అంజయ్య, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు రామేశ్వర్, తెరాస నాయకులు యాదవరెడ్డి, పాండురంగారెడ్డి, అశోక్, ఖాజ తదితరులు పాల్గొన్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: సొంతింటి కల నెరవేరాలంటే చేయాల్సిన దానాలు?, వాస్తురీత్యా విద్యుత్ ఉపకరణాలు ఏ దిశలో ఉండాలి?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: ఆడదే ఆధారం (సీత, విసు).

మధ్యాహ్నం

12-00: తెలుగు'రుచి': ఘుమఘుమలు 'వంకాయ ఉలవకారం', మీ చేతివంట 'పన్నీర్ చెనా కర్రీ', 'ఆలూ పాలక్‌రైస్', జస్ట్ ఎ మినిట్ 'కాజూ గోబీపకోడీ' తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: ఋతుగీతం (డైలీ సీరియల్), 04-30: వసంతం (డైలీ సీరియల్), 05-00: జీన్స్-2 (రిపీట్), 06-00: ఒకరి ఒకరు (డైలీ సీరియల్), 06-30: తేనెమనసులు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: జబర్దస్త్ - సూపర్‌హిట్ కామెడీ షో, 10-30: జబర్దస్త్ జల్సాటైం...

ఈటీవీ ప్లస్

ఉదయం

11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం

12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 డీజే రిపీట్
01:15 స్టే..పూలిష్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 నా షో నా ఇష్టం రిపీట్

సాయంత్రం

04:30 ఎక్స్‌ప్రెస్ రాజా
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి

07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 పోవే..పోరా
09:00 పటాస్
09:30 టాప్స్
10:00 క్రిరాక్ కిడ్స్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస - బ్రహ్మకుమారి (ఉ.6:00, రా.11:30)
- ★ యోగమంత్ర (ఉ.7:00, సా.6:00, రా.10:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.7:30, సా.6:30, రా.10:00)
- ★ అమృతం: డైరీ డిలైట్స్ (ఉ.8:00, మ.12:30, రా.8:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ.8:30, మ.1:00, రా.8:30)
- ★ కౌంట్ యువర్ కేలరీస్ (మ.1:30)
- ★ జీవనరేఖ చైల్డ్‌కేర్: మీ పిల్లలు ఆడుకునే బొమ్మలు - తీసుకోవాల్సిన జాగ్రత్తలు (ఉ.9:30)
- ★ జీవనరేఖ చైల్డ్‌కేర్: మీ పిల్లలు తక్కువ బరువుతో పుట్టారా? (మ.2:00, రా.7:00)
- ★ సుఖజీవనం (ఉ.10:00, మ.2:30, రా.9:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. చెడు అలవాట్లు - కీళ్ల నొప్పులు, 2. నొప్పి నివారణ మాత్రలు - వాస్తవాలు, 3. చెవిలో శబ్దాలు (ఉ.10:30)
- ★ ఆరోగ్యమస్తు: 1. మీ జుట్టు తీరు - మీ ఆరోగ్య స్థితి, 2. బాడీ పెయిన్స్ రావడానికి కారణాలు - పరిష్కారాలు, 3. మీ పళ్ళు జుంమంటున్నాయా? (మ.3:00, రా.9:00)
- ★ డా. ఈటీవీ: క్యాన్సర్ కేర్ (ఉ.11:00)
- ★ డా. ఈటీవీ: దంత సంరక్షణ (ఉ.11:15)
- ★ డా. ఈటీవీ: అజీర్తి సమస్యలు (మ.3:30, రా.7:30)
- ★ డా. ఈటీవీ: జనరల్ హెల్త్ (మ.3:45, రా.7:45)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలిషాపింగ్, 7-00: సన్‌రైజ్ సినిమా: ఇద్దరు కొడుకులు (శోభన్‌బాబు, రాధ) 10-00: మార్నింగ్ షో: నిత్యాకల్యాణం పచ్చతోరణం (చలం) మధ్యాహ్నం: 1-00: మాట్నీ: దొంగమొగుడు (చిరంజీవి, రాధిక) సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ఒక సినిమాకథ (రాజేంద్రబాబు) రాత్రి: 7-00: ఫస్ట్ షో: వాడె వీడు (ఎన్టీఆర్, మంజుల) 10-00: ప్రముఖ దర్శకుడు పి.సి.రెడ్డితో గుర్తుకొస్తున్నాయి... (రెండవ భాగం).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలీ చెనా ముల్లంగి పరాటా & మష్రూమ్ మఫిన్స్, **ఉ.8.00, రా.9.00: బ్రేక్ ఫాస్ట్ షో** - కీన్వ కాబూలినా టిక్కీ & జుకిని మిల్లెట్ మఫిన్స్, **ఉ.8.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్)** - మసాలా ఎనగై, **ఉ.9.30: సూపర్ భీమ్** - గేమ్ షో, **ఉ.11.00: గోరుముద్దలు** - సగ్గుబియ్యం టిక్కీస్, **ఉ.11.15, రా.8.30: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు)** - బ్రొకోలి సూప్, **ఉ.11.30, రా.8:00: గోదావరి నెయ్యి "బాబాయ్ హోటల్"** - జొన్న రొట్టె & పండుమిరపకాయ పచ్చడి, **మ.12.00, సా.5.45: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్)** - మిక్స్డ్ వెజ్ సాగూ, **మ.12.15, రా.10.15: మమ్మీస్ కిచెన్** - చెనా ఘూర్ గరం, **మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ (మొగలై స్టైల్)** - బెండకాయ మటన్ కర్రీ, **మ.12.45, సా.6.15: ఛాట్స్ & సూప్స్** - మేతి బార్లీ సూప్, **మ.1.00, సా.4.30: వావ్ ఏమి రుచి (పార్సీ క్యూసైన్)** - పార్సీ బిర్యానీ & పాలక్ ఈడ, **మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్)** వంకాయ బజ్జీ, **మ.1.45, రా.7.30: పెరటి రుచులు** - ఆయుర్వేదిక పెరటి మొక్కలు - ఇంటి చిట్కాలు, **మ.2.15: మటన్‌తో మస్తీ మస్తీ** - మటన్ ఖీమ బఠానీ రైస్ & గోంగూర మటన్, **మ.2.30, సా.6.00: మంత్రా డిటర్జెంట్ సోప్ "చోటా షెఫ్"** - టమాటో అటుకులు, **మ.2.45, రా.10.30: కారాలు, పొడులు** - ఉసిరి కారం & రాగి తీపి అట్టు పొడి, **మ.3.30: భళా మిస్టర్ బ్రహ్మచారి** - చికెన్ ఫ్రైడ్ రైస్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 0, 08-30 యువ (రి), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360 0, 02-30 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: పిల్లలు.. అత్యవసర పరిస్థితులు, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ సాయిబాబా మందిరం, అలంపురం, పశ్చిమ గోదావరి జిల్లా, 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం,07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 0, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రి), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 0, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీసంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360 0, 02-30 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ సాయిబాబా మందిరం, గంగారం, వికారాబాద్ జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: పిల్లలు.. అత్యవసర పరిస్థితులు, 05-00 ఘంటారావం, 05-30 కమర్షియల్ స్లాట్, 06-00 ఘంటారావం, 06-30 జైకిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 0, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 బీబీసీ ప్రపంచం, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఏ ఛానల్లో ఏముంది.. 04-01-2018

SVBC — ఉదయం: 05-30 తిరుప్పావై - గోదాస్తుతి, 06-30 శుభోదయం + నిత్యపూజలివిగో, 07-00 విష్ణు సహస్రనామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (తిరుప్పావడ సేవ), 08-00 శతమానం భవతి, 08-30 పూజకువేళాయె - దత్తాత్రేయస్వామి, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ శ్రీపద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 స్పెషల్ న్యూస్ + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్ర నామామృతం + లైవ్ డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, **సాయంత్రం:** 04-30 యక్షప్రశ్నలు, 05-00 లైవ్ ఎస్.డి. సేవ + స్పెషల్ న్యూస్ + ఆళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + ఖడ్గమాలస్తోత్రం, 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు నేను.. నా.. స్వామి, 08-30 మల్లికార్జున సుప్రభాతం - చాగంటి, 09-00 ఆలయదర్శనం - రామేశ్వరలక్ష్మణేశ్వర దేవస్థానం, 09-30 శివమహాపురాణం - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీరామ రసవాహిని - సాటులూరి గోపాల కృష్ణమాచార్యులు.

భక్తి TV — ఉదయం: 6-00 శ్రీసాయి హారతి, 6-30 సద్గురుస్తోత్రం, 7-00 అర్చన, 7-30 సాయి గీతామృతం, 8-00 పుణ్యక్షేత్రం, 8-30 జ్యోతి స్వరూపా అయ్యప్ప, 9-00 సంపూర్ణ మహాభారతం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 4-30 పుణ్యక్షేత్రం, 5-00 శ్రీకనకధారస్తోత్రం, 5-30 సాయిగీతామృతం, 6-00 సద్గురుస్తోత్రం, 7-00 భక్తివిశేషాలు,7-30 అమృతకలశం, 8-00 పరిహారం, 8-30 శ్రీమద్భగవద్గీత 9-00 దుర్గాసప్తశతి, 9-30 మహాభారత పాత్రలు, 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తివిశేషాలు, 11-00 గోదామృతం.

ZEE తెలుగు — ఉదయం: 06-30 ఎంజాయ్ ఎవ్రిడే లైఫ్, 07-00 టెలిషాపింగ్, 07-30 శుభోదయం, 08-30 సినిమా: నాగవల్లి 11-30 వారెవా, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్‌రష్ 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం (రిపీట్), 03-30 కల్యాణ వైభోగం (రిపీట్), **సాయంత్రం:** 04-00 బిగ్ సెలబ్రిటి చాలెంజ్ ఇంటర్‌నేషనల్, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 పున్నాగ, **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్దమందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 ఎవరే నువ్వు మోహిని, 09-00 కల్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 నా కోడలు బంగారం (రిపీట్),11-00 బిగ్ సెలబ్రిటి ఛాలెంజ్ ఇంటర్‌నేషనల్ (రిపీట్).

మా — ఉదయం: 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 హరహర మహాదేవ, 08-00 రాశి ఫలాలు దినఫలం, 08-30 జానకి రాముడు, 09-00 సినిమా: చంద్రలేఖ, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 అగ్నిసాక్షి (రిపీట్), 01-00 కుంకుమపువ్వు (రిపీట్), 01-30 చూపులు కలిసిన శుభవేళ, 02-00 కార్తీక దీపం, 02-30 సినిమా: యమదొంగ, **సాయంత్రం:** 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 అగ్నిసాక్షి, **రాత్రి:** 07-00 లక్ష్మీ కల్యాణం, 07-30 కార్తీకదీపం, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 సుందరకాండ, 09-30 పవిత్రబంధం, 10-00 నీలికలువలు, 10-30 దసరా వచ్చిందయ్య (రిపీట్).

GEMINI — ఉదయం: 06-00 టెలిషాపింగ్, 07-00 అమృతకలశం, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం (రిపీట్), 08-30 సినిమా: దేవుళ్లు, 11-30 నాగిని -2 (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్) 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 శిరిడి సాయి, 03-00 సినిమా: ఆ నలుగురు, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 జై జై వినాయక, 08-00 మాతృదేవోభవ, 08-30 శనీశ్వరుని దివ్యచరిత్ర, 09-00 నందిని, 09-30 బోల్ బేబీ బోల్ - సీజన్ 10, 10-30 సినిమా: ఆర్య.

HBO — ఉదయం: 06-00 స్టార్ ట్రెక్ 2: ది రాత్ ఆఫ్ ఖాన్, 07-56 ది కరాటే కిడ్ పార్ట్ 2, 09-59 బ్యాక్ టు ది ఫ్యూచర్ పార్ట్ 3, **మధ్యాహ్నం:**12-03 మ్యాన్ ఆఫ్ స్టీల్, 02-27 పుష్ ఇన్ బూట్స్, **సాయంత్రం:** 04-03 వే ఆఫ్ ది డ్రాగన్, 5-53 ది డిక్టేటర్ **రాత్రి:** 07-08 ది లాస్ట్ ఎయిర్‌బెండర్, 09-00 కుంగ్ ఫూ పాండా 2, 10-40 పాల్.

అన్నదాతలో... రేపు ఉదయం 6.30 గం.లకు

1. రబీ వరి పొలాల్లో ఎలుకల నిర్మూలన
2. వేరుశనగలో జిప్సం ఆవశ్యకత
3. పసుపు సాగులో ఇందూరు యువ రైతు ఆదర్శం

ఉచిత హెల్ప్‌లైన్ నెం.1800-425-4085కు ఉ.10-11 గం.ల మధ్య ఫోన్ చేయవచ్చు.

రైతేరాజు

జైకిసాన్‌లో... నేటి సాయంత్రం 6.30 గంటలకు

1. గుర్రపుడెక్కతో సేంద్రియ ఎరువు ప్రయోగాత్మకంగా ప్రారంభించిన ఐఐసిటి
2. ఆటోమేటిక్ స్టార్టర్ల స్థానంలో 'కిసాన్‌రాజా' కొత్త పరికరం పనితీరుపై రైతుల హర్షం

జైకిసాన్ కార్యక్రమాన్ని www.youtube.com/etv2jaikisan ద్వారా కూడా వీక్షించవచ్చు.

ఆరుతడి పైర్లలో సూక్ష్మనీటి పద్ధతులు



ప్రస్తుత పరిస్థితుల్లో నీటిని పొదుపుగా వాడుకోవాల్సిన అవసరం ఉంది. రబీ పంటల్లో నీటి యాజమాన్యం- పంటల పెరుగుదల, దిగుబడి, నాణ్యతలపై ప్రభావం చూపుతుందని వ్యవసాయాధికారి రవీందర్ తెలిపారు.

వ్యవసాయంలో నీటి వినియోగ సామర్థ్యం తక్కువగా ఉంది. వినియోగించే నీటిలో దాదాపు 60-70 శాతం వృథా అవుతోంది. దీని వల్ల సాగునీటి వృథా, భూసారం క్షీణించడం వంటి సమస్యలు వస్తున్నాయి. అధునాతన నీటి పారుదల విధానాలైన బిందు, తుంపర్ల సేద్య పద్ధతుల వల్ల దిగుబడి పెరగడమే గాకుండా, నీటి వినియోగ సామర్థ్యం పెరుగుతుంది.

నీరు ఎక్కువగా లభ్యమయ్యే చోట ఆ నీటిని విచ్చలవిడిగా వాడటం వల్ల సారవంతమైన భూములెన్నో చౌడు భూములుగా మారి పంటల దిగుబడి క్రమేణా తగ్గుతున్నాయి. నేలలు కోతకు గురవుతున్నాయి. ఆశించిన దిగుబడులు సాధించాలంటే నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలి. నీటిని పెట్టిన మొదటి మూడు రోజులలో నేల లోపలి పొరలు నీటితో నిండిపోయి పొరలలో ఉన్న గాలి బయటికి వెళ్ళిపోతుంది. దీనివల్ల నేలలో సామర్థ్యం కంటే ఎక్కువ నీరు నిల్వ ఉంటుంది. మొక్కలకు కావల్సిన పోషకాలు భూమిలో ఉన్నా మొక్కలకు లభ్యం కావు. దీని వల్ల మొక్కల పెరుగుదల ఆగిపోతుంది. కానీ బిందు సేద్య పద్ధతిలో నీటిని ప్లాస్టిక్ గొట్టాలు, ఇతర పరికరాలతో బిందువుల రూపంలో అన్ని మొక్కలకు సమానంగా మొక్క వేరు భాగానికి కావల్సినంత అందించవచ్చు. ఈ విధానం ద్వారా భూమిలో ఎప్పుడు తేమ మాత్రమే ఉండేలా చేయవచ్చు.

★ మొక్కజొన్న జల్లు వేసేటప్పుడు, పాలు పోసుకునేటప్పుడు, గింజ గట్టిపడే సమయంలో నీరు చాలా అవసరం. వేసవిలో 7-10 రోజులకొకసారి నీటితడి ఇవ్వాలి.

★ వేరుశనగలో విత్తిన వెంటనే ఒకతడి, తరువాత 20-25 రోజులకు, ఆ తరువాత పూత, కాత దశలో ప్రతి 10-15 రోజులకు ఒక తడి ఇవ్వాలి.

★ పొద్దుతిరుగుడు పువ్వులో ఆశించిన దిగుబడులు సాధించాలంటే మొగ్గతొడిగే దశ, పువ్వు వికసించే దశ, గింజ కట్టే దశలలో నీటితడి అవసరం.

★ నువ్వు పంటకు పూత, కాయ పెరుగుదల, గింజకట్టు దశల్లో తడులు తప్పక ఇవ్వాలి.

★ శనగ పంటలో విత్తిన 20-25 రోజులలో తడి ఇవ్వాలి. శనగ పంట ఎక్కువ నీటిని తట్టుకోదు. అవసరాన్ని బట్టి నీటి తడులు అందించాలి.

★ కుసుమ పంటకు తేమ ఉన్న బలమైన నేలల్లో సకాలంలో వేసిన పంటకు నీరు ఇవ్వాల్సిన అవసరం లేదు. తేలిక నేలలకు, ఆలస్యంగా విత్తిన పంటకు ఒకటి, రెండుసార్లు తడులు ఇవ్వాలి. పూత మొదలైన తరువాత నీరు పెట్టవద్దు.

– న్యూస్‌టుడే, జైనథ్ (ఆదిలాబాద్ వ్యవసాయం)

పాడి పరిశ్రమలో పాకల ప్రాధాన్యం

పాడి పశువులను విధిగా పాకల్లో ఉంచి పోషించడాన్ని ప్రతి రైతు కర్తవ్యంగా భావించాలి. వాతావరణ ప్రభావాల నుండి పశువులను కాపాడే పాకలను ఒక వరుసలో కానీ, రెండు వరుసల్లో కానీ కట్టేసేలా నిర్మించుకోవచ్చు. ఈ పాకల నిర్మాణానికి ప్రభుత్వం- ఉపాధి హామి పథకం ద్వారా తోడ్పాటునిస్తోంది. గాలి, వెలుతురు ధారాళంగా వచ్చేలా పాకలను గడ్డితో గానీ, షెడ్ రేకులతో గానీ కప్పి నిర్మించుకోవచ్చు. పాకల్లో దాణా, పశుగ్రాసం తినేందుకు 'మేంజర్', పశువుల నుండి వెలువడే మూత్రం, పేడ వెళ్లడానికి కాలువలు నిర్మించాలి. పాకల్లో నేల జరుడుగా కాక, కాస్త గరుకుగా ఉండాలి. పాడి పశువులు కూర్చున్నప్పుడు, శరీర బరువులో సగానికిపైగా వాటి మోకాళ్ళపై పడుతుంది కాబట్టి ప్రస్తుతం మార్కెట్లో లభించే రబ్బర్ మ్యాట్లను పరచడం మంచిది.

తక్కువ ధరలో పాకల నిర్మాణం చేపట్టాలి. నిర్ణీత కాల వ్యవధిలో సున్నం వేయించాలి. పశువుల మలమూత్రాలు నీటితో జారిపోయేలా వాలు ఉండేలా పాకలు నిర్మించాలి. ఒకే వరుస కానీ, రెండు వరుసలు కానీ పశువులను కట్టి మేపడం, పాలు పిండటం వల్ల పశువులు వాతావరణ తీవ్రతకు గురికావు. వ్యాధుల నివారణ కూడా సులభం అవుతుంది.

షెడ్‌లు కట్టే రైతులను ప్రోత్సహించేలా షెడ్‌లకు బీమా సౌకర్యం కల్పించేందుకు రైతులను ప్రోత్సహించాలి. షెడ్‌కు దగ్గరలోనే నీటి సౌకర్యం ఉండాలి. షెడ్‌నుండి వచ్చే పశువుల మూత్రం, పేడ, దగ్గరలోని పశుగ్రాస క్షేత్రాలకు మళ్ళించాలి. దీనిద్వారా పశుగ్రాసాలకు సహజంగా ఎరువు లభిస్తుంది. ఒకటి, రెండు పశువులున్నా పాక నిర్మాణం చేపట్టాలి. అగ్ని ప్రమాదాల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు కల్పించాలి. పాకల వల్ల చలి, ఎండబారి నుండి పశువులకు రక్షణ లభిస్తుంది. పశువుల ఆరోగ్యం మెరుగ్గా ఉండి, పాల దిగుబడి పెరుగుతుంది.

– మధుసూదనరావు, విజయ డెయిరీ, ఆదిలాబాద్

తేజోధర్ విజృంభణ

వెస్లీ విజయం ● స్ప్రైట్ ఈసీసీ కప్- 2017


తేజోధర్ (5/6)

ఈనాడు, హైదరాబాద్: తేజోధర్ (5/6) విజృంభించడంతో స్ప్రైట్ ఈనాడు ఛాంపియన్ క్రికెట్ (ఈసీసీ) కప్- 2017లో వెస్లీ డిగ్రీ కళాశాల సత్తాచాటింది. నారాయణ విద్యా సంస్థల సహకారంతో జరుగుతున్న ఈ టోర్నీలో బుధవారం ప్రసాద్ మైదానంలో సీనియర్స్ మ్యాచ్‌లో వెస్లీ 32 పరుగుల ఆధిక్యంతో డాక్టర్ బీవీ రాజు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీపై విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన వెస్లీ 10 ఓవర్లలో 2 వికెట్లకు 115 పరుగుల భారీ స్కోరు నమోదు చేసింది. వికాస్ (38; 18 బంతుల్లో 7x4, 1x6), సందీప్ (33; 21 బంతుల్లో 7x4), ప్రజ్వల్ (24; 14 బంతుల్లో 2x4, 1x6) చెలరేగారు. అనంతరం డాక్టర్ బీవీ రాజు కళాశాల 10 ఓవర్లలో 7 వికెట్లకు 83 పరుగులు చేసింది. తేజోధర్ ఐదు వికెట్లు తీసి జట్టుకు విజయాన్ని అందించాడు. విశ్వేశ్వరయ్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌కు వాకోవర్ లభించింది.


వెస్లీ డిగ్రీ కళాశాల ఆనందోత్సాహం

మెరిసిన నాగరాజు: నాగరాజుగౌడ్ ఆల్‌రౌండ్ నైపుణ్యం కనబరచడంతో ప్రసాద్ మైదానంలో జరిగిన మ్యాచ్‌లో వివేకవర్ధిని ఇంజినీరింగ్ కళాశాల 8 పరుగుల ఆధిక్యంతో మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలపై గెలుపొందింది. టాస్ నెగ్గి మొదట బ్యాటింగ్ చేసిన వివేకవర్ధిని 10 ఓవర్లలో 3 వికెట్లకు 94 పరుగులు సాధించింది. నాగరాజుగౌడ్ (40; 28 బంతుల్లో 7x4) రాణించాడు. బదులుగా మల్లారెడ్డి కళాశాల 10 ఓవర్లలో 3 వికెట్లకు 86 పరుగులు చేసింది. అశ్విత్ (52; 36 బంతుల్లో 6x4, 2x6) పోరాటం వృథా అయింది. నాగరాజుగౌడ్ (2/9) బౌలింగ్‌లోనూ ప్రతిభ కనబరిచాడు.

★ సీనియర్స్: ★ ఏవీ కళాశాల: 84/1 (సతీశ్ 23 నాటౌట్, మనోహరన్ 21 నాటౌట్, హృదయ్ 25, అజయ్‌నాయక్ 1/19), ఈథమ్స్ డిగ్రీ కళాశాల: 85/5 (కుశాల్ 35 నాటౌట్, కౌశిక్ 13, అజయ్ 2/12, సమీర్ 2/16), ★ ఆర్‌జీ కేడియా కాలేజ్ ఆఫ్ కామర్స్: 56/4 (సుందర్ 17, సూర్య తేజ 1/1, అమిత్ 1/7), భవన్స్ వివేకానంద కళాశాల: 61/3 (రేవంత్ 17 నాటౌట్, ఆకర్ష్ 15, సాయికిరణ్ 2/15), ★ సెయింట్ జోసెఫ్స్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల: 47/9 (అరవింద్ 13, షకీల్ 2/6, విఘ్నేష్ 2/7, రాజ 2/12), జేఎన్‌టీయూహెచ్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్: 48/5 (ఆశిష్ 28, భాను 1/2), ★ వెస్లీ డిగ్రీ కళాశాల: 115/2 (వికాస్ 38, సందీప్ 33, ప్రజ్వల్ 24, ఖలీద్ 1/23), డాక్టర్ బీవీ రాజు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ: 83/7 (రాజు 26, ఖలీద్ 19, తేజోధర్ 5/6, అఖిల్ రాథోడ్ 1/9), ★ విశ్వ విశ్వాని స్కూల్ ఆఫ్ బిజినెస్: 105/5 (అన్వేష్ 31, అజయ్ 25, ప్రేమ్ 1/19), తిరుమల ఇంజినీరింగ్ కళాశాల: 93/2 (సుమన్ 38 నాటౌట్, పవన్ 22, విజయ్ 1/10), ★ చైతన్య భారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ: 94/8 (జ్ఞాని 26 నాటౌట్, నవీన్ 18, హర్షిత్ 4/11, గిరి 1/11), ఆర్‌జీ కేడియా ఇంజినీరింగ్ కళాశాల: 66/6 (వినోద్ 32 నాటౌట్, ఆహన్ 2/15, అనిల్ 2/12), ★ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్: 76/8 (విజయ్ 27, అనిల్ 2/9, రిత్విక్ 2/19), సెయింట్ మార్టిన్స్ ఇంజినీరింగ్ కళాశాల: 78/6 (రిత్విక్‌యాదవ్ 26, శివశంకర్ 3/10, నగేశ్ 2/15), ★ బీజేఆర్ ప్రభుత్వ కళాశాల: 71/9 (నారాయణ నాయక్ 13, అలీ ఖురేషి 12, సాయికిరణ్ 12, లోకేశ్ 2/13, వీరేశ్ 1/7, రాజేశ్ 1/11), వసుంధర డిగ్రీ కళాశాల: 64/8 (రాజేశ్ 12, అలీ ఖురేషి 3/10, సాయికిరణ్ 2/12, ప్రశాంత్ 2/19), ★ శ్రీవెంకటేశ్వర బీపీఈడీ: 55/9 (ప్రవణ్ 11, లక్ష్మణ్ 11, రాహుల్ 3/6, శ్రవణ్ 2/6, శ్రీనివాస్ 2/7), అరోరా కళాశాల: 43 (ఆశిష్ 11, యాదగిరి 2/3, నవీన్ 1/5, వేణుకుమార్ 1/12), ★ వివేకవర్ధిని ఇంజినీరింగ్ కళాశాల: 94/3 (నాగరాజుగౌడ్ 40, ధరణ్ 18, శ్రవణ్ 1/17, సచిన్ 1/18, సాయివిలాస్ 1/18), మల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల: 86/3 (అశ్విత్ 52, శ్రవణ్ 18 నాటౌట్, నాగరాజుగౌడ్ 2/9, మహేశ్ 1/12), ★ పెండేకంటి లా కళాశాల: 72/4 (శివదత్త 36 నాటౌట్, సిద్ధు 1/8, చిన్మయ్ 1/9, సాయి సందీప్ 2/15), వీఎన్ఆర్ విజ్ఞాన జ్యోతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ: 73/2 (చిన్మయ్ 40 నాటౌట్, జాన్ రాబర్ట్ 16, సాజిద్ 13 నాటౌట్, అభిషేక్ 1/17, చంద్రకాంత్ 1/21)

శుక్రవారం బాధ్యతలు స్వీకరించనున్న ఒమర్ జలీల్

వికారాబాద్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: వికారాబాద్ పాలనాధికారిగా ఒమర్ జలీల్‌ను ప్రభుత్వం నియమించిన విషయం తెలిసిందే. ఆయన శుక్రవారం పాలనాధికారిగా బాధ్యతలు చేపట్టనున్నారు. పూర్తి స్థాయి ఉన్నతాధికారి రావడంతో సమస్యలు పరిష్కారం కానున్నాయి. అభివృద్ధి పనుల్లో వేగం పెరగనుంది. ఇక కలెక్టర్ కార్యాలయం ప్రజలతో కళకళలాడనుంది.

పలు ప్రాంతాలకు ప్రత్యేక రైళ్లు

రైల్వేస్టేషన్ (విజయవాడ) న్యూస్‌టుడే: ప్రయాణికుల రద్దీ దృష్ట్యా పలు ప్రాంతాలకు ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్లు రైల్వే అధికారులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.



● **తిరుపతి - విశాఖపట్నం - తిరుపతి (ఏసీ ప్రత్యేక రైలు)**

రైలు నెంబరు 07487 ఏసీ ప్రత్యేక రైలు ఈ నెల 7, 14, 21, 28 ఫిబ్రవరి 4, 11, 18, 25 తేదీల్లో తిరుపతిలో రాత్రి 10.30కి బయలుదేరి మరుసటి రోజు ఉదయం 10.45కి విశాఖపట్నం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో ఇదే రైలు 07488 నెంబరుతో ఈ నెల 8, 15, 22, 29 ఫిబ్రవరి 5, 12, 19, 26 తేదీల్లో విశాఖపట్నంలో రాత్రి 7.20కి బయలుదేరి మరుసటి రోజు ఉదయం 8.10కి తిరుపతి చేరుకుంటుంది. ఈ రైలు రేణిగుంట, నెల్లూరు, ఒంగోలు, విజయవాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, రాజమండ్రి, సామర్లకోట, దువ్వాడ స్టేషన్లలో ఆగుతుంది.

● **కాచిగూడ - విశాఖపట్నం**

రైలు నెంబరు 07016 ప్రత్యేక రైలు ఈ నెల 6, 13, 20, 27 తేదీల్లో కాచిగూడలో సాయంత్రం 6.45కి బయలుదేరి మరుసటిరోజు ఉదయం 7.50కి విశాఖపట్నం చేరుకోనుంది. ఈ రైలు మల్కాజిగిరి, చర్లపల్లి, నల్గొండ, మిర్యాలగూడ, పిడుగురాళ్ల, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, రాజమండ్రి, సామర్లకోట, అన్నవరం, తుని, అనకాపల్లి, దువ్వాడ స్టేషన్లలో ఆగుతుంది.

● **విశాఖపట్నం - తిరుపతి**

రైలు నెంబరు 07479 ప్రత్యేక రైలు విశాఖపట్నంలో ఫిబ్రవరి 7, 14, 21, 28వ తేదీల్లో రాత్రి 7.05కి బయలుదేరి మరుసటిరోజు ఉదయం 9.25కి తిరుపతి చేరుకుంటుంది. ఈ రైలు దువ్వాడ, అనకాపల్లి, తుని, అన్నవరం, సామర్లకోట, రాజమండ్రి, తాడేపల్లిగూడెం, ఏలూరు, విజయవాడ, తెనాలి, చీరాల, ఒంగోలు, కావలి, నెల్లూరు, గూడూరు, రేణిగుంట స్టేషన్లలో ఆగనుంది.

● **తిరుపతి - కాచిగూడ**

రైలు నెంబరు 07146 ప్రత్యేక రైలు ఈ నెల 8, 15, 22 మార్చి 1వ తేదీల్లో తిరుపతిలో సాయంత్రం 5 గంటలకు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 6.30కి కాచిగూడ చేరుకుంటుంది. ఈ రైలు రేణిగుంట, శ్రీకాళహస్తి, గూడూరు, నెల్లూరు, ఒంగోలు, చీరాల, తెనాలి, విజయవాడ, మధిర, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, ఖాజీపేట, జనగాం స్టేషన్లలో ఆగుతుంది.

● **హైదరాబాద్ - విశాఖపట్నం - హైదరాబాద్**

రైలు నెంబరు 07148 ప్రత్యేక రైలు ఈ నెల 10, 12 తేదీల్లో హైదరాబాద్‌లో సాయంత్రం 5.45కి బయలుదేరి మరుసటిరోజు ఉదయం 8.15కి విశాఖపట్నం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో ఇదే రైలు 07147 నెంబరుతో ఈ నెల 11, 13 తేదీల్లో విశాఖపట్నంలో సాయంత్రం 6.50కి బయలుదేరి మరుసటి రోజు ఉదయం 9.45కి హైదరాబాద్ చేరుకోనుంది. ఈ రైలు దువ్వాడ, అనకాపల్లి, తుని, సామర్లకోట, రాజమండ్రి, నిడదవోలు, తణుకు, భీమవరం, ఆకివీడు, కైకలూరు, గుడివాడ, విజయవాడ, గుంటూరు, సత్తెనపల్లి, పిడుగురాళ్ల, మిర్యాలగూడ, నల్గొండ, సికింద్రాబాద్ స్టేషన్లలో ఆగుతుంది.

ఉత్సాహంగా ముగిసిన యువజనోత్సవాలు

వికారాబాద్ టౌన్, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతంలోని యువతి, యువకుల్లో ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు యువజనోత్సవాలు నిర్వహించారని ఎమ్మెల్యే సంజీవరావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రం వికారాబాద్‌లోని అంబేడ్కర్ భవనంలో జిల్లా స్థాయి యువజనోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం కళలకు అధిక ప్రాధాన్యం ఇస్తుందని అన్నారు. పల్లె కళలు కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తే మంచి కళకారులుగా గుర్తింపు తెచ్చుకుంటారని అన్నారు. జిల్లా స్థాయిలో వికారాబాద్ కేంద్రంలో ఈ ఉత్సవాలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఈలాంటి కార్యక్రమాలను గ్రామీణ యువతి, యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కళలతో పాటు విద్యను అభ్యసించడం ద్వారా మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. జిల్లా యువజన క్రీడల అధికారి హనుమంత్‌రావు మాట్లాడుతూ... గ్రామీణ యువతలో మంచి ప్రతిభ దాగి ఉందని అన్నారు. పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రతిభను ప్రదర్శించారని అన్నారు. అనంతరం యువతి, యువకులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ సత్యనారాయణ, జడ్పీటీసీ ముత్తార్‌షరీఫ్, ఎంపీపీ భాగ్యలక్ష్మి, ఎంపీడీఓ సత్తయ్య, ఉపాధ్యాయులు వీరకాంతం, నర్సిములు తదితరులు పాల్గొన్నారు.



గెలుపొందిన విజేతలు


మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజీవరావు

గెలుపొందిన విద్యార్థులు వీరే...

● హార్మోనియంలో మొదటి బహుమతి శివకుమార్, ద్వితీయ బహుమతి యాదగిరి, తృతీయ బహుమతి తిరుమలేష్‌లు అందుకున్నారు.

● తబలా విభాగంలో మొదటి బహుమతి మహేష్ కుమార్, ద్వితీయ బహుమతి శివకుమార్, తృతీయ బహుమతి దేవయ్యలు పొందారు.

● ఫ్లూట్ విభాగంలో యాదగిరికి మొదటి బహుమతి, అనిల్‌కుమార్‌కు ద్వితీయ బహుమతి.

● భరత నాట్యం విభాగంలో మొదటి బహుమతి భవానీ, ద్వితీయ బహుమతి నేహ

● కూచిపూడి నృత్యం విభాగంలో మొదటి బహుమతి పూజశ్రీ, ద్వితీయ బహుమతి శ్రావణిలు అందుకున్నారు.

తాండూరు

నేడు నవాంద్గీ శివదీక్ష మాలధారణ

బషీరాబాద్, న్యూస్‌టుడే: మండలంలోని నవాంద్గీ సంగమేశ్వరాలయంలో గురువారం శివ దీక్ష మాలధారణ కార్యక్రమం ఉంటుందని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. కర్ణాటక రాష్ట్రం హల్‌కట్టి శివాచార్యుల చేతుల మీదుగా శివదీక్ష మాలధారణ జరుగుతుందన్నారు. బషీరాబాద్‌తోపాటు పరిసర గ్రామాలకు చెందిన శివభక్తులు హాజరు కావాలని కోరారు.

హరితవనంగా రైల్వేస్టేషన్ పరిసరాలు



రైల్వే కాలనీ సమీపంలో ఇలా..



స్టేషన్ ముందు నాటిన మొక్కలు

తాండూరు పట్టణం, న్యూస్‌టుడే: తాండూరులోని రైల్వే స్టేషన్ సుందరంగా రూపుదిద్దుకుంటోంది. స్టేషన్ పరిసరాలు ప్రయాణికులకు ఆహ్లాదాన్ని పంచడానికి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా స్టేషన్ ముందు, రైల్వే ఉద్యోగుల నివాస గృహాల కాలనీ, అధికారులు కార్యాలయాలకు వెళ్లే దారులను తారు రోడ్లుగా మార్చారు. రోడ్డుకు ఇరువైపులా హరితహారం కింద మొక్కలు నాటారు. గత నెల 27న దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజరు వినోద్ కుమార్ యాదవ్ విద్యార్థులతో కలిసి ఇక్కడ మొక్కలు నాటారు. ఇక్కడ నాటిన 600 మొక్కల్లో దాదాపు అన్ని ఔషధ గుణం కలిగి ఉన్నాయి. మొక్కలను సంరక్షించేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ప్రయాణికులకు ఆహ్లాదంతో పాటు మంచి వాతావారణాన్ని అందించటానికి అధికారులు సంకల్పించారు. గుంతలమయంగా ఉన్న రోడ్డు కారణంగా గతంలో ప్రయాణికులు ఇబ్బందులు పడేవారు. కానీ కొత్తగా తారు రోడ్డు వేయడం వల్ల సమస్య తీరిందని ప్రయాణికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ఆదాయంలోనూ ముందు

కొత్తగా ఏర్పడిన వికారాబాద్ జిల్లా పరిధిలోని రైల్వే స్టేషన్లలో తాండూరు స్టేషన్ అభివృద్ధితోపాటు ఆదాయంలోనూ ముందుంది. ఇక్కడి నుంచి దేశంలోని దాదాపు అన్ని రాష్ట్రాలకు రైళ్ల రాకపోకలు జరుగుతున్నాయి. సుమారుగా ప్రతి రోజు 100 రైళ్ల వరకు ఈ స్టేషన్ ద్వారా ప్రయాణిస్తాయి. కనీసం 40 వేల మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. రోజుకు సుమారు రూ.4లక్షల వరకు ఆదాయం సమకూరుతోంది. ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించడానికి అధికారులు చర్యలు ముమ్మరం చేశారు. స్టేషన్‌లో ప్రయాణికుల కోసం విశ్రాంతి గదులు, తాగునీటి వసతి కల్పించారు.

మెరుగైన సౌకర్యాల కల్పన

సమస్యలూ ఉన్నాయి..

అభివృద్ధి పనులు జరుగుతున్నా స్టేషన్‌లో కొన్ని సమస్యలు ఉన్నాయి. తాండూరు మీదుగా వెళ్లే కొన్ని రైళ్లు ఇక్కడ ఆగడం లేదు. దీంతో ప్రయాణికులు కిక్కిరిసి వెళ్లాల్సి వస్తోంది. అదనపు బోగీల ఏర్పాటు కోసం జీఎంకు నాయకులు, ప్రజలు వినతిపత్రం అందజేశారు. దీనిపట్ల ఆయన సానుకూలంగా స్పందించారు. సమస్యను త్వరగా పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

తహసీల్దార్‌కు వినతి



వినతి పత్రాన్ని అందజేస్తున్న నాయకులు

కోట్‌పల్లి, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద తాగునీటి కోసం ఇటీవల నిర్మించిన ట్యాంకునకు ఆన్‌ఆఫ్ సౌకర్యం లేకపోవడంతో నీరంతా వృథాగా పోతోందని వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో తమ దుకాణాల ముందు బురదమయంగా మారుతోందని, ట్యాంకునకు ఆన్‌ఆఫ్ సౌకర్యం ఏర్పాటు చేయాలని తహసీల్దార్ బుచ్చన్నకు వినతిపత్రాన్ని అందజేశారు. దీంతో తహసీల్దార్ గ్రామ సర్పంచి నిర్మలతో చరవాణి ద్వారా మాట్లాడారు. ట్యాంకునకు ఆన్‌ఆఫ్ సౌకర్యం కల్పించి సమస్యను పరిష్కరించాలని కోరగా.. ఒకటి రెండు రోజుల్లో సమస్య పరిష్కారిస్తామని సర్పంచి తెలిపారు.

పేద విద్యార్థులకు దుస్తుల పంపిణీ

పెద్దేముల్, న్యూస్‌టుడే: గాజీపూర్ గ్రామంలో సీటీ కేబుల్ ఎండీ నర్సింహారెడ్డి అంగన్‌వాడీ కేంద్రంలో పేద పిల్లలకు దుస్తులు, నోటు పుస్తకాలను బుధవారం పంపిణీ చేశారు. తన తల్లి వెంకటమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. పేద పిల్లల అభివృద్ధి కోసం తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఇంద్రారెడ్డి ట్రస్టు ద్వారా మండలంలోని ఇతర గ్రామాలకు సేవలను విస్తరించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి ఆనందలక్ష్మి, ప్రధానోపాధ్యాయుడు మల్లారెడ్డి, అంగన్‌వాడీ టీచర్ జహంగీర్, వివిధ పార్టీ, సంఘాల నాయకులు రియాజ్, వెంకటేష్‌చారి తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతో మనసుకు ప్రశాంతత



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి మహేందర్‌రెడ్డి

తాండూరు పట్టణం, న్యూస్‌టుడే: ఆధ్యాత్మికతతో మనసుకు ప్రశాంతత చేకూరుతుందని మంత్రి మహేందర్‌రెడ్డి తెలిపారు. తాండూరు ఆర్యవైశ్య సంఘం, గీతా సత్సంగ్ సమితి ఆధ్వర్యంలో పట్టణంలో వారం రోజులుగా నిర్వహిస్తున్న 138వ విష్ణు సహస్రనామ అఖండ పారాయణ యజ్ఞం బుధవారం ముగిసింది. ముగింపు కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రతి మనిషి ఆధ్యాత్మికచింతనను అలవర్చుకోవాలన్నారు. ఆధ్యాత్మికత వల్ల ఆలోచనల్లో చురుకుదనం పెరుగుతుందన్నారు. గీతా సత్సంగ్ సమితి మందిరానికి పట్టణంలో స్థలం కేటాయిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమానికి వచ్చిన స్వాములు మంత్రిని ఆశీర్వదించారు. అనంతరం మంత్రి వారిని సన్మానించారు. కార్యక్రమాల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. భక్తులకు నిర్వాహకులు అన్నదానం ఏర్పాటు చేశారు. సంఘం అధ్యక్షులు సిద్దన్న, కార్యదర్శి శివకుమార్, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

అధికారుల తీరుపై అసంతృప్తి



దారిలో ఇలా పడిగాపులు

తాండూరు పట్టణం, న్యూస్‌టుడే: తాండూరు పురపాలక సంఘం కార్యాలయం బుధవారం డ్వాక్రా మహిళలతో కిటకిటలాడింది. రుణాలు మంజూరు చేయడానికి పొదుపు సంఘాల్లో సభ్యులుగా ఉన్న వారి ధ్రువపత్రాలు పరిశీలిస్తామని బ్యాంకు అధికారులు సంఘాలకు చెప్పారు. దీంతో తమకు రుణాలు మంజూరవుతాయని మహిళలు పెద్ద ఎత్తున కార్యాలయానికి తరలి వచ్చారు. పిల్లాపాపలతో ఉదయం 11 గంటలకే కార్యాలయానికి చేరుకున్నారు. మహిళలు వందల సంఖ్యలో తరలి రావటంతో కార్యాలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. కూర్చోవడానికి సరైన ఏర్పాట్లు లేకపోవడంతో మహిళలు ఇబ్బందులు పడ్డారు. వికలాంగులు వెళ్లడానికి ఏర్పాటు చేసిన దారి, ఉద్యానవనం, ఇలా ఎక్కడ పడితే అక్కడ కూర్చుని అధికారుల కోసం వేచి చూశారు. మధ్యాహ్నం దాటినా అధికారులు రాకపోవడంతో మహిళలు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇదే సమయంలో కార్యాలయానికి వచ్చిన తెదేపా ఫ్లోర్ లీడరు సుమీత్‌గౌడ్ అధికారుల తీరుపై మండిపడ్డారు. అందర్నీ ఒకే రోజు పిలిచి అధికారులు రాకపోవడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. అధికారులు మహిళలను అగౌరపరుస్తున్నారని ఆరోపించారు. అనాలోచిత నిర్ణయాల వల్ల ప్రజలను ఇబ్బందులకు గురి చేయవద్దని సూచించారు. మధ్యాహ్నం తర్వాత వచ్చిన అధికారులు ధ్రువపత్రాలను పరిశీలించారు.



హలో ఈనాడు

తాండూరు	: 8008902815
తాండూరు పట్టణం	: 8008573260
తాండూరు గ్రామీణ	: 8008573261
పెద్దేముల్	: 8008573263
బషీరాబాద్	: 8008611300
యాలాల	: 8008902815

తాండూరు నియోజకవర్గంలో ఏమైనా సమస్యలు ఉంటే పై నెంబర్లకు ఫోన్ చేయవచ్చు.

పగిలిన తాగునీటి పైపునకు మరమ్మతులు



పైపు మరమ్మతుల కోసం తవ్విన గుంత

ఈనాడు కథనానికి స్పందన

తాండూరు పట్టణం, న్యూస్‌టుడే: తాండూరు పట్టణంలోని సాయిపూర రోడ్డులో తాగు నీటి పైపు పగిలిపోయి నీటి సరఫరాకు అంతరాయం కలిగింది. అదే ప్రాంతానికి చెందిన ఫైస్ సమస్యను హలో 'ఈనాడు' దృష్టికి తెచ్చారు. పైపు పగిలిపోవడం వల్ల దిగువన ఉన్న వారికి తాగునీరు అందటం లేదనే వార్తకు అధికారులు స్పందించారు. తాగునీటి పైపునకు బుధవారం మరమ్మతులు చేపట్టారు. సమస్య పరిష్కారం కావడంపట్ల స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు..

తాండూరు పట్టణం, పెద్దేముల్, న్యూస్‌టుడే:

సమస్య: తాండూరు పురపాలక సంఘంలోని మార్కండేయనగర్ కాలనీలో రాత్రి వేళ విద్యుత్ దీపాలు సక్రమంగా వెలగడం లేదు. దీంతో ఇబ్బందులు పడుతున్నాం. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలి.

– గణేష్, తాండూరు

సమాధానం: మార్కండేయనగర్ ప్రాంతంలో రాత్రి వేళ విద్యుత్ దీపాలు సక్రమంగా వెలిగేలా చర్యలు తీసుకుని సమస్య పరిష్కరిస్తాం.

– శ్రీనివాస్, ఏఈ పురపాలక సంఘం తాండూరు

సమస్య: తాండూరు పట్టణంలోని శాంతప్పనగర్ కాలనీలో పూర్తి స్థాయిలో మురుగు కాలువలు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. అధికారులు స్పందించి మా సమస్య పరిష్కరించాలి.

– రాజేష్, తాండూరు

సమాధానం: శాంతప్పనగర్ ప్రాంతంలో మురుగు కాలువలు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయడానికి కృషి చేసి, సమస్య పరిష్కరిస్తాం.

– భోగేశ్వర్లు, పురపాలక సంఘం కమిషనరు తాండూరు

సమస్య: గ్రామంలోని ఎస్సీ కాలనీలో ప్రధాన తాగునీటి పైపులైన్ పగిలి నీరు కలుషితం అవుతోంది. ఆరు నెలలుగా సమస్య పరిష్కారం కావడం లేదు. దీంతో ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు.

– కోడి పెంటప్ప, పెద్దేముల్

సమాధానం: ప్రధాన పైపులకు మరమ్మతులు చేయిస్తాం. నీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకుంటాం. సిబ్బంది కొరత వల్ల కొంత ఆలస్యం జరిగింది.

– పద్మమ్మగౌడ్, సర్పంచి పెద్దేముల్

కూరగాయల ధరలు

తాండూరు పట్టణం, న్యూస్‌నుడే: తాండూరు పట్టణంలోని చిల్లర విపణిలో బుధవారం పలికిన కూరగాయల ధరలు కిలోకు రూ.లలో టమాటా రూ.10, బెండకాయలు 30, పచ్చిమిర్చి 30, వంకాయలు 20, బంగాళాదుంపలు 20, క్యారెట్ 80, బీరకాయలు 60, ఉల్లిగడ్డలు 40, దొండకాయలు 40, బీన్స్ 60, క్యాప్సికం 40, క్యాబేజీ 40, క్యాలీఫ్లవర్ 40, చిక్కుడు రూ.40.

తాండూరు

నేడు తెరాస కార్యకర్తల సమావేశం

పెద్దేముల్, న్యూస్‌టుడే: తాండూరు నియోజకవర్గ కార్యకర్తల సమావేశాన్ని తాండూరు పట్టణంలోని మంతటి పాండయ్య ఫంక్షన్ హాల్‌లో గురువారం ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు తెరాస పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ, మండల స్థాయి కార్యకర్తలు తప్పక హాజరు కావాలని పేర్కొన్నారు.

దాడులు చేయడం అన్యాయం

వికారాబాద్ టౌన్, న్యూస్‌టుడే: మహారాష్ట్రలో శౌర్య దివస్ సందర్భంగా జరిగిన సంఘటన పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్ది అంజయ్య కోరారు. ప్రతేడాది జనవరి 1వ తేదీన బహుజనులు విజయోత్సవ సభ నిర్వహించుకుంటారని, మితవాదులు దాడులకు పాల్పడడం అన్యాయమన్నారు.

ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి

తాండూరు గ్రామీణం, న్యూస్‌టుడే: సమాజ హితం కోసం సావిత్రిబాయి పూలే పాటుపడిందని బీసీ గురుకుల పాఠశాలల ప్రిన్సిపల్ నగేష్‌యాదవ్ అన్నారు. బుధవారం పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె సేవలను గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బసంత్‌రెడ్డి, దినేష్, వేణుగోపాల్, శ్రీనివాస్, విజయ్, వెంకట్రాములు, శ్రీవాణి, సుగుణ, శాలిని, ప్రశాంత్, ప్రవీణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

తాండూరు పట్టణం, న్యూస్‌టుడే: సావిత్రి బాయి పూలే జయంతిని తాండూరులో బుధవారం ఘనంగా నిర్వహించారు. కుల సంఘాలు, టీమాస్ ఆధ్వర్యంలో పట్టణంలో ఆమె జయంతి నిర్వహించారు. చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కుల సంఘాల నాయకులు, రాజకీయ, టీమాస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న ప్రిన్సిపల్ నగేష్‌యాదవ్

అమ్మాయిలు చదువు కొనసాగించాలి

పెద్దేముల్, న్యూస్‌టుడే: అమ్మాయిలు చదువు కొనసాగిస్తే బాల్య వివాహాలు దాదాపు ఆగిపోతాయని ఎంపీడీవో రామప్రసన్న అభిప్రాయపడ్డారు. బుధవారం మండల కేంద్రం పెద్దేముల్‌లోని బాలికల ఉన్నత పాఠశాలలో చైల్డ్‌లైన్ ఆధ్వర్యంలో బాలికలకు ఉన్నత విద్యా, బాల్య వివాహాలు అనే అంశంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాలికల విద్యకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు అమలు చేస్తున్నాయన్నారు. వాటిని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యపై శ్రద్ధ చూపి ఉపాధ్యాయులు, అమ్మనాన్నల మన్ననలు పొందాలన్నారు. కార్యక్రమంలో చైల్డ్‌లైన్ ప్రతినిధి నర్సింహులుగౌడ్, ప్రధానోపాధ్యాయురాలు మల్లమ్మ, పాఠశాల యజమాన్య కమిటీ అధ్యక్షుడు పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆసరా పింఛన్లపై మళ్లీ విచారణ

తాండూరు పట్టణం: తాండూరు పురపాలక సంఘంలో గత ఏడాదిలో జరిగిన ఆసరా పింఛన్ల అవకతవకలపై జిల్లా అధికారులు మళ్లీ విచారణ మొదలు పెట్టారు. కొంత కాలంగా మరుగునపడిన వ్యవహారంపై అధికారులు మరోసారి దృష్టి సారించారు. జిల్లా ఆడిట్ అధికారిణి రేవతి బుధవారం పురపాలక సంఘం కార్యాలయానికి వచ్చారు. కమిషనరు భోగేశ్వర్లుతో మాట్లాడారు. పింఛన్ల అవినీతి వ్యవహారానికి సంబంధించిన రికార్డులను సమర్పించాలని ఆదేశించారు. ఆ సమయంలో తాను లేనని భోగేశ్వర్లు ఆమెకు చెప్పారు. దీంతో మేనేజరు రాములు కలుగజేసుకొని వ్యవహారంపై పోలీసు కేసు నమోదు కావటంతో దానికి సంబంధించిన అన్ని రికార్డులు పోలీసులు, ఇతర అధికారులు తీసుకు వెళ్లారని సమాధానం ఇచ్చారు. దీంతో ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు.

గుండెపోటుతో సహకార బ్యాంకు అధికారి మృతి

బషీరాబాద్, న్యూస్‌టుడే: వికారాబాద్ సహకార బ్యాంకులో సీనియర్ ఇన్‌స్పెక్టర్‌గా పని చేస్తున్న జయప్రకాష్ గుండె పోటుతో మృతి చెందారు. బషీరాబాద్ మండల కేంద్రానికి చెందిన ఆయన వికారాబాద్ జిల్లా కేంద్ర బ్యాంకులో పని చేస్తున్నారు. బుధవారం ఉదయం పనిమీద పొలం వద్దకు వెళ్లిన ఆయనకు ఛాతి నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు బషీరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అప్పటికే జయప్రకాష్ మృతి చెందినట్లు వైద్యులు వెల్లడించారు. ఆయనకు భార్య, నలుగురు పిల్లలున్నారు.


జయప్రకాష్ (పాతచిత్రం)


కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మంత్రి మహేందర్‌రెడ్డి

మంత్రి పరామర్శ

సహకార బ్యాంకులో పని చేస్తున్న జయప్రకాష్ గుండె పోటుతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న మంత్రి మహేందర్‌రెడ్డి ఆయన మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మృతుడి కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

శబరిమలకు తరలిన అయ్యప్ప భక్తులు

తాండూరు పట్టణం, న్యూస్‌టుడే: తాండూరు నుంచి శబరిమలకు అయ్యప్ప భక్తులు బుధవారం తరలివెళ్లారు. పాత తాండూరులో ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం ఆవరణలోని మణికంఠ ఆశ్రమం నుంచి భక్తులు యాత్ర చేపట్టారు. గురుస్వామి పూజలు చేసి భక్తులకు ఇరుముడి కట్టారు. భక్తులను శబరిమలకు సాగనంపడానికి కుటుంబసభ్యులు, సన్నిహితులు, స్నేహితులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. దీంతో ఆలయ ప్రాంగణంలో సందడి నెలకొంది.


పూజ చేస్తున్న అయ్యప్పలు

ప్రచార ఆర్భాటాలపై నిషేధం

తాండూరు పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలో ప్రచార ఆర్భాటాలపై పురపాలక సంఘం అధికారులు నిషేధం విధించారు. ప్రధాన కూడళ్లు, రోడ్ల పక్కన ప్రచారాల కోసం ఏర్పాటు చేసే ఫ్లెక్సీలు, బ్యానర్లు, కటౌట్‌లను ఏర్పాటు చేయవద్దన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పురపాలక సంఘం కమిషనరు భోగేశ్వర్లు హెచ్చరించారు. స్వచ్ఛ సర్వేక్షన్ అమలు కోసం పట్టణ ప్రజలు, వ్యాపారులు పూర్తిగా సహకరించాలని కోరారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా నిల్వ చేయాలని తెలిపారు. పర్యావరణానికి హాని కలిగించే పాలిథీన్ వస్తువులు, సంచులు ఎట్టి పరిస్థితిలో విక్రయించరాదన్నారు.

కాలసూచిక ఆవిష్కరణ

బషీరాబాద్, న్యూస్‌టుడే: మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో బుధవారం పీఆర్టీయూ ఉపాధ్యాయ సంఘం బషీరాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో 2018 కాలసూచిక, దైనందినిని ఎంపీపీ కరుణ ఆవిష్కరించారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో సంఘం ముందుంటుందని ఆమె తెలిపారు. పీఆర్టీయూ మండల అధ్యక్ష, కార్యదర్శులు రవికాంత్, నర్సింహారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు నరేశ్‌చౌహాన్, పీఏసీఎస్ సభ్యులు అజయ్‌ప్రసాద్, ఎంపీడీఓ ఉమాదేవి, ఎంఈఓ నర్సింగ్‌రావు పాల్గొన్నారు.

కోట్‌పల్లి, న్యూస్‌టుడే: మండల కేంద్రంలో టీయూటీఎఫ్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర కాలసూచికను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీయూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ. . వచ్చే వేసవిలో ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించి, బదిలీలు చేపట్టాలన్నారు. ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించడంలో టీయూటీఎఫ్ రాజీ లేని పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీయూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు విఠల్, మహిళా విభాగం అధ్యక్షురాలు అర్చన, ఉపాధ్యాయులు భాగ్యలక్ష్మి, గోపాల్, చైల్డ్ లైన్ ప్రతినిధి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

భూమి విక్రయించేందుకు ముందుకు రావాలి

బషీరాబాద్, న్యూస్‌టుడే: జిల్లాలో ఈ ఏడాది 127 మంది లబ్ధిదారులకు 381 ఎకరాల భూమిని పంపిణీ చేసేందుకు లక్ష్యాన్ని నిర్దేశించుకున్నట్లు ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాబు మోజెస్ తెలిపారు. బుధవారం ఆయన బషీరాబాద్‌లో విలేకరులతో మాట్లాడారు. నిరుపేద దళితులకు మూడెకరాల పంపిణీ కోసం ఆయా గ్రామాల్లో భూస్వాముల నుంచి భూములను కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. భూమి విక్రయించేందుకు పట్టాదారులు ముందుకు రావాలని కోరారు. ఎకరాకు రూ.2 నుంచి రూ.7లక్షల వరకు చెల్లిస్తామని తెలిపారు. ఈ ఏడాది ఇప్పటి వరకు 69.32 ఎకరాల భూమిని కొనుగోలు చేసినట్లు చెప్పారు. భూమి విక్రయించాలనుకునే రైతులు వికారాబాద్‌లోని ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. జిల్లాలోని అన్ని మండలాల్లో ఎన్ని ఎకరాల భూమినైనా కొనుగోలు చేస్తామని తెలిపారు. భూమి విక్రయించేందుకు ఏమైనా సందేహాలుంటే చరవాణి 9701532666 సంప్రదించాలని కోరారు.

పాఠశాలలో వేదిక ప్రారంభం



వేదికను ప్రారంభిస్తున్న ఎంపీపీ కరుణ, ఉపాధ్యాయులు

బషీరాబాద్, న్యూస్‌టుడే: స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో కొత్తగా నిర్మించిన వేదికను ఎంపీపీ కరుణ బుధవారం ప్రారంభించారు. సాంస్కృతిక కార్యక్రమాలు, సమావేశాలకు వేదిక లేకపోవడంతో ఎంపీపీ, సర్పంచి చొరవతో వేదిక ఏర్పాటు చేశామని ప్రధానోపాధ్యాయురాలు ఫైముదాబేగం తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు నరేష్‌చౌహాన్, ఉపాధ్యాయులు రామానుజ, ఉమాదేవి, నర్మద, అరుణ, శ్రమణి, నందన, స్వప్న, భూదేవి, పద్మ, రాజశ్రీ, పల్లవి పాల్గొన్నారు.

రెండు ఎకరాల్లో చెరకు పంట దగ్ధం

రైతుకు తీవ్ర నష్టం

పెద్దేముల్,న్యూస్‌టుడే: ఏడాది కాలంగా ఎన్నో కష్టాలు పడుతూ సాగు చేసిన పంట చేతికి వచ్చిన దశలో ఆగ్నికి ఆహుతయ్యింది. ఈ ఘటన మండలంలోని పాషాపూర్‌లో చోటు చేసుకుంది. దీంతో మహిళా రైతు ఆర్థికంగా నష్టపోయారు. గ్రామానికి చెందిన కమ్లీబాయి తనకు ఉన్న ఐదు ఎకరాల్లో చెరకు పంటను సాగు చేశారు. రెండు మూడు రోజుల్లో పంటను కోతలు చేద్దామని భావించారు. ఎకరాకు 30 నుంచి 40 టన్నుల వరకు దిగుబడి వస్తే అప్పులు తీరుతాయని ఆశపడ్డారు. కానీ మంగళవారం మధ్యాహ్న సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు పంటకు నిప్పంటించారు. రెండెకరాల్లో పంట పూర్తిగా కాలిపోయింది. నష్టపోయిన పంటకు పరిహారం చెల్లించాలని గిరిజనులు తహసీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు.


దగ్ధమైన పంట

రోడ్ల నిర్మాణానికి రూ. 4.50 కోట్ల ప్రతిపాదనలు

బషీరాబాద్, న్యూస్‌టుడే: మండలంలో రూ.4.50 కోట్లతో సిమెంటు రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించామని స్థానిక ఎంపీపీ కరుణ తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా ఈ ఏడాది మండలంలోని అన్ని గ్రామాలు, గిరిజన తండాల్లో సిమెంటు రోడ్లు వేయిస్తామని చెప్పారు. రాష్ట్రం ఏర్పడ్డాక అన్ని గ్రామాలకు తారు, సిమెంటు రోడ్లు, మురుగు కాల్వల నిర్మాణాలు చేపట్టడం జరిగిందన్నారు. సమావేశంలో ఎంపీడీఓ ఉమాదేవి ఉన్నారు.

బస్సుల సంఖ్యను పెంచాలి

వికారాబాద్, న్యూస్‌టుడే: వికారాబాద్ నుంచి నగరానికి ఆర్టీసీ బస్సుల సంఖ్యను పెంచాలని, తాండూర్ నుంచి వికారాబాద్ మీదుగా హైదరాబాద్ వెళ్లే ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో సీట్లు లభించక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని వికారాబాద్ ఎమ్మెల్యే సంజీవరావు అన్నారు. బుధవారం తన క్యాంపు కార్యాలయంలో ఆర్టీసీ ప్రాంతీయ మేనేజర్ యాదగిరి, డివిజనల్ మేనేజర్ భవానీప్రసాద్, వికారాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ హరిలతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంగా ఏర్పడిన వికారాబాద్ నుంచే నేరుగా హైదరాబాద్‌కు ఎక్స్‌ప్రెస్ బస్సులు, ఏసీ బస్సులను నడపాలని సూచించారు. రహదారిని సర్వే చేసి గ్రామాలకు పల్లె వెలుగు బస్సులను నడపాలని కోరగా, అందుకు ఆర్టీసీ అధికారులు అంగీకరించారు.

మైనార్టీ విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

తాండూరు పట్టణం: తాండూరులోని ప్రభుత్వ పాఠశాలలో ఉర్దూ మాధ్యమ విద్యార్థులకు హైదరాబాద్ బహదూర్‌పుర ఎమ్మెల్యే మోజాంఖాన్ ఉచితంగా పుస్తకాలను పంపిణీ చేశారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలోని పాఠశాల, పాత తాండూరులోని బాలికల ఉన్నత పాఠశాలలోని 178 మంది విద్యార్థులకు వీటిని అందించారు. కార్యక్రమంలో ఎంఐఎం పార్టీ పట్టణ అధ్యక్షులు అబ్దుల్ హాదీ, పురపాలక సంఘం కౌన్సిలర్లు భీంసింగ్ రాథోడ్, ఆబీద్, మల్లికాబేగం, కోఆప్షన్ సభ్యురాలు అమీనా బేగం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తెరపై ఈనాడు

శాంత్‌మహల్	:	హలో
చంద్ర	:	ఎంసీఏ(మిడిల్ క్లాస్ అబ్బాయ్)
లక్ష్మిమహల్	:	ఒక్క క్షణం
శ్రీనివాస	:	2 కంట్రీస్

– న్యూస్‌టుడే, తాండూరు పట్టణం

వికారాబాద్

గ్యాస్ సమాచారం

ధారూర్, న్యూస్‌టుడే: నేడు మండల పరిధిలోని ధారూర్ స్టేషన్, దోర్నాల్, అంపల్లి, గురుదోట్ల, కుమ్మరిపల్లి, కుమ్మరిపల్లితండా, నాగారం, మోమిన్‌ఖుర్దు, రాజపూర్, మోమిన్‌కలాన్, అంతారం గ్రామాల్లో గ్యాస్ సరఫరా ఉంటుందని ధారూర్ హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు తెలిపారు.

హలో ఈనాడు



వికారాబాద్	80085 73278
వికారాబాద్ పట్టణం	80085 73279
మోమిన్‌పేట	80085 73280
మర్పల్లి	80086 11366
ధారూర్	70329 75431
బంట్వారం	97017 04474

ధారూర్, న్యూస్‌టుడే

సమస్య: గ్రామంలో చాలా చోట్ల వీధి దీపాలు వెలగడం లేదు. దీంతో రాత్రి సమయంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. వెంటనే మరమ్మతులు చేయించాలి.

– నర్సిములు, అల్లాపూర్

సమాధానం: వీధి దీపాలు ఎప్పటికప్పుడు ఏర్పాటు చేస్తున్నాం. పరిశీలించి వెలగని చోట్ల కొత్త వాటిని ఏర్పాటు చేస్తాం.

– శ్రీనివాస్, సర్పంచి, నాగసముందర్

సమస్య: వడ్డెరకాలనీలో తాగునీటి కోసం ఏర్పాటు చేసిన ట్యాంకు చుట్టూ నీరు నిలిచి బురదమయంగా మారింది.

– వెంకట్, ధారూర్

సమాధానం: వెంటనే పంచాయతీ సిబ్బందికి తెలిపి సమస్య పరిష్కరించేలా చర్యలు తీసుకుంటాం.

– కిషన్, పంచాయతీ కార్యదర్శి, ధారూర్

మర్పల్లి, న్యూస్‌టుడే

సమస్య: గ్రామంలో పంచాయతీ భవనం పనులు అసంపూర్తిగా ఉన్నాయి. ప్రహరీ, విద్యుత్తు, రంగులు వేసి భవనాన్ని వినియోగంలోకి తీసుకురావాలి.

– యాదయ్య, రావులపల్లి

సమాధానం: అసంపూర్తి పంచాయతీ భవనం ఉన్న విషయం పంచాయతీ రాజ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. రూ.3లక్షలు మంజూరు చేయాలని ప్రతిపాదనలు పంపాం. నిధులు మంజూరు కావాల్సి ఉంది.

– కమలమ్మ, రావులపల్లి

సమస్య: గ్రామంలో వీధి దీపాలు నిరంతరం వెలుగుతున్నాయి. దీంతో విద్యుత్తు వృథా అవుతోంది. వెంటనే స్తంభాలకు ఆన్ ఆఫ్ స్విచ్‌లు ఏర్పాటు చేయాలి.

– అంజయ్య, సిరిపురం

సమాధానం: త్వరలోనే స్తంభాలకు ఆన్ ఆఫ్ స్విచ్ ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరిస్తాం.

– మర్రి భాగ్యలక్ష్మి, సర్పంచి, సిరిపురం

వసతి గృహంలో నీటి ఇక్కట్లు

మూడు నెలలుగా ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు ▼ పట్టించుకోని సంక్షేమాధికారులు



చేతిపంపు వద్ద నీటి కోసం వంట సిబ్బంది ఇలా...



నిరుపయోగంగా స్నానపు గదులు

న్యూస్‌టుడే, మర్పల్లి: మండల కేంద్రంలోని బీసీ బాలుర వసతి గృహంలో నీటి సౌకర్యం లేక విద్యార్థులు నానా ఇబ్బందులు పడుతున్నారు. నీటి సౌకర్యం కల్పించాలని పలుమార్లు ఇన్‌ఛార్జి సంక్షేమాధికారిణి ప్రమీలకు విన్నవించినా పట్టించుకోవడం లేదని విద్యార్థులు వాపోయారు. బీసీ వసతి గృహంలో 89 మంది విద్యార్థులు వసతి పొందుతూ విద్యను అభ్యసిస్తున్నారు. మూడు నెలల క్రితం బోరు మోటారు కాలిపోయింది. ఇప్పటి వరకు బాగు చేయలేదని విద్యార్థులు వాపోయారు. చేతి పంపు వద్దకు వెళ్లి నీరు తెచ్చుకొని స్నానాలు, ఇతర అవసరాలకు వినియోగిస్తున్నామన్నారు. చేతిపంపులో కూడా నీరు సరిగా లేవని, దీంతో చాలా ఇక్కట్లు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చేతిపంపులోని నీటిలో ఎక్కువగా ఫ్లోరైడ్ ఉందన్నారు. రెండేళ్లుగా ఇన్‌ఛార్జి సంక్షేమాధికారులతో కాలం వెళ్లదీస్తున్నారని, శాశ్వత సంక్షేమాధికారిణి నియమించాలన్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి బోరు మోటారును బాగు చేయించి సమస్య పరిష్కరించాలని విద్యార్థులు కోరుతున్నారు.

మంద కృష్ణమాదిగ అరెస్టు తగదు



మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

వికారాబాద్, న్యూస్‌టుడే: శాంతియుతంగా హక్కుల సాధన కోసం ఉద్యమం చేస్తున్న మంద కృష్ణమాదిగను అరెస్టు చేయడం తగదని మాదిగ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు పి.ఆనంద్‌మాదిగ అన్నారు. బుధవారం స్థానిక అతిథి గృహంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ డిమాండ్‌ను అంగీకరించి వర్గీకరణ చేపట్టాలని, లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ప్రతినిధులు కిష్టన్న, అంజన్న, అనంత్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి



గోడ పత్రికను విడుదల చేస్తున్న ఉపాధ్యాయులు

మర్పల్లి, న్యూస్‌టుడే: ఉద్యోగ, ఉపాధ్యాయులకు అమలు చేస్తున్న సీపీఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని టీఎస్ సీపీఎస్‌ఈయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు రాజ్‌కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సీపీఎస్ విధానం అనేది ఉద్యోగుల పాలిట శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రాట్యుటీ, కుటుంబ పింఛన్ సీపీఎస్ విధానంలో లేవని, ప్రమాదవశాత్తు సీపీఎస్ ఉద్యోగి మరణిస్తే అతని కుటుంబం రోడ్డున పడే ప్రమాదం ఉందన్నారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ మెదక్ జిల్లా గజ్వేల్‌లో నిర్వహించే ధర్మ దీక్షను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మధుకర్, ప్రధాన కార్యదర్శిగా అరవింద్, కోశాధికారిగా వెంకటయ్య తదితరులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి విద్యాసాగర్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, నర్సింహులు, ఉమారాణి, పీఆర్‌టీయూ మండల అధ్యక్షులు లాలయ్య, విజేందర్‌రెడ్డి, జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.


బస్సుల సంఖ్యను పెంచాలి



ఆర్టీసీ అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

వికారాబాద్, న్యూస్‌టుడే: వికారాబాద్ నుంచి నగరానికి ఆర్టీసీ బస్సుల సంఖ్యను పెంచాలని, తాండూర్ నుంచి వికారాబాద్ మీదుగా హైదరాబాద్ వెళ్లే ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో సీట్లు లభించక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని వికారాబాద్ ఎమ్మెల్యే సంజీవరావు అన్నారు. బుధవారం తన క్యాంపు కార్యాలయంలో ఆర్టీసీ ప్రాంతీయ మేనేజర్ యాదగిరి, డివిజనల్ మేనేజర్ భవానీప్రసాద్, వికారాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ హరిలతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంగా ఏర్పడిన వికారాబాద్ నుంచే నేరుగా హైదరాబాద్‌కు ఎక్స్‌ప్రెస్ బస్సులు, ఏసీ బస్సులను నడపాలని సూచించారు. రహదారిని సర్వే చేసి గ్రామాలకు పల్లె వెలుగు బస్సులను నడపాలని కోరగా, అందుకు ఆర్టీసీ అధికారులు అంగీకరించారు.

జోరుగా కంది నూర్పిళ్లు



బూచన్‌పల్లిలో కంది నూర్పిళ్లు చేస్తున్న రైతులు

మర్పల్లి, న్యూస్‌టుడే: కంది పంట చేతికి వచ్చింది. దీంతో రైతులు కంది నూర్పిళ్లు జోరుగా చేస్తున్నారు. ఈ ఏడాది మండలంలోని 19 పంచాయతీల్లో 2500 హెక్టార్లకు పైగా కంది సాగు చేశారు. రైతులు కందిని కోసి పొలాల్లోనే నూర్పిళ్లు చేస్తున్నారు. కూలీల కొరత వేధిస్తుండడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది.

కిసాన్ కార్డుల వినియోగంపై రైతులకు అవగాహన

నవాబ్‌పేట, న్యూస్‌టుడే: రూపే కిసాన్ కార్డుల వినియోగంతో రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని ఏజీఎం సతీష్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో రూపే కిసాన్ కార్డుల అందజేత, వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మారుతున్న కాలానికి అనుగుణంగా బ్యాంకులను వినియోగించుకోవాలని సూచించారు. కిసాన్ కార్డులు ఉచితంగా పొందే విధానం, లాభాలు తదితరాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సిబ్బంది శిరీష, ఛైర్మన్ ప్రముఖ, ఈసీఓ, డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

దాడులు చేయడం అన్యాయం

వికారాబాద్ టౌన్, న్యూస్‌టుడే: మహారాష్ట్రలో శౌర్య దివస్ సందర్భంగా జరిగిన సంఘటన పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్ది అంజయ్య కోరారు. ప్రతేడాది జనవరి 1వ తేదీన బహుజనులు విజయోత్సవ సభ నిర్వహించుకుంటారని, మితవాదులు దాడులకు పాల్పడడం అన్యాయమన్నారు.

తక్కువ నీటితో ఎక్కువ సాగు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న శివశంకర్

ధారూర్, న్యూస్‌టుడే: తక్కువ నీటితో ఎక్కువ సాగు చేయాలన్నదే ప్రధాన మంత్రి కృషి సించాయి యోజన లక్ష్యమని తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయం శాస్త్రవేత్త శివశంకర్ అన్నారు. మండల పరిధిలోని మైలారం గ్రామంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ రైతు శిక్షణ కేంద్రం రాజేంద్రనగర్ వారి ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బిందు, తుంపర సేద్యం ద్వారా వ్యవసాయం చేయడంతో తక్కువ నీటితో ఎక్కువ సాగు చేయవచ్చని సూచించారు. రైతులు తమ పొలాల్లో సేద్యంపు కుంటలను తవ్వుకొని వర్షపు నీటిని ఒడిసి పట్టుకోవాలని, దీంతో భూగర్భ జలాలు పెరుగుతాయని తెలిపారు. సేద్యపు కుంటల్లోని నీటిని బిందు, సేద్యపు పరికరాల ద్వారా పంటలకు వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రైతు శిక్షణ కేంద్రం అధికారులు ఆర్.రవినాథ్, లావణ్య, ధారూర్ వ్యవసాయ విస్తరణ అధికారులు సంజురాథోడ్, హరిప్రసాద్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

వికారాబాద్

కాంగ్రెస్‌లో చేరిక

మద్దూరు: పట్టణానికి చెందిన నాయకులు ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. నాయకులు కిష్టప్ప, డబ్బునర్సప్ప, బండగొండ ఏసప్ప, హరిజన్ నర్సప్ప, ముద్ది సుధాకర్, రాజ్‌కుమార్, ముద్ది భీములు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు నాయకులు శివరాజ్, నర్సింలు, వెంకట్, రమేష్‌రెడ్డి, చంద్రశేఖర్, బాబు, సత్తిలు తెలిపారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



బంట్వారంలో...



కోట్‌పల్లిలో...

బంట్వారం, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత, ప్రాథమిక పాఠశాల, మండల పరిధిలోని సల్బత్తాపూర్, తొర్మామిడి పాఠశాలల్లో బుధవారం సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. మహిళల పట్ల వివక్షతను రూపుమాపేందుకు కృషి చేసిన మొదటి మహిళగా గుర్తింపు పొందారని వివరించారు. ఆడపిల్లల చదువుకు ప్రత్యేక పాఠశాలలను నెలకొల్పి వారి విద్యాభివృద్ధికి చేసిన కృషిని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభాకర్, రేణుక, స్వప్న, జ్యోతి, అమృత పాల్గొన్నారు.

కోట్‌పల్లిలో...

మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో బుధవారం సావిత్రి బాయి పూలే జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ బుచ్చయ్య మాట్లాడుతూ.. సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవమైనదన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి చంద్రప్ప, సర్పంచి నిర్మల, రైతు సమన్వయ కమిటీ మండల కోఆర్డినేటర్ మల్లేశం పాల్గొన్నారు.

ధారూర్, న్యూస్‌టుడే: మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని ధారూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దేవ్యా అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఆమె జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు మహిళా ఉపాధ్యాయులకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలు చదువుకోవడానికి పూలే ఎంతో కృషి చేశారన్నారు. మహిళల హక్కుల కోసం పోరాటం చేయడం తమ సామాజిక బాధ్యతగా పని చేశారన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరేష్‌రావు, లక్ష్మి, శ్యామల, మాణెమ్మ, లావణ్య, ప్రణతి, భాస్కర్, వెంకటయ్య పాల్గొన్నారు.

బాలికల ఉన్నత పాఠశాలలో...

బాలికల ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ప్రధానోపాధ్యాయురాలు వరలక్ష్మి మాట్లాడుతూ.. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా మహిళ సాధికారితే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగారని వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు శ్రీదేవి, గీతాదేవి, విజయలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.



సన్మానం పొందిన మహిళా ఉపాధ్యాయులు

దుకాణాల్లో తనిఖీలు



స్వాధీనం చేసుకున్న పాలిథీన్ సంచులతో కమిషనర్

వికారాబాద్ మున్సిపాలిటీ, న్యూస్‌టుడే: వికారాబాద్ పట్టణంలో పాలిథీన్ సంచులను అక్రమంగా విక్రయిస్తున్న దుకాణాల్లో పురపాలక సంఘం కమిషనర్ బి.సత్యనారాయణరెడ్డి, సిబ్బంది బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... పాలిథీన్ సంచులను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, పెద్ద మొత్తంలో జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. తనిఖీల్లో దుకాణాల నిర్వాహకులు రూ.2500 జరిమానా విధించినట్లు తెలిపారు. పట్టణంలో పాలిథీన్ సంచులు వాడకుండా దుకాణ యజమానులు సహకరించాలని ఆయన కోరారు.

తహసీల్దార్‌కు వినతి



వినతి పత్రాన్ని అందజేస్తున్న నాయకులు

కోట్‌పల్లి, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద తాగునీటి కోసం ఇటీవల నిర్మించిన ట్యాంకునకు ఆన్‌ఆఫ్ సౌకర్యం లేకపోవడంతో నీరంతా వృథాగా పోతోందని వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో తమ దుకాణాల ముందు బురదమయంగా మారుతోందని, ట్యాంకునకు ఆన్ ఆఫ్ సౌకర్యం ఏర్పాటు చేయాలని తహసీల్దార్ బుచ్చన్నకు వినతిపత్రాన్ని అందజేశారు. దీంతో తహసీల్దార్ గ్రామ సర్పంచి నిర్మలతో చరవాణి ద్వారా మాట్లాడారు. ట్యాంకునకు ఆన్‌ఆఫ్ సౌకర్యం కల్పించి సమస్యను పరిష్కరించాలని కోరగా.. ఒకటి రెండు రోజుల్లో సమస్య పరిష్కారిస్తామని సర్పంచి తెలిపారు.

పొంచి ఉన్న ప్రమాదం



ప్రమాదకరంగా మారిన బోరు

వికారాబాద్ గ్రామీణ న్యూస్‌టుడే: మండల పరిధిలోని అత్వెల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం ఆవరణలో ఉన్న బోరుబావి ప్రమాదకరంగా మారిందని చిన్నారుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంగన్‌వాడీ కేంద్రం ఉండడంతో నిత్యం చిన్నారులు అక్కడే తిరుగుతుంటారని, దీంతో ఎప్పుడు ప్రమాదం సంభవిస్తుందోనని భయాందోళన చెందుతున్నామన్నారు. గత రెండేళ్లుగా బోరు నిరుపయోగంగా ఉందని, మరమ్మతులు చేస్తే వినియోగంలోకి వస్తుందని పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి బోరుబావి వినియోగంలోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని చిన్నారుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

కాలసూచిక ఆవిష్కరణ



కాలసూచికను ఆవిష్కరిస్తున్న పీఆర్‌టీయూ నాయకులు

బంట్వారం, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో పీఆర్‌టీయూ నాయకులు కాలసూచికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉపాధ్యాయులకు కొత్త పింఛన్ రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. కొత్త పింఛన్ విధానంతో పదవి విరమణ పొందిన తర్వాత వృద్ధాప్యంలో తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సునీత, మండల విద్యాధికారి చంద్రప్ప, పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజరత్నం, జిల్లా కార్యనిర్వాహకులు బంగారుబాబు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

కోట్‌పల్లి, న్యూస్‌టుడే: మండల కేంద్రంలో టీయూటీఎఫ్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర కాలసూచికను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీయూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ.. వచ్చే వేసవిలో ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించి, బదిలీలు చేపట్టాలన్నారు. ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించడంలో టీయూటీఎఫ్ రాజీ లేని పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీయూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు విఠల్, మహిళా విభాగం అధ్యక్షురాలు అర్చన, ఉపాధ్యాయులు భాగ్యలక్ష్మి, గోపాల్, ఛైల్డ్‌లైన్ ప్రతినిధి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అధికారుల తీరుపై అసంతృప్తి

తాండూరు పట్టణం, న్యూస్‌టుడే: తాండూరు పురపాలక సంఘం కార్యాలయం బుధవారం డ్వాక్రా మహిళలతో కిటకిటలాడింది. రుణాలు మంజూరు చేయడానికి పొదుపు సంఘాల్లో సభ్యులుగా ఉన్న వారి ధ్రువపత్రాలు పరిశీలిస్తామని బ్యాంకు అధికారులు సంఘాలకు చెప్పారు. దీంతో తమకు రుణాలు మంజూరవుతాయని మహిళలు పెద్ద ఎత్తున కార్యాలయానికి తరలి వచ్చారు. పిల్లాపాపలతో ఉదయం 11 గంటలకే కార్యాలయానికి చేరుకున్నారు. మహిళలు వందల సంఖ్యలో తరలి రావటంతో కార్యాలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. కూర్చోవడానికి సరైన ఏర్పాట్లు లేకపోవడంతో మహిళలు ఇబ్బందులు పడ్డారు. వికలాంగులు వెళ్లడానికి ఏర్పాటు చేసిన దారి, ఉద్యానవనం, ఇలా ఎక్కడ పడితే అక్కడ కూర్చుని అధికారుల కోసం వేచి చూశారు. మధ్యాహ్నం దాటినా అధికారులు రాకపోవడంతో మహిళలు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇదే సమయంలో కార్యాలయానికి వచ్చిన తెదేపా ఫ్లోర్ లీడరు సుమీత్‌గౌడ్ అధికారుల తీరుపై మండిపడ్డారు. అందర్నీ ఒకే రోజు పిలిచి అధికారులు రాకపోవడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. అధికారులు మహిళలను అగౌరవపరుస్తున్నారని ఆరోపించారు. అనాలోచిత నిర్ణయాల వల్ల ప్రజలను ఇబ్బందులకు గురి చేయవద్దని సూచించారు. మధ్యాహ్నం తర్వాత వచ్చిన అధికారులు ధ్రువపత్రాలను పరిశీలించారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



జిల్లా పరిషత్తు బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు

మద్దూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్తు ఉన్నత బాలుర పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. పాఠశాలలోని 49మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టి తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. పాలనాధికారిగా వినోద్, డీఈఓగా కార్తిక్, ఎంఈఓగా మారుతి, ప్రాధానోపాధ్యాయుడిగా పి.కృష్ణలు బాధ్యతలు చేపట్టి విధులను నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.

ఆధ్యాత్మికతతో మనసుకు ప్రశాంతత



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి మహేందర్‌రెడ్డి

తాండూరు పట్టణం, న్యూస్‌టుడే: ఆధ్యాత్మికతతో మనసుకు ప్రశాంతత చేకూరుతుందని మంత్రి మహేందర్‌రెడ్డి తెలిపారు. తాండూరు ఆర్యవైశ్య సంఘం, గీతా సత్సంగ్ సమితి ఆధ్వర్యంలో పట్టణంలో వారం రోజులుగా నిర్వహిస్తున్న 138వ విష్ణు సహస్రనామ అఖండ పారాయణ యజ్ఞం బుధవారం ముగిసింది. ముగింపు కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రతి మనిషి ఆధ్యాత్మికచింతనను అలవర్చుకోవాలన్నారు. ఆధ్యాత్మికత వల్ల ఆలోచనల్లో చురుకుదనం పెరుగుతుందన్నారు. గీతా సత్సంగ్ సమితి మందిరానికి పట్టణంలో స్థలం కేటాయిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమానికి వచ్చిన స్వాములు మంత్రిని ఆశీర్వదించారు. అనంతరం మంత్రి వారిని సన్మానించారు. కార్యక్రమాల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. భక్తులకు నిర్వాహకులు అన్నదానం ఏర్పాటు చేశారు. సంఘం అధ్యక్షులు సిద్ధన్న, కార్యదర్శి శివకుమార్, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నేడు నవాంద్గీ శివదీక్ష మాలధారణ

బషీరాబాద్, న్యూస్‌టుడే: మండలంలోని నవాంద్గీ సంగమేశ్వరాలయంలో గురువారం శివదీక్ష మాలధారణ కార్యక్రమం ఉంటుందని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. కర్ణాటక రాష్ట్రం హాల్‌కట్టి శివాచార్యుల చేతుల మీదుగా శివదీక్ష మాలధారణ జరుగుతుందన్నారు. బషీరాబాద్‌తోపాటు పరిసర గ్రామాలకు చెందిన శివభక్తులు హాజరు కావాలని కోరారు.